


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

సంపుటి 28, సంచిక: 125 | ఆదివారం | 26-10-2025 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | వెల రూ. 5.00



PRAJAPAKSHAM ★


సోషలిస్టు ఆదర్శాలను వ్యాప్తి చేసిన తమిళ ఆత్మగౌరవ ఉద్యమం 06

02 ట్రంప్ – ఇయు చర్యలతో పెరుగుతున్న ఉద్రిక్తత

కొలంబియా దేశాధినేత హత్యకు ట్రంప్ యత్నాలు!


# దూసుకువస్తున్న మోంతా తుపాను

## పలు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



**న్యూఢిల్లీ :** బంగాళాఖాతంలో ప్రస్తుతం కొనసాగుతున్న వాయుగుండం తుపానుగా మారి ఆంధ్రప్రదేశ్ వైపు వైపు దూసుకువచ్చే ప్ర మాదం ఉందని జాతీయ వాతావరణ శాఖ (ఐఎండి) ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణపైన కూడా దీని ప్రభావం ఉండవచ్చని పేర్కొంది. ఐఎండి అందించిన వివరాలను అనుసరించి, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఇప్పటికే వాయుగుండంగా మారింది. ఇది ఆదివారం (అక్టోబర్ 26) నాటికి తీవ్ర వాయుగుండంగా మారి, ఆతర్వాత సోమావారం (అక్టోబ ర్ 27) నాటికి తుపానుగా రూపాంతరం చెందే అవకాశాలున్నాయి. ఈ తుపానుకు 'మోంతా' గా నామకరణం చేశారు. ఇది ఆంధ్రప్రదేశ్ లోనే తీరం దాటే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుం దం కొనసాగుతోంది. ఇది గంటకు 7కి.మీ వేగంతో కదులుతోందని ఆంధ్రప్రదేశ్ వాతావరణ శాఖ (ఎపిఎస్‌డిఎంఎ) తెలిపింది. ప్రస్తుతం ఈ వాయుగుండం పోర్ట్ బ్లెయిర్‌కి 440 కి.మీ, విశాఖపట్నానికి 970 కి.మీ, చెన్నైకి 970 కి.మీ, కాకినాడకి 990 కి.మీ, గోపాల్‌పూర్ కి 1040 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపింది. ఇది పశ్చిమ వాయువ్య దిశ గా కదులుతూ ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా, సోమవారం ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని వివరించింది. సోమవారం ఏర్పడనున్న మోంతా తు పాను మంగళవారం (అక్టోబర్ 28) మరింత బలపడుతుందని ఎపిఎస్‌డిఎంఎ తెలిపింది. ఇదేరోజు రాత్రి ఈ తుపాను తరువాయి 2లో

### తీవ్ర వాయుగుండం

గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు

ఐదు రోజులు భారీ వర్షాలు : ఐఎండి

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాగల 24 గంటల్లో వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారనుందని చెప్పారు. తీవ్ర వాయుగుండం సోమవారం ఉదయానికి తుపానుగా మారే అవకాశం ఉందన్నారు. వాయవ్య దిశలో కదిలి ఈ నెల 28 నాటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందన్నారు. ఈ నెల 28న కాకినాడ సమీపంలో తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని చెప్పారు. తీవ్ర తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురు గాలులు వీస్తాయన్నారు. ఈ క్రమంలో తెలంగాణలో రాబోయే ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే తరువాయి 2లో

# ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ బస్సులపై ఆర్‌టిఎ కొరడా

● కర్నూల్ బస్సు ప్రమాద ఘటనతో రవాణా శాఖ అప్రమత్తం ● జాతీయ రహదారులపై విస్తృత తనిఖీలు ● 8 ప్రైవేట్ బస్సులు సీజ్ ● మరో 12 బస్సులపై కేసు



ప్రజాపక్షం/హైదరాబాద్

కర్నూలు బస్సు ప్రమాద ఘటనతో రవాణా శాఖ అప్రమత్తమైంది. కఆర్‌టిఎ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ బస్సులపై అధి కారులు కొరడా ఝులిపిస్తున్నారు. నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చే యడంతో పాటు 8 బస్సులను సీజ్ చేశారు. విజయవాడ హైవే, బెంగళూరు హైవేపై ఆర్‌టిఎ బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. రాజేంద్రనగర్ పరిధి గగన్ పహాడ్ వద్ద ఎపి నుంచి వ స్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. వాహనాల్లోని ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్లను పరిశీలించా రు. బస్సు అద్దం పగిలినా అలాగే నడుపుతున్న ట్రావెల్స్ బస్సును అధికారులు సీజ్ చేశారు. జడ్చర్ల వద్ద ఈ వాహనం రోడ్డుప్రమాదానికి గురైందని ప్రయాణికులు తెలిపారు. మరోవైపు ఎల్.బి. నగర్‌లోని చింతలకుంట వద్ద ఆర్‌టిఏ అధికారులు తనిఖీలు జరిపారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న మరో 4 బస్సులపై కేసు నమోదు చేసినట్లు అధికారులు చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాలతో పాటు బెంగళూరులో కూడా ఆర్‌టిఏ అధికారులు భారీగా బస్సులను సీజ్ చేస్తున్నా రు. తెలంగాణలో తరువాయి 2లో


### బస్సు ప్రమాదంపై దర్యాప్తు

బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ మృతి చెందిన శివశంకర్‌తో పాటు ఉన్న వ్యక్తిని ఎర్రి స్వామిగా గుర్తించామని, అతన్ని అదుపులోకి తీసుకుని పలు కోణాల్లో విచారించినట్లు కర్నూల్ జిల్లా ఎస్‌పి విక్రాంత్‌పాటిల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎర్రిస్వామి, బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరు కలిసి కర్నూలు సమీపంలోని లక్ష్మీపురం గ్రామం నుండి అర్ధరాత్రి దాటిన తర్వాత 2 గంటలకు బయలు దేరినట్లు తెలిపారు. శివశంకర్ మిత్రుడైన ఎర్రిస్వామిని తరువాయి 2లో

# కొద్ది నెలల్లో యాదాద్రి పవర్ ప్లాంట్



● అందుబాటులోకి 4000 మెగా వాట్ల విద్యుత్తు
● ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్



ప్రజాపక్షం/హైదరాబాద్

రానున్న రబీ, సమ్మర్‌లో రికార్డు స్థాయిలో నమోదయ్యే విద్యుత్ డిమాండ్‌కు తగినట్టుగా విద్యుత్ సంస్థలు సంసిద్ధంగా ఉండాలని ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ సంస్థల యాజమాన్యాలను ఆదేశించారు. మరి కొద్ది నెలల్లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని అన్ని యూనిట్లు అందుబాటులోకి వస్తాయని, తద్వారా ప్లాంట్ నుండి మొత్తం 4000 మెగా వాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ నగరానికి మాత్రమే పరిమితమైన స్కాడా తరహా సాంకేతికను గ్రామాలకు సైతం విస్తరింపజేయాలన్నారు. హైదరాబాద్, మింట్ కాంపౌండ్‌లో దక్షిణ తరువాయి 2లో



# మరో భూ భాగోతాన్ని బయట పెట్టిన హైడ్రా

● కొండాపూర్ రాజరాజేశ్వరి కాలనీలో రూ.86 కోట్ల విలువైన 4300 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్
● అక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు

ప్రజాపక్షం/శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ డివిజన్ రాజరాజేశ్వరి కా లనీలో మరో పెద్ద భూకబ్జా ను హైడ్రా అధికారులు అడ్డుకున్నారు. రాజరాజేశ్వరి కాలనీలో ప్రజావసరాలకు ఉద్దేశించిన 4300 స్థలం దాదాపు 86 కోట్ల విలువైన స్థలాన్ని అక్రమణదారుల చెర నుండి విడిపించి ఫెన్సింగ్ వేశారు. రాఘవేంద్ర కాలనీలో శుక్రవారం 2000 గజాల స్థలాన్ని కాపాడిన హైడ్రా అధికారులు ఆ దగ్గరలోనే ఉన్న రాజరాజేశ్వరి కాలనీలో తరువాయి 2లో



# ఎంజిఎంలో వైద్యం అధ్వానం

● వెంటాడుతున్న బెడ్లు, మందుల కొరత..
● పెద్దాసుపత్రికి వస్తే ప్రాణాలకు నో గ్యారంటీ
● సిబ్బంది నిర్లక్ష్యం... మారుతున్న మృతదేహాలు
● ఇద్దరు రోగులకు ఒక్కటే సిలిండర్
● గాడి తప్పిన పాలన, పర్యవేక్షణ

ప్రజాపక్షం/హనుమకొండ



ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న మహాత్మ గాంధీ మెమోరియల్ ఆస్పత్రి (ఎంజిఎం) నిర్వహణ పూర్తిగా గాడి తప్పింది. ఆస్పత్రిలో రోగులకు వైద్య సేవలు రోజు రోజుకు మృగ్యంగా మారుతున్నాయి. పేదలకు పెద్ద దిక్కుగా ఉన్న ఎంజిఎం ఆసుపత్రి నిర్వహణను పర్యవేక్షించడంలో అధికారులు సైతం నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆస్పత్రిలో సేవలు అరకొరగా అందుతుండటమే కాదు.. కనీసం పేషంట్లను చూసేందుకు కూడా వైద్యాధికారులు సమయ వేళలు పాటించడం లేదు. ఇక ఆస్పత్రికి నిత్యం వందలాది మంది ఒపి అవుట్ పేషంట్లు వైద్య సేవల కోసం వస్తుండగా.. వారికి సరిపోను బెడ్లను సమకూర్చకపోవడం ఆస్పత్రి వైద్యాధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. ఓవైపు ఎంజిఎంను అద్భుతంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చెబుతుండగా.. వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నది. ప్రస్తుతం ఒకే బెడ్‌లో ఇద్దరు పేషెంట్లు ఉండటమే కాకుండా ఒకే సిలిండర్ ఇద్దరిద్దరికీ ఒకేసారి ఉపయోగించడం జరుగుతోంది. ఇద్దరి చిన్నారులకు ఆక్సిజన్ సిలిండర్‌తో తరలిస్తున్నటువంటి దృశ్యాలు శనివారం వెలుగులోకి రావడం ఎంజిఎంలో అత్యంత దారుణ పరిస్థితులను కళ్లకు కడుతున్నాయి. వాస్తవానికి వరంగల్ కలెక్టర్ సత్యశారద వరంగల్ ఎంజిఎంను గాడిలో పెట్టేందుకు అనేక మార్లు సమీక్షలు నిర్వహించారు. వైద్యాధికారులను కూడా మార్చారు. వీలున్నప్పుడల్లా కలెక్టర్ సందర్శిస్తున్నారు. అయితే కలెక్టర్ ఎన్ని రివ్యూలు చేసినా.. ఎన్ని ఆదేశాలు జారీ చేసినా ఎంజిఎం అధికారుల్లో మాత్రం పెద్దగా మార్పు ఉండటం లేదు. అంతేకాదు వారి పనితీరులో ఎలాంటి శ్రద్ధ కనిపించడం లేదు. వైద్య సేవలు అందకపోవడంతో ఎంజిఎంలో మృత్యుఘోష వినబడుతూనే ఉంద న్న విమర్శలున్నాయి. ఎంజిఎం ఆసుపత్రిలో కొద్దిరోజుల క్రితం విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగడంతో దాదాపు ఐదు గంటల పాటు అత్యవసర సేవలకు కరెంటు నిలిచిపోయింది. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై రాష్ట్ర వైద్య, తరువాయి 2లో

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

● ఐపిఎస్ అధికారిపై రౌడీషీటర్ కత్తితో దాడి ● ఆత్మరక్షణ కోసం రౌడీషీటర్‌పై అధికారి కాల్పులు ● సెల్‌ఫోన్ లాక్కొని పారిపోతుండగా వెంబడించిన అధికారి





ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్‌లో మరోసారి కాల్పుల కలకలం చోటు చేసుకుంది.ఈ సారి సాక్ష్యాత్తు ఓ ఐపిఎస్ అధికారి దొంగతనం చేసి పారిపోతున్న రౌడీషీటర్‌పై కాల్పులు జరిపారు. చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్ వద్ద జరిగిన ఈ ఘటన రాష్ట్రం వ్యాప్తంగా కలకలం రేపింది. ఇటీవలే నిజామాబాద్‌లో కానిస్టేబుల్‌ను ఓ దొంగ కత్తితో పొడిచి దారుణ హత్యకు పాల్పడిన ఘటన మరచిపోక ముందే తాజాగా ఛాదర్‌ఘాట్‌లో ఏకంగా ఐపిఎస్ అధికారిపైనే ఓ దొంగ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే సదరు ఐపిఎస్ అధికారి కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో బుల్లెట్ గాయమైన రౌడీషీటర్‌ను మలక్‌పేట్ యశోదాఆసుపత్రిలో చేర్పించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతి శుక్రవారం హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ బషీర్‌బాగ్‌లోని పాత కమిషనర్ కార్యాలయం నుంచి విధులు నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే కమిషనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సాయంత్రం 5 గంటల సమయంలో సౌత్ ఈస్ట్ డిసిపి చైతన్య తన గన్‌మెన్ హెడ్‌కానిస్టేబుల్ మూర్తితో కలిసి తన వాహనంలో సైదాబాద్‌లోని తన కార్యాలయానికి వస్తున్నారు. ఛాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్ వద్దకు రాగానే ట్రాఫిక్ జామ్ కావడంతో డిసిపి వాహనం తరువాయి 2లో



# ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

● మార్చి 18 వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డ్ వెల్లడి
● వచ్చే ఏడాది నుంచి కొత్త సిలబస్ : కృష్ణ ఆదిత్య
● మొదటి సంవత్సరంలోనూ ప్రాక్టికల్స్

ప్రజాపక్షం/హైదరాబాద్

ఇంటర్ పరీక్షలు 2026, ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు నిర్వహించనున్నట్టు ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ఫిబ్రవరి మొదటి వారంలో పాత విధానంలోనే ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని ఇంటర్‌బోర్డ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్‌సిఇఆర్‌టి నిబంధనలకు అనుగుణంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్‌ను ప్రవేశపెడుతున్నామని, వచ్చే ఏడాది కోసం ఏప్రిల్ నెలఖారులోపు కొత్త పుస్తకాలు మార్కెట్ లోకి తీసుకొస్తామన్నారు. ఇంటర్ మొదటి తరువాయి 12లో


'ఎసిబి అవినీతి'పై డిజిపి సీరియస్ 04

వచ్చేవారమే దేశవ్యాప్తంగా 'సర్' ప్రారంభం!

మొదటిదశలో 10-15 రాష్ట్రాలు

స్థానిక ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ప్రక్షాళన లేదు

05 ఎల్‌ఐసిపై పార్లమెంట్ పిఎసి దర్యాప్తు చేయాలి


# ఎల్‌ఐసికి ఎసరు!

● 'మోదానీ' మరో భారీ కుంభకోణం ● అదానీకి జీవిత బీమా సంస్థ సొమ్ము కట్టబెట్టిన ఎన్‌డిఎ సర్కార్ ● విదేశీ బ్యాంకులు రుణం నిరాకరించడంతో మిత్రుడ్ని ఆదుకున్న మోదీ ● ప్రజల పొదుపు కార్పొరేట్ల పాలు... వెల్లువెత్తుతున్న విమర్శలు




**న్యూఢిల్లీ :** దేశంలో మోదానీ కుంభకోణాల పరంపర కలకలం రేపుతోంది. కేంద్రంలోని ఎన్‌డిఎ సర్కార్... తన కార్పొరేట్ స్నేహితులకు ప్రజల పొదుపు సొమ్మును కట్టబెడుతున్న వైనాన్ని అమెరికా నుంచి వెలువడే వాషింగ్టన్ పోస్ట్ పత్రిక బట్టబయలు చేసింది. ప్రధాన విదేశీ బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు నిరాకరించడంతో భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్‌ఐసి) నుంచి అదానీకి కోట్లాది రూపాయల నిధులను మళ్లించే ప్రణాళికను మోదీ ప్రభుత్వం పర్యవేక్షించిందని ఆ నివేదిక పేర్కొంది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఎల్‌ఐసి నుంచి డబ్బును మళ్లించడం ద్వారా అప్పుల ఊబిలో కూరుకుపోయిన గౌతమ్ అదానీ గ్రూప్‌ను రక్షించడానికి మోదీ ప్రభుత్వం నిశ్శబ్దంగా 3.9 బిలియన్ డాలర్ల ప్రణాళికను ఎలా రూపొందించిందో వాషింగ్టన్ పోస్ట్ దర్యాప్తు వివరించింది. గౌతమ్ అదానీకి ప్రభుత్వం బెయిలౌట్ ప్లాన్ వివరాలు అందించే అంతర్గ పత్రాలను పొందినట్లు పోస్ట్ పేర్కొంది. వాషింగ్టన్ పోస్ట్ రిపోర్టర్లు పొందిన అంతర్గత పత్రాల ప్రకారం, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, దాని ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్‌ఎస్), ఎల్‌ఐసి, విధాన మేథోమధన సంస్థ నీతి ఆయోగ్ సమన్వయంతో ఒక పెట్టుబడి వ్యూహాన్ని రూపొందించి... అదానీ గ్రూప్ బాండ్లు, ఈక్విటీలలోకి బిలియన్ల నిధులను మళ్లించాయని మే 2025లో పొందిన అంతర్గత పత్రాలు చూపిస్తున్నాయి. 'ఈ ప్రణాళికలో అదానీ పోర్ట్స్ కోసం 585 మిలియన్ డాలర్ల బాండ్ ఇష్యూ ఉంది. దీనికి ఎల్‌ఐసి మాత్రమే నిధులు సమకూర్చింది. అదానీ పోర్టుల అనుబంధ సంస్థ ప్రస్తుత రుణాన్ని తిరిగి చెల్లించడానికి బాండ్ జారీ ద్వారా దాదాపు 585 మిలియన్లను సేకరించాల్సిన అవసరం ఉన్న నెలలోనే ఈ ప్రణాళిక ఫలించింది. మే 30న అదానీ గ్రూప్ మొత్తం బాండ్‌కు ఒకే పెట్టుబడిదారుడు ఎల్‌ఐసి నిధులు సమకూర్చిందని ప్రకటించింది. ఈ ఒప్పందం ప్రజా నిధుల దుర్వినియోగమని విమర్శకులు వెంటనే ఖండించారు' అని ఆ నివేదిక పేర్కొంది. లక్షలాది మంది పేద, మధ్యతరగతి ఆదాయ భారతీయుల తరువాయి 2లో



# లిక్కర్ షాపుల గడువు పెంపుపై హైకోర్టు తీర్పు రిజర్వ్

● షాపులు కేటాయిస్తే తీర్పుకు లోబడి ఉంటాయి
● హైకోర్టు స్పష్టీకరణ ● షాపుల కేటాయింపును నిలిపివేస్తూ స్టే ఇచ్చేందుకు నిరాకరణ

ప్రజాపక్షం/హైదరాబాద్

లిక్కర్ షాపులకు అప్లికేషన్ల గడువును ఈ నెల 18 నుంచి 23వ తేదీకి మార్పు చేయడాన్ని సవాలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో శనివారం వాదనలు, ప్రతివాదనలు పూర్తయ్యాయి. తీర్పును తరువాత ప్రకటిస్తామని జస్టిస్ తుకారంజీ చెప్పారు. సోమవారంలోగా ఇరుపక్షాలు లిఖిత పూర్వక వాదనలు సమర్పించాలని ఆదేశించారు. తాము తీర్పు చెప్పేలోగా ప్రభుత్వం లిక్కర్ షాపుల కేటాయింపు చేస్తే ఆ కేటాయింపులు హైకోర్టు తీర్పుకు లోబడి ఉంటాయన్నారు. ఇదే సమయంలో గడువు పెంపు, షాపుల కేటాయింపు ప్రక్రియ తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## చైనా–అమెరికా మధ్య ఆర్థిక,వాణిజ్య చర్చలు ప్రారంభం

**బీజింగ్ :** చైనా–అమెరికా మధ్య కౌలాలంపూర్‌లో ఆర్థిక, వాణిజ్య చర్చలు ప్రారంభమైనట్లు ఆ దేశ వాణిజ్యమంత్రిత్వశాఖ శనివారం ప్రకటించింది. రెండు దేశాల అధినేతల జరిపిన ఫోన్ సంభాషణల నేపథ్యంలో ఈ సమావేశం ప్రారంభమైంది. చైనా ఉప ప్రధానమంత్రి హే లిఫెంగ్ నాయకత్వాన అధికార బృందం ఈ చర్చల్లో పాల్గొంటున్నది. హే లీఫెంగ్ చైనా కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు కూడా. మొన్న బీజింగ్‌లో ముగిసిన చైనా పంచవర్ష ప్రణాళిక ఖరారు సమావేశాలలో ఆయన కీలకపాత్ర వహించారు. ఇదిలా ఉండగా ట్రంప్ మొదటిపదవీకాలంలో ఉండగా చైనాతో జరిగిన వాణిజ్య యుద్ధాన్ని ముగించడానికి సంతకంచేసిన ఫేజ్–1 ఒప్పందాన్ని అమలు చేయడంలో చైనా విఫలమైందన్న పేరుతో అమెరికా వాణిజ్య కార్యాలయం కొత్త దర్యాప్తు ప్రారంభించింది. దీనిని చైనా తీవ్రంగా ఖండించింది. ఈ విధమైన తప్పుడు చర్యలు, తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ట్రంప్ ప్రభుత్వాన్ని కోరింది.

## ట్రంప్–ఇయు చర్యలతో పెరుగుతున్న ఉద్రిక్తత

### ఉక్రేన్‌పై రష్యా దాడిలో ఇద్దరు మృతి



**మాస్కో:** ఉక్రేన్‌పై రష్యా శనివారం మరో సారి దాడి చేసింది. ఈ దాడుల్లో ఇద్దరు ఉక్రేనియన్లు మరణించారు. మరో ఏడిమిది మంది గాయపడ్డారు. కీవ్ ప్రాంత జిల్లాల్లో అనేక చోట్ల రష్యా క్షిపణి దాడులతో మంటలు చెలరేగాయి. అనేకమందిని ఆసుపత్రులకు తరలించారు. డొనెట్స్క్ రీజియన్‌లో క్రాస్నోయార్మెస్క్ ప్రాంతంలో ఉక్రేన్ రక్షణ దళాలు కుప్పకూలాయని రష్యన్ డిఫెన్స్ వర్గాలు టాస్ వార్తాసంస్థకు తెలిపాయి. గడచిన ఐదువారాలుగా రాత్రివేళల్లో ఉక్రేన్ మిలిటరీ, పారిశ్రామిక, ఇంధన కేంద్రాలపై దాడులు చేసినట్లు తెలిపాయి. గడచిన 24 గంటలలో నాలుగువైపులా జరుగుతున్న యుద్ధంలో దాదాపు 1,385 మంది ఉక్రేన్ సైనికులు మరణించారని తెలిపాయి. ఉత్తర ప్రాంతంలో 150 మంది సైనికులు మరణించారని, 230 యుద్ధ వాహనాలను ధ్వంసం చేశామని తెలిపాయి. రష్యన్ దళాలు ఈ ప్రాంతంలో ముందుకు ప్రయాణించడంలో పురోగతి సాధిస్తున్నాయి. రష్యాపై అమెరికా, యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ వేరువేరుగా ఆంక్షలు విధించి లొంగదీసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసిన తర్వాత ఉక్రేన్‌పై రష్యా దాడులు ఉధృతమవుతున్నాయి. అమెరికా, యూరప్‌దేశాలు ఎన్నిక ఆంక్షలు విధించినప్పటికీ రష్యా తన ఆర్థిక వ్యవస్థను నిలబెట్టుకుని నిలదొక్కుకోవడంలో స్వయంసమృద్ధి సాధించిందని క్రెమ్లిన్ వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి.

**రష్యాను లొంగదీసేందుకు చైనా సహకారం**

రష్యాను లొంగదీసేందుకు చైనా సహకారాన్ని అడుగుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. దక్షిణ కొరియాలో చైనా అధ్యక్షుడితో ఈనెలాఖరు తర్వాత సమావేశం, ఎపెక్ సదస్సులో భాగస్వామ్యం, జపాన్ కొత్త ప్రధానమంత్రి తకచి, జపాన్ చక్రవర్తితో సమావేశాల షెడ్యూలు నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ, ఉక్రేన్‌లో రష్యా యుద్ధం నిలిపివేసేందుకు చర్చల సందర్భంగా జిన్‌పింగ్ సహకారాన్ని అడుగుతానని అన్నారు. ఐతే జిన్‌పింగ్–పుతిన్ మధ్య స్నేహం కొనసాగే అవకాశం లేదని, కానీ తనకంటే ముందు అమెరికాను పాలించిన ఇద్దరి అధ్యక్షుల అసమర్థ నిర్ణయాలవల్ల పుతిన్–జిన్‌పింగ్ మధ్య మైత్రి పెరిగిందని ట్రంప్ ఇప్పటికే ఒక ప్రకటన చేశారు. పుతిన్ తనంతట తానుగా ఉక్రేన్‌తో శాంతి ఒప్పందానికి అనుకూల ప్రకటన చేసేవిధంగా పరిస్థితులను సృష్టించేందుకు రష్యాకు ఆర్థిక వనరులు లేకుండా కట్టడి చేయాలని అమెరికా–యూరప్ ప్రయత్నాలు చేస్తున్నాయి.

## కొలంబియా దేశాధినేత హత్యకు ట్రంప్ యత్నాలు!

### గుస్తావో పెట్రో కుటుంబంపై ఆంక్షలు

### కరీబియన్‌లో కయ్యానికి కాలుదువ్వుతున్న అమెరికా







**వాషింగ్టన్:**కరీబియన్ సముద్రంలో కయ్యానికి కాలుదువ్వుతున్న అమెరికా, కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో (65)పై శనివారం ఆంక్షలు విధించింది. పెట్రో భార్య వెరొనికా అల్కోసెర్, కుమారుడు నికొలస్ పెట్రో, కొలంబియా దేశీయాంగమంత్రి ఆర్మండో బెనెడెట్టిలపై, వారి ఆస్తులపై నిషేధం విధించింది. అమెరికాలో ఉన్న ఆస్తులు తమ విదేశీమంత్రిత్వశాఖ పరిధిలోకి వస్తాయని ప్రకటించింది. కొలంబియాకు మద్దతు కొనసాగిస్తామని, ఆ దేశ నార్కొటిక్ ఏజంట్లకు శిక్షణ ఇస్తామని చెబుతూ వామపక్ష నేత పెట్రోను మాత్రం వేరుచేసి ఒంటరిని చేసేవిధంగా ఆంక్షలు ప్రకటించింది. దీంతో పెట్రోకూడా తీవ్రంగా స్పందించారు. తన కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేసి తనను హత్య చేసేందుకు ట్రంప్ ప్రయత్నం చేస్తున్నారని ఎక్స్ వేదికగా పెట్రో ప్రకటించారు. గతంలో ఎన్నడూ లేనంతస్థాయిలో డ్రగ్స్ ముఠాలపై గడచిన మూడేళ్ళుగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఈ ముఠాలను అణచివేశామని తమ ప్రభుత్వ హయాంలో వారి కార్యకలాపాలు గణనీయంగా క్షీణించాయని గుస్తావో పెట్రో పేర్కొన్నారు. తమ కుటుంబాన్ని అమెరికా ఓఎఫ్ఎసి (అమెరికా ట్రెజరీ కార్యాలయ ఆస్తుల నియంత్రణ విభాగం)జాబితాలో చేర్చారని కూడా ఆయన ధృవీకరించారు. దీంతో ఆ దేశంతో అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు పూర్తిగా క్షీణించాయి.

కరీబియన్ జలాల్లో లాటిన్ అమెరికా వామపక్ష ప్రభుత్వాల కూల్చివేతే లక్ష్యంగా గడచిన ఆగస్టు నుండి ట్రంప్ ఉద్రిక్తతలు సృష్టించడం ప్రారంభించారు. కొలంబియా దేశంలో వినాశకర విధానాలు అనుసరించి కొకైన్ ఉత్పత్తులను గణనీయంగా పెంచారని, కరీబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టడంలో పెట్రో విఫలమయ్యారని, ఆయన ఒక డ్రగ్ లార్డ్ అని, మాదక ద్రవ్యాల ముఠాలను పెంచిపోషిస్తున్నారనీ ట్రంప్ ఆరోపించారు.

మాదక ద్రవ్యాల ముఠాలను అరికట్టడంలో అమెరికాతో కొలంబియా కీలక భాగస్వామిగా ఉంది. అమెరికా నుండి ప్రతి సంవత్సరం మిలియన్ల కొద్దీ డాలర్లు కూడా కొలంబియాకు సహాయంగా అందుతాయి. ఈ ధనాన్ని డ్రగ్స్ ముఠాలను అరికట్టేందుకు ఉపయోగిస్తూ ఉంటా రు. కానీ లెఫ్ట్ వింగ్ వ్యతిరేకి అయిన ట్రంప్ కొలంబియా వామపక్ష నేత పెట్రోపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కొలంబియా దేశానికి మొట్టమొదటి వామపక్ష దేశాధినేతగా 2022లో అధికారం చేపట్టిన పెట్రోపై ట్రంప్ కక్ష కట్టారు.

**సరికొత్త యుద్ధం సృష్టిస్తున్న ట్రంప్**
**వెనిజులా అధ్యక్షుడు మదురో విమర్శ**

ఎంత సంయమనం పాటించినప్పటికీ ట్రంప్ ఉద్దేశపూర్వకంగా కరీబియన్ జలాల్లో యుద్ధాన్ని, సరికొత్త యుద్ధ పరిస్థితులను సృష్టిస్తున్నారని వెనిజులా అధ్యక్షుడు మదురో విమర్శించారు. దాదాపు 90కిపైగా యుద్ధ విమానాలను మోసుకు వెళ్ళగల మెగా 'యుఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్'నౌకను కరీబియన్ జలాల్ల మోహరించి బల ప్రదర్శన చేస్తున్నారని మదురో విమర్శించారు. డ్రగ్స్ బోట్లపై దాడుల పేరుతో ఇప్పటివరకూ పది బోట్లను అమెరికా సైన్యం ధ్వంసం చేసిందన్నారు. యుద్ధ వాతావరణాన్ని సడలించకపోతే తాము సొంత చర్యలు తీసుకుంటామన్నారు. దక్షిణ అమెరికా దేశాలను తాము సమీకృతం చేస్తామని, వాటిని ఏకతాటిపైకి తెస్తామన్నారు. దక్షిణ అమెరికా దేశాలు శాంతిని కోరుకుంటుంటున్నాయని, యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నాయని, కానీ ట్రంప్ యుద్ధం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

కరీబియన్ జలాల్లో అమెరికా సైన్యం డ్రగ్స్ వంక పెట్టి వామపక్ష ప్రభుత్వాలపై దాడులు చేస్తోంది. తాజా దాడుల్లో ఏడుగురు ప్రయాణికులను హతమార్చింది. దీంతో కరీబియన్ జలాల్లో డ్రగ్స్ అక్రమంగా రవాణా ఆరోపణలతో పడవలపై దాడులు చేసి 40 మంది వెనిజులా, కొలంబియా ప్రజలను అమెరికా హతమార్చింది. వెనిజులా నుండి తమకు తీవ్రమైన ముప్పు ఉందం టూ సైనికంగా బలహీనమైన ద్వీపదేశాలను దురాక్రమణచేసి ఆధిపత్యం చెలాయించాలనే సామ్రాజ్యవాద దృక్పథంతో కయ్యానికి కాలు దువ్వుతున్నారు.

## థాయ్‌లాండ్ మాజీ మహారాణి మృతి



**బ్యాంకాక్:** అత్యంత ప్రభావశీలి, థాయ్‌లాండ్ మాజీ మహారాణి సిరికిట్ కన్నుమూశారు. యుద్ధానంతరం థాయ్‌లాండ్ పునరుజ్జీవంలో ముఖ్య పాత్ర పోషించడమేకాకుండా అప్పుడప్పుడు రాజకీయాలలో తన ప్రభావం చూపించి ఆ దేశానికి ఒక గాంభీర్యాన్ని, గ్లామర్‌ను సమకూర్చిన మహారాణి సిరికిట్ తన 93వ ఏట శుక్రవారం పొద్దుపోయాక మరణించారు. భర్త, దేశ చక్రవర్తి అదుల్యదేజ్‌తో కలిసి ఎన్నో దాతృత్వ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. తన 17వ ఏట చక్రవర్తిని ఆమె వివాహం చేసుకున్నారు. దేశంలోని అన్ని గ్రామాలలో పర్యటించి గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించారు. దేశ సంప్రదాయ కళలు, సంప్రదాయ వృత్తులు, సంప్రదాయ సిల్కు పరిశ్రమ అభివృద్ధి, సంరక్షణకు కృషి చేశారు.సిరికిట్ భర్త, రాజు భూమిబోల్ అదుల్యదేజ్ 1946 నుండి 70 సం.ల పాటు సింహాసనాన్ని అధిష్టించి సుదీర్ఘకాలం దేశాన్ని పాలించిన చక్రవర్తిగా రికార్డు సృష్టించారు. 2012లో గుండెపోటు వచ్చిన తర్వాత నుండి మహారాణి సిరికిట్ ప్రజాజీవితానికి దూరంగా ఉంటూ వచ్చారు. అనేక రకాల అనారోగ్యాలతో ఆమె 2019 నుండి చికిత్స పొందుతున్నారని రాయల్‌హౌస్‌హోల్డ్ బ్యూరో ప్రకటించింది. ఆమె మృతికి సంతాపసూచకంగా దేశంలో నెలరోజులపాటు విందులు, వినోద కార్యక్రమాలను అధికారికంగా రద్దుచేశారు. రాజకుటుంబీకులు, ప్రభుత్వ అధికారులు ఒక ఏడాదికాలంపాటు సంతాపదినాలు పాటిస్తారని బ్యూరో తెలిపింది. ఒక నెలరోజులు దేశ జాతీయ పతాకాన్ని సగం ఎత్తులో ఎగురవేసి అవనతం చేస్తారు. ఈ వారంలో కౌలాలంపూర్‌లో జరిగే ఏసియన్ శిఖరాగ్ర సమావేశానికి, వారం చివరిలో మొదలయ్యే ఎపెక్ శిఖరాగ్ర సదస్సు పర్యటనలను ప్రధానమంత్రి అనుతిన్ చార్న్వీరాకుల్‌క్వీన్ మదర్ మరణం కారణంగా రద్దుచేసుకున్నారు.

## ఎల్ఐసికి ఎసరు!
**(మొదటి పేజీ తరువాయి)**

పొదుపులను నిర్వహించే ప్రభుత్వ యాజమాన్య బీమా సంస్థ అయిన ఎల్ఐసీ... అదానీ గ్రూప్ కార్పొరేట్ బాండ్లలో సుమారు 3.4బిలియన్ డాలర్లు, అదానీ గ్రీన్ ఎనర్జీ, అంబుజా సిమెంట్స్ వంటి అనుబంధ సంస్థలలో తన ఈక్విటీ వాటాలను పెంచడానికి మరో 507 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని సూచించబడిందని నివేదిక పేర్కొంది. అయితే అదానీ బాండ్లు 10 సంవత్సరాల ప్రభుత్వ సెక్యూరిటీల కంటే 8.2 శాతం వరకు అధిక రాబడిని అందించాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు వాదించారు. ఈ ప్రణాళిక త్వరగా కార్యరూపం దాల్చింది. 30 మే 2025న, అదానీ పోర్ట్స్, ప్రత్యేక ఆర్థిక మండలి (ఏపీసెజ్) ప్రస్తుత రుణాన్ని తిరిగి చెల్లించడానికి రూ.5,000 కోట్ల (లేదా 585 మిలియన్ డాలర్లు) బాండ్ ఇష్యూను ప్రకటించింది. మొత్తం ఇష్యూను ఒకే పెట్టుబడిదారుడు ఎల్ఐసీ సబ్‌స్క్రైబ్ చేసుకున్నాడని వాషింగ్టన్ పోస్ట్ కథనం నివేదించింది. ఇది తక్షణ రాజకీయ వ్యతిరేకతను ఎదుర్కొంది. గత సంవత్సరంతో పోలిస్తే అదానీ గ్రూప్‌నకు చెందిన 20 శాతం రుణ పెరుగుదల, అలాగే కొనసాగుతున్న అమెరికా అవినీతి, మోసం ఆరోపణలు ఉన్నప్పటికీ, అదానీపై 'విశ్వాసాన్ని సూచించడం', ఇతర పెట్టుబడిదారులను ఆకర్షించడం ఈ ప్రతిపాదన పేర్కొన్న లక్ష్యాలలో ఉన్నాయి. ఇంధన కాంట్రాక్టులను గెలుచుకోవడానికి తప్పుడు ప్రకటనలు, 250 మిలియన్ డాలర్ల అక్రమ చెల్లింపులతో కూడిన బహుళ బిలియన్ డాలర్ల లంచం, మోసం పథకంలో అదానీ, అదానీ సహచరులపై అమెరికా న్యాయ విభాగం, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) అభియోగాలు మోపింది. అయితే ఈ ఆరోపణలు 'నిరాధారమని' అదానీ ఖండించారు. ఈ అక్టోబరులో అదానీ గ్రూప్ కార్య నిర్వాహకులకు సమన్లు, ఫిర్యాదులను అందించాలన్న తన అభ్యర్థనలపై భారత అధికారులు చర్య తీసుకోవడంలో విఫలమయ్యారని ఎస్ఈసీ తెలిపింది. అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ 2023 నివేదికలో అదానీ గ్రూప్ వాటాల తారుమారు, ఆర్థిక అవకతవకలకు పాల్పడిందని పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) జరిపిన దర్యాప్తులో ఈ ఏడాది సెప్టెంబరులో రెండు ఆరోపణలను తోసిపుచ్చింది. అయితే అప్పటి నుంచి హిండెన్‌బర్గ్ తన ఆరోపణలను నిలిపివేసింది. కానీ అదానీ గ్రూప్ పతనం ఇతరమార్గాల్లో స్పష్టంగా కొనసాగుతోంది. అదానీ రుణాల కోసం వెతుకుతున్న అనేక ప్రధాన అమెరికన్, యూరోపియన్ బ్యాంకులు ఈ పరిస్థితులలో సహాయం చేయడానికి వెనుకాడాయని వాషింగ్టన్ పోస్ట్ నివేదిక తెలిపింది. అదానీని 'దార్శనిక వ్యవస్థాపకుడు' గా అభివర్ణించిన భారతీయ అధికారులుకూడా ఈ అంతర్గత పత్రాల్లో ఉన్నారు. అదానీ ఓడరేవులు, విద్యుత్, మౌలిక సదుపాయాలను విస్తరించి ఉన్న వ్యాపారాలను జాతీయ ఆర్థిక లక్ష్యాలకు కీలకమైనవిగా భావించారని ఆ పత్రాలు పేర్కొన్నాయి.

**ఈ సర్కార్ అదానీకి హాని జరగనివ్వదు**

'ఈ ప్రభుత్వం అదానీకి మద్దతు ఇస్తుంది. దానికి ఎటువంటి హాని లేదా హాని జరగనివ్వదు' అని స్వతంత్ర కార్పొరేట్ ఫైనాన్స్ నిపుణుడు హేమింద్ర హజారీ వాషింగ్టన్ పోస్ట్‌తో అన్నారు. పేదల, గ్రామీణ పౌరులకు ఎక్కువగా జీవిత బీమాను అందించే ఎల్ఐసీ ఒక ప్రైవేట్ కంపెనీలో ఇంత పెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టడం 'అసాధారణం' అని హజారీ అన్నారు. 'ఎల్ఐసీకి ఏదైనా జరిగితే... ప్రభుత్వం మాత్రమే దానిని ఆదుకోగలదు' అని తెలిపారు. మోదీకి అదానీతో ఉన్న సన్నిహిత సంబంధాలే ప్రతిపక్ష నాయకులు, పౌర సమాజ సభ్యులతో సహా అనేక వర్గాల నుండి ఆరోపణలకు కేంద్రంగా ఉన్నాయి. కానీ అదానీ గ్రూప్ ఇటువంటి ఆరోపణలను 'భారతదేశానికి వ్యతిరేకంగా కుట్ర'గా అభివర్ణించింది. వాషింగ్టన్ పోస్ట్ ప్రకారం, పరిశీలకులు ఈ బెయిల్ అవుట్‌ను భారతదేశానికి చెందిన లోతయిన కార్పొరేట్‌ప్రభుత్వ సంబంధానికి రుజువుగా చూస్తున్నారు. ఇదిలా ఉండగా, హౌతీ తిరుగుబాటుదారుల నుంచి బెదిరింపులను ఎదుర్కొన్న ఇజ్రాయెల్‌లోని హైఫా ఓడరేవులో ఆయన వాటాతో సహా అదానీ వెంచర్‌లకు సంబంధించిన భౌగోళిక రాజకీయ నష్టాలను పోస్ట్ దర్యాప్తు ప్రత్యేకంగా ప్రస్తావించింది. రాజకీయ పరిణామాల గురించి భారత అధికారులకు తెలుసునని పేర్కొంది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం వంటి ప్రతిపక్ష పార్టీలు మోదీ ప్రభుత్వం అదానీకి అనుకూలంగా ఎల్ఐసీ నిధులను దుర్వినియోగం చేస్తోందని చాలా కాలంగా ఆరోపిస్తున్నాయని నివేదిక వెల్లడించింది. అయితే ఎల్ఐసీ నిధులను పొందాలనే ప్రభుత్వ ప్రణాళికలలో తమ ప్రమేయం లేదని అదానీ గ్రూప్ స్పష్టంగా ఖండించింది. ఎల్ఐసీ బహుళ కార్పొరేట్ గ్రూపులలో పెట్టుబడులు పెడుతుందని, అదానీ కంపెనీలకు దాని ప్రదర్శన ద్వారా రాబడిని సంపాదించిందని కూడా పేర్కొంది. కాగా, ఎల్ఐసీ, డీఎఫ్ఎస్, ప్రధానమంత్రి కార్యాలయం ఈ వ్యవహారంపై ఇంతవరకు స్పందించలేదు. ఈ వ్యవహారం భారతదేశ 'ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి' ఉదాహరణగా చూపుతుందని, ఇక్కడ ప్రభుత్వ మద్దతు రాజకీయంగా ప్రభావవంతమైన వ్యాపార సమూహాలను ఆర్థిక ప్రమాదం నుంచి కాపాడుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. 'అదానీ వేరే నియమాల ద్వారా పనిచేయడానికి అనుమతించబడింది' అని ఆస్ట్రేలియాకు చెందినమేథో మధన సంస్థ క్లైమేట్ ఎనర్జీ ఫైనాన్స్ డైరెక్టర్ టిమ్ బక్లీ వాషింగ్టన్ పోస్ట్‌తో అన్నారు. 'క్రోనీ క్యాపిటలిజం సజీవంగా, చురుకుగా ఉంది' అని తెలిపారు. భారతదేశంలోని అత్యంత శక్తివంతమైన, రాజకీయంగా అనుసంధానించబడిన వ్యాపారవేత్తలలో ఒకరి సంపదను స్థిరీకరించడానికి ప్రభుత్వ ఆర్థిక సంస్థలను ఎలా ఉపయోగిస్తున్నారో మోదీ ప్రభుత్వం ప్రదర్శిస్తోందని నివేదిక తేల్చింది. చివరికి పన్ను చెల్లింపుదారులు ఈ నష్టాన్ని భరిస్తున్నారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్
**(మొదటి పేజీ తరువాయి)**

తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ ప్రధాన కార్యాలయం లో టిజి ట్రాన్స్ కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్, జెన్ కో చైర్మన్ ,మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, సింగరేణి కాలరీ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి,రెడ్ కో వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనిలతో పాటు విద్యుత్ సంస్థల డైరెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లతో నిర్వహించిన సమావేశంలో రబి,సమ్మర్ విద్యుత్ డిమాండ్ అంశాలపైన శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ ఈ ఏడాది గరిష్ట డిమాండ్ 17162 మెగావాట్లకు చేరినా, విద్యుత్ సంస్థలు ముందస్తుగా తీసుకున్న చర్యలతో విద్యుత్ సరఫరాలో ఎక్కడాఓవర్ లోడింగ్ సమస్యలు తలెత్తలేదన్నారు. వినియోగదారులకు మరింత మెరుగైన పారదర్శక సేవలు అందించేందుకుఎల్‌టి/11 కెవినెట్వర్క్ స్థాయిలో ట్రాన్స్ ఫార్మర్ల, ఫీడర్ల నిర్వహణలో ఆటోమేషన్ విధానం అమలులోకి తీసుకురావాలని సిఎండిలకు నవీన్ మిట్టల్ సూచించారు. దక్షిణ డిస్కం పరిధిలో నివహిస్తున్న ఫీడర్ ఔటేజ్ మేనేజ్మెంట్ మంచి ఫలితాలు ఇస్తున్నదని, ఇదే విధానం అన్ని స్థాయిల్లో అమలు చేయాలని ఆదేశించారు. పిఎం ఈ డ్రైవ్ లో భాగంగా ఎలక్ట్రిక్ వెహికల్ (ఇవి) ఛార్జింగ్ స్టేషన్‌లకు ఇస్తున్న రాయితీలను ప్రభుత్వ సంస్థలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌ను ఎలక్ట్రిక్ వెహికిల్(ఇవి) హబ్‌గా మార్చ డంలో విద్యుత్ సంస్థలు, రెడ్ కో సంయుక్తంగా ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో భారీగా పెరుగుతున్న ఈ వాహనాల సంఖ్యకు తగినట్లు ఇవి ఛార్జ్ స్టేషన్లు ఏర్పాటు చేసి హైదరాబాద్ ను దేశానికి ఇవి వాహనాల రాజధానిగా మార్చాలని సిఎండిలకు సూచించారు.

వచ్చే ఏడాది 19వేల మెగావాట్లు పెరిగే అవకాశం వచ్చే ఏడాది (2026) సమ్మర్/ రబి సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా గరిష్ట డిమాండ్ 19 వేల మెగా వాట్లకు పెరిగే అవకాశం ఉన్నందున రబి ప్రారంభానికి ముందే తలపెట్టిన లైన్ల మరమ్మతులు, కొత్త ట్రాన్స్ ఫార్మర్లల ఏర్పాటుతో పాటు, ఇతర అభివృద్ధి పనులన్నీ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని చీఫ్ ఇంజినీర్లకు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లకు నవీన్‌మిట్టల్ దిశా నిర్దేశం చేశారు.

వచ్చే ఏడాది భారీగా డిమాండ్ పెరిగే నేపథ్యంలో దక్షిణ డిస్కం పరిధిలో 72, ఉత్తర డిస్కం పరిధిలో 31 నూతన సబ్ స్టేషన్ ల ఏర్పాటు, ట్రాన్స్ కో పరిధిలో 181 ఇహెచ్‌టి సబ్ స్టేషన్లలో ఉన్న పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంచుతున్నామన్నారు. అదనంగా దక్షిణ డిస్కం లో 8384, ఉత్తర డిస్కం లో 5280 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఇహెచ్‌టి/33/11 నూతన లైన్లు, 33/132/220/400 కెవిసబ్ స్టేషన్‌ల గల పిటిఆర్‌ల సామర్థ్యం పెంచే దిశగా చర్యలు ప్రారంభించామని ఆయన వివరించారు. తెలంగాణ జెన్ కో పరిధిలోని విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఓవర్ హాలింగ్ దాదాపు అన్ని యూనిట్లలో పూర్తయ్యిందని, బిటిపిఎస్, కెటిపిఎస్ 4 ప్లాంట్ల ఓవర్ హాలింగ్ త్వరలో పూర్తి చేయనున్నారని తెలిపారు.

దక్షిణ డిస్కం పరిధిలోని ఈ డ్రైవ్‌లో భాగంగా చేస్తున్న సర్వేలో అక్టోబర్ 25 నాటికి 3121 ప్రాంతాల్లో ఇవి ఛార్జింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు స్థలాలు గుర్తించామని, ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నదని దక్షిణ డిస్కం సిఎండి ముషారఫ్ ఫరూఖీ వివరించారు.

సింగరేణి సిఎండి బలరాం మాట్లాడుతూప్రస్తుతం 1.80 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నామని, నవంబర్ నాటికి ప్రతి రోజు 2.20 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. రబి, సమ్మర్ నాటికి, రాష్ట్ర జెన్ కో పరిధిలోని బొగ్గు ఆధారిత ప్లాంట్లకు బొగ్గు సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు.

## కాల్పుల కలకలం
**(మొదటి పేజీ తరువాయి)**

ఆగిపోయింది. అదే సమయంలో వీరి వాహనం ముందు ఆగివున్న ఒక ద్విచక్ర వాహనదారుడి జేబులోంచి ఓ దొంగ సెల్‌ఫోన్ లాక్కుని ఆటో ఎక్కి పారిపోతున్న దృశ్యం డిసిపి కంట పడింది. వెంటనే యూనిఫామ్‌లో ఉన్న డిసిపి, గన్‌మెన్‌లు కారు దిగి దొంగను వెంబడించారు. పోలీసులు వస్తున్నారని తెలుసుకున్న దొంగ ఆటో దిగి విక్టరి ప్లేగ్రౌండ్ పక్కనే ఉన్న బస్తీలోకి పరుగెత్తాడు. అతని వెనకాలే డిసిపి, గన్‌మెన్‌లు సుమారు 200 మీటర్ల దూరం వరకు పరిగెత్తారు. తప్పించుకునే అవకాశం లేకపోవడంతో తన వద్ద ఉన్న కత్తితో దొంగ ముందుగా గన్‌మెన్‌పై దాడికి దిగబడ్డాడు.. ఆ తరువాత డిసిపిపైకి కూడా కత్తితో దాడి చేయబోయాడు. ఇంతలో డిసిపి తన గన్‌మెన్ వద్ద ఉన్న 9ఎంఎం పిస్తోల్ తీసుకుని దొంగపై మూడు రౌండ్లు కాల్పులు జరిపాడు. దొంగ కుడి చేతికి, ఛాతి కుడివైపు పక్కటెముకలలో బుల్లెట్లు దూసుకుపోవడంతో కింద పడిపోయాడు. వెంటనే అతని వద్ద ఉన్న కత్తిని స్వాధీనం చేసుకుని చికిత్స నిమిత్తం మలక్‌పేట యశోద ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అతనికి ప్రాణాపాయం లేదు. పక్కటెముకల్లో దూసుకుపోయిన బుల్లెట్‌ను తీసివేసేందుకు డాక్టర్లు ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**ఆ దొంగ రౌడీషీటర్ ఉమర్ అన్సారీ..**

డిసిపి కాల్పుల్లో గాయడిన దొంగ గురించి ఆరా తీయగా అతను కాలాపత్తర్‌కు చెందిన రౌడీషటర్ ఉమర్ అన్సారీ (30)గా తేలింది. పదేళ్ల నుంచి ఇతడు దొంగతనాలకు పాల్పడుతున్నాడని, పలు మార్లు అరెస్టు అయి జైలుకు కూడా వెళ్లి వచ్చాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇతనిపై మొత్తం 16 దొంగతనాల కేసులు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు.

**ఆత్మరక్షణ కోసమే కాల్పులు: సజ్జనార్**

హైదరాబాద్ చాదర్ ఘాట్లో జరిగిన కాల్పుల ఘటనపై సిటీ సీపీ వి.సి సజ్జనార్ స్పందించారు. ఇవాళ చాదర్ ఘాట్ విక్టోరియా గ్రౌండ్ సమీపంలో ఇద్దరు దొంగలు సెల్ ఫోన్ దొంగతనం చేస్తూ పారిపోతుండగా వారిని అక్కడే తన సిబ్బందితో ఉన్న సౌత్ ఈస్ట్ డిసిపి చైతన్య పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఒక దొంగ తన వద్ద ఉన్న కత్తితో కానిస్టేబుల్‌పై దాడికి ప్రయత్నించారని చెప్పారు. ఈ క్రమంలో ఆత్మరక్షణలో భాగంగా డిసిపి చైతన్య దొంగలపై రెండు రౌండ్లు కాల్పులు జరిపారని ఈ ఘటనలో ఓ దొంగకు గాయాలైనట్లు చెప్పారు. గాయపడిన దొంగను ఆసుపత్రికి తరలించామని ఈఘటనలో డిసిపితో పాటు మిగతా పోలీసు సిబ్బంది అంతా క్షేమంగా ఉన్నట్లు చెప్పారు. ఈ దొంగలు ఎవరు? వారి వెనుక ఉన్న ముఠా ఏమిటి అనేది తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

## ఆర్‌టిఏ కొరడా
**(మొదటి పేజీ తరువాయి)**

వారం రోజులు పాటు స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగునున్నాయి. మరోవైపు కర్నూల్ ప్రమాదం తరువాత ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు అప్రమత్తమయ్యారు. లోటుపాట్లు పట్టించుకోకుండా బస్సులు నడిపితే సీజ్ అయ్యే అవకాశం ఉండటంతోఫిట్‌నెస్‌లేని బస్సులను పెద్ద ఎత్తున నిలిపివేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఆర్‌టిఏ బృందాల విస్తృత తనిఖీలలో బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం వెలుగుచూసే అవకాశం ఉండటంతో యాజమాన్యాలు బస్సులు నడిపేందుకు జంకుతున్నాయి. తనిఖీల్లో లోసుగులు బయటపడితే బస్సులు సీజ్ అయ్యే అవకాశం ఉండటంతో పార్కింగ్ యార్డులకే పరిమితం చేస్తున్నారు. ముందుగా బుక్ చేసిన టికెట్లను కూడా ప్రైవేటు ట్రావెల్స్ రద్దు చేస్తున్నాయి. వీకేండ్ కావడంతో ప్రైవేటు ట్రావెల్స్‌లో ప్రయాణికులు భారీగా బుకింగ్ చేసుకున్నారు. అయితే ఫిట్‌నెస్ లేని బస్సులు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై ఆర్‌టిఏ చర్యలకు ఉపక్రమించడంతో భారీగా బస్సులను యాజమాన్యాలు నిలిపివేస్తున్నాయి.

**ఆర్‌టిసి బస్సులకు ప్రయాణికుల తాకిడి..**

ప్రైవేట్ బస్సు సర్వీసులను యాజమాన్యాలు రద్దు చేయడంతో ప్రయాణికులు ఆర్‌టిసి బస్సులను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పెద్ద ఎత్తున బుకింగ్‌లను రద్దు చేయడంతో ఆర్‌టిసికి ప్రయాణికుల రద్దీ పెరిగింది. దీంతో ఆర్‌టిసికి ఊహించని విధంగా గిరాకీ పెరిగింది. టిజిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం రద్దీకి అనుగుణంగా బస్సులను సర్వీసులను నడిపించాల్సి ఉంటుంది. ప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికులు సైతం ఆర్‌టిసి బస్సులలో ప్రయాణించేందుకే మొగ్గుచూపుతున్నారు.

## బస్సు ప్రమాదంపై దర్యాప్తు
**(మొదటి పేజీ తరువాయి)**

తుగ్గలిలో వదలటానికి బయలు దేరారన్నారు. మార్గ మధ్యంలో పల్సర్ బైక్ కియా షోరూం సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్ద 2.24 గంటలకు రూ.300 పెట్రోల్ పట్టించుకుని బయలు దేరాడని తెలిపారు. బయలుదేరిన కొద్ది సేపటికి చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి రోడ్డుకు కుడి పక్కన ఉన్న డివైడర్‌ను ఢీ కొట్టాడంతో బైక్ నడుపుతున్న శివశంకర్ అక్కడికక్కడే మతి చెందాడని తెలిపారు. వెనుకాల ఉన్న ఎర్రిస్వామి చిన్న గాయాలతో బయట పడ్డాడన్నారు. ప్రమాద ఘటన స్థలం దగ్గర రోడ్డు మధ్యలో నుండి శివశంకర్‌ను ఎర్రిస్వామి బయటికి లాగి శ్వాస చూడగా మృతి చెందినట్లు అతను నిర్ధారించుకుని రోడ్డుపై పడి ఉన్న బైక్‌ను తీద్దామనుకునే సమయంలో అంతలోనే బైక్‌ను బస్సు వచ్చి ఢీ కొట్టి కొద్ది దూరం ఈడ్చుకెళ్ళిందన్నారు. బస్సు కింద మంటలు రావడంతో అక్కడి నుండి ఎర్రిస్వామి బయపడి తన స్వంత ఊరైనా తుగ్గలికి వెళ్ళినట్లు తెలిపారన్నారు. ఈప్రమాద విషయంపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేశారని, తదుపరి విచారణ దర్యాప్తును కొనసాగిస్తున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రకటనలో వెల్లడించారు.

## అధ్వానం
**(మొదటి పేజీ తరువాయి)**

ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులతో సమీక్షించారు. ఈ ఘటనలో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురికావడానికి బాధ్యులను గుర్తించి 24 గంటల్లో నివేదిక ఇవ్వాలని టీఎస్ఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ ను ఆదేశించారు. అయితే ఆ నివేదిక అందినా ఎంజీఎం వైద్యాధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ ఉదాసీనత వైఖరిని స్పష్టం చేస్తోందన్న విమర్శలున్నాయి.

**గతంలో ఎంజీఎంలో శవాలు తారుమారు..!**

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంమూలంగా మృతదేహాలు మారిన ఘటనలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. చనిపోయాడని అంత్యక్రియలకు సిద్ధమైన బంధువులకు పోలీసులు మరో ట్విస్ట్ ఇచ్చారు.చనిపోయాడని భావించిన కుమారస్వామి బతికే ఉన్నాడని తేల్చి చెప్పారు. ప్రస్తుతం ఆయన ఎంజీఎం ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ ఉన్నారని వెల్లడించారు. గతంలో ఎంజీఎం ఆస్పత్రిలో పేషంట్ల రిజిస్ట్రేషన్ల వివరాలు కూడా సరిగా పొందు పర్చకపోవడంతో శవాలు తారుమారయ్యాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్టె గ్రామానికి చెందిన గోక కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. మూడు రోజులు చికిత్స పొందిన తర్వాత మరణించాడని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. పోస్టుమార్టం అనంతరం శవాన్ని బంధువులకుఅప్పగించారు. తర్వాత చివరి చూపు చూసేందుకు శవపై కప్పిన క్లాత్ ను తొలగించి చూశాక అంతా షాక్ అయ్యారు. అతను మా నాన్న కాదని కుమారస్వామి కూతురు స్పష్టంగా చెప్పడంతో తిరిగి శవాన్ని మార్చూరీకి చేర్చారు. అక్కడి సిబ్బందితో వాగ్వాదానికి దిగడంతో పాటు అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## బయట పెట్టిన హైడ్రా..
**(మొదటి పేజీ తరువాయి)**

ప్రజావసరాలకు ఉద్దేశించిన 4300 గజాల స్థలాన్ని శనివారం కాపాడారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీలో 1978లో చింతల పోచయ్య గ్రామ పంచాయతీ లేఅవుట్‌లో మొత్తం 350 ప్లాట్లు ఏర్పాటు చేశారని ఇక్కడ పాఠశాల భవనంతో పాటు ఇతర అవసరాల కోరకు 4300 గజాల స్థలాన్ని కేటాయించారు. అ వెంచర్‌లో ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ వేల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో కోనుగోళ్ళు చేశారని తెలిపారు. తరువాత పోచయ్య కుటుంబ సభ్యులు రాజు 3 భాగాలుగా విడదీసి కొళ్ళ మాధవరెడ్డి కుటుంబానికి తప్పుడు డాక్యుమెంట్స్‌తో అమ్మేసారంటూ కాలనీ ప్రతినిధులు అప్పట్లోనే జిహెచ్‌యంసిలో ఫిర్యాదులు చేశారు. ఎన్ని సార్లు జిహెచ్‌యంసిలో ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో హైడ్రా కమీషనర్ రంగానాథన్ ను కలసి ప్రజావాణిలో కాలనీ ప్రతినిధులు ఫిర్యాదు చేశామని వేంటనే స్పందించిన రంగానాథన్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో హైడ్రా క్షేత్ర స్థాయిలో పరిశీలించి అక్రమణలు నిజమే అని నిర్ధారించుకున్నాక హైడ్రా కమీషనర్ రంగానాథన్ అదేశాలతో శనివారం అక్రమణలు తోలగించి అక్రమణదారులపై కేసులు నమోదు చేసి తమను కాపాడారని కాలనీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ వెల్ఫేర్ సోసైటీలో పాఠశాల భవనంతో పాటు ఇతర అవసరాల కోరకు 4300 గజాల స్థలాన్ని కాపాడిన హైడ్రా అధికారులకు కాలనీ వేల్ఫేర్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపారు.

## మోంతా తుపాను
**(మొదటి పేజీ తరువాయి)**

తీరం దాటుతుందని, ప్రస్తుతానికి మచిలీపట్నం–కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశాలు కనిపిస్తున్నాయని తెలిపింది. తీరందాటే సమయంలో గరిష్టంగా గంటకు 90 నుంచి110 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, కాబట్టి తీరప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆంధ్ర ప్రదేశ్ (ఎపి)లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వాయుగుండం, తుపాను ప్రభావంతో ఇవి మరికొన్నిరోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. మోంతా తుపాను ఏర్పడిన తర్వాత అత్యంత భారీ వర్షాలు మొదలవుతాయని, అక్టోబర్ 27 నుండి 29 వరకు కుండపోత తప్పదని పేర్కొంది.

## తీవ్ర వాయుగుండం
**(మొదటి పేజీ తరువాయి)**

అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపారు. కొన్నిచోట్ల భారీ వర్షాలు నమోదయ్యే సూచనలున్నాయన్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో అధికారులు వెల్లడించారు. ఈనెల 26న ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయన్నారు. ఈనెల 27 నుంచి వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశంఉందని అధికారులు హెచ్చరించారు. దక్షిణ తెలంగాణ జిల్లాలైన ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్‌లకు ఎల్లోహెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 28, 29 తేదీల్లో పెద్దపల్లి, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్‌తో పాటు పలు ఉమ్మడి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు.




# జనరల్
STATE & REGIONAL NEWS

## ఎసిబి వలలో డిప్యూటీ రిజిస్ట్రార్




ప్రజాపక్షం/మంచిర్యాల : సస్పెండైన ఉద్యోగికి అనుకూలంగా వ్యవహరించేందుకు లంచం డిమాండ్ చేసిన మంచిర్యాల జిల్లా సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ రాథోడ్ భిక్కును అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు పట్టుకున్నారు. శనివారం ఉదయం మంచిర్యాల పట్టణంలోని ఆయన అద్దె ఇంటిపై ఎసిబి బృందం దాడి నిర్వహించి, రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఎసిబి డిఎస్‌పి జి.మధు తెలిపిన వివరాల ప్రకారం... గతంలో సస్పెండ్ అయిన ఓ ఉద్యోగిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడం, జీతాలు చెల్లించడం వంటి వాటి కోసం రాథోడ్ మొత్తం రూ.5 లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. తొలి విడతగా రూ.2 లక్షలు తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. రాథోడ్ రసాయన పరీక్షలో పాజిటివ్‌గా తేలిందని అధికారులు స్పష్టం చేశారు. ఆయనను అరెస్టు చేసి కరీంనగర్ ఎసిబి ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నదని అధికారులు వెల్లడించారు.

# నిరుద్యోగులను నిండా ముంచిన బిఆర్‌ఎస్‌ను నిలదీయండి

**'నిరుద్యోగ కార్డ్' పేరుతో నిరుద్యోగ రాజకీయ నాయకుల డ్రామాలు...**

**ప్రతి మండలాన్ని ఆదర్శమండలంగా ఎంపిడిఒలు తీర్చిదిద్దాలి : మంత్రి సీతక్క**



ప్రజాపక్షం/హైదరాబాద్: పదవులు కోల్పోయి నిరుద్యోగులుగా మారిన కొందరు రాజకీయ నాయకులు ఇప్పుడు 'నిరుద్యోగ కార్డులు' అంటూ డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క విమర్శించారు. నిరుద్యోగులను నిండా ముంచిన బిఆర్‌ఎస్ నాయకులను నిలదీయాలని నిరుద్యోగులకు సూచించారు. ప్రతి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేయాలని, ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ, క్షేత్రస్థాయిలో పర్యటనలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపిడిఒలకు ఆమె సూచించారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (టిజిఐఆర్‌డి) ఆడిటోరియంలో డిపిఒ, ఎంపిడిఒ శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రూప్1 పరీక్ష ద్వారా ఎంపికై, రెండు వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న డిపిఒ, ఎంపిడిఒలకు మంత్రి సీతక్క ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, డైరెక్టర్ సృజన, టిజిఐఆర్‌డి సిఇఒ నిఖిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో ఎంపిడిఒల పాత్ర ఎంతో కీలకమని, మండల స్థాయిలో అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అభివృద్ధి దిశగా నడిపించాల్సిన బాధ్యత ఎంపిడిఒలదేనని అన్నారు. ప్రజలను ముందుగా ప్రేమించాలని, వారి బాధలను అర్థం చేసుకోవాలని, అప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది సీతక్క తెలిపారు. మండల సమగ్ర స్వరూపం, శాఖల వారీగా పరిస్థితులు ఎంపిడిఒల చేతుల్లో ఉండాలని, ప్రగతి నివేదికలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎంతో కష్టపడి లక్షలాది మందితో పోటీ పడి గ్రూప్ 1 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు అదే పట్టుదలతో ఉద్యోగ విరమణ వరకు ప్రజాసేవలో నిలబెట్టుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మండలాభివృద్ధి ప్రదాతలు ఎంపిడిఒలని, చివరి మనిషికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలంటే ఎంపిడిఒలు ముందుండాలి. అసలైన అర్హులను గుర్తించి వారికి సహాయం చేయాలని సూచించారు. ఉద్యోగ బాధ్యత నెరవేర్చే క్రమంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి గ్రూప్ 1 బ్యాచ్ అని, అందుకే తెలంగాణ చరిత్రలో 'మీకు' (ఎంపిడిఒలకు) ప్రత్యేక స్థానం ఉందని అభినందించారు. పదేళ్ల నిరీక్షణకు ఇప్పుడు ఫలితం దొరికిందని, ప్రజా ప్రభుత్వం ప్రతిభావంతులకు ఉద్యోగా అవకాశాలు కల్పించిందని వివరించారు. శ్రీధర్, సృజన మాట్లాడుతూ ఫ్లెక్సిబుల్ మైండ్‌తో, నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలని సూచించారు. రూల్ ఆఫ్ లా, చట్టాన్ని రాజ్యాంగాన్ని కాపాడుతూ విధులు నిర్వహించాలన్నారు.

## నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో మంత్రి జూపల్లి**

ప్రజాపక్షం/హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ ఐవ ప్యాలస్‌లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, సమిష్టిగా కష్టపడి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ విజయానికి ప్రతి బూత్ స్థాయిలో పనిచేయడంతో పాటు ప్రతిపక్షాల నాయకుల ఆరోపణలు, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే వాటిపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. గడపగడపకు తిరుగుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకి వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంఎల్‌ఎలు డా.రాజేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎంఎల్‌సిలు దండే విఠల్, డెయిరీ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొన్నారు.

**FORMAT C-2**

*(for political party to publish in website, newspapers, TV)*

**Declaration about criminal antecedents of candidates set up by the party**

*(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

**Name of Political Party : INDIAN NATIONAL CONGRESS**

**Name of Election : BYE ELECTION TO THE TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY**

**Name of State/ UT : TELANGANA STATE**

**Name of the Constituency: 61-JUBILEE HILLS**

**Name of the candidate : NAVEEN YADAV. V**

**4 (A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No .and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 575/2021 C.C No. 12608/2021 dt: 26-11-2021 | Examination of accused | U/S. 109, 505(2) & 506 of IPC. Abatement of any Offence, Conducting to public mischief and criminal intimidation |
| 2 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 95/2021 CC No. 11727/2021 dt: 27-10-2021 | Examination of accused | U/S. 506 of IPC. Criminal Intimidation |
| 3 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 93/2021 C.C No. 10432/2021 dt: 01-09-2021 | Examination of accused | U/S. 420 & 506 of IPC Cheating and Criminal Intimidation |
| 4 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 55/2021 C.C No. 8134/2021 dt: 30-06-2021 | Examination of accused | U/S. 341, 506, 509 r/w 143 of IPC Wrongful Restraint, Criminal Intimidation |
| 5 | III ACMM, Nampally, Hyderabad | FIR No. 395/2006, Jubilee Hills PS, Jubilee Hills, Hyderabad dt: 01-11-2006 | Summons to accused | Under section. 406, 420 & 506 of IPC. Criminal Breach of Trust, Cheating & Criminal Intimidation |
| 6 | XVII ACMM, Nampally, Hyderabad | FIR No. 340/2021, Jubilee Hills PS, Jubilee Hills, Hyderabad Dt: 2-7-2021 | Under investigation | Under Section. 188, 419, 420, 427, 447, 467, 468 & 471 of IPC and under Section 3 of PDPP Act. Trespass and deliberate disobedience of Order. |
| 7 | XIV ACMM, Nampally, Hyderabad | FIR No. 655/2025, Madhura Nagar Police Station, Hyderabad Dt: 06-10-2025 | Under investigation | 123(1), 123(2) Representation of People Act, 1951, 170,171,174 of BNS. Bribery, undue influence, or illegal inducements during elections |

**5 (B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | MaximumPunishment Imposed |
|---|---|---|---|
| 1 | NA | NA | NA |

**T.KUMAR RAO**
Vice President
Authorized Signatory

# యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా హుజూర్‌నగర్‌లో మెగా జాబ్‌మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జాబ్‌మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామన్నారు. అందుకే హుజూర్‌నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్‌మేళాను నిర్వహించినట్లు చెప్పారు. శనివారం ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని పెర్లీ ఇన్ఫినిటి ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను ప్రారంభించి మాట్లాడారు. మెగా జాబ్‌మేళా ఇప్పటి వరకు ఎక్కడ నిర్వహించలేదని, తెలంగాణలోనే ఇది అతిపెద్ద జాబ్‌మేళా అన్నారు. దీనివల్ల హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలతో పాటు, ఉమ్మడి నల్లగొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో నియమిస్తూ ఆఫర్ లెటర్లు కూడా ఇచ్చాయని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ వచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, అందులో భాగంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో 75వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్‌మేళాను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ రెండు రోజులు పాటు నిర్వహించే మెగా జాబ్‌మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యాన్‌ఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఫార్మా, సిమెంట్ తదితర కంపెనీలన్నీ హుజూర్‌నగర్‌కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్‌మేళాకు 40వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు రోజులపాటు జాబ్‌మేళా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే అభ్యర్థులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంతంగా జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగాలని పొందాలని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, సింగరేణి కాలరీస్ సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ చంద్ర మాట్లాడారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఎస్‌పిలు, అదనపు కలెక్టర్ సీతారామారావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్‌లను అందజేశారు.

# బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ అన్ని రాష్ట్రాల్లో విఫలం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్**

ప్రజాపక్షం/హైదరాబాద్ : బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ కేంద్రంతో రాష్ట్రాల్లో పూర్తిగా విఫలమైందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తమ అనుకూల రాష్ట్ర ప్రభుత్వాలకు అందిన కాడికి దోచిపెడుతూ బిజెపియేతర ప్రభుత్వాలకు మాత్రం రాజ్యాంగ పరంగా రావాల్సిన నిధులు, సౌకర్యాలు ఇవ్వదల్చుకోలేదని పరోక్షంగా బహిరంగంగానే చెప్పడం శోచనీయమన్నారు. దీనిని దేశంలోని ప్రజాస్వామ్యవాదులు అంతా ఖండించాల్సిన అవసరం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎంత సహాయ నిరాకరణ పాటించినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా కేరళ రాష్ట్రంలోని వామపక్ష ప్రభుత్వం అన్ని రంగాలలో ముందంజవేస్తూ ఆ రాష్ట్రంలో పేదరికాన్ని అత్యల్ప స్థాయికి తీసుకురావటం హర్షనీయమన్నారు. . కేరళ రాష్ట్రం దేశంలోని ఇతర రాష్ట్రాలకు అన్ని విషయాలలో ఆదర్శంగా నిలబడటం వామపక్ష ప్రభుత్వ ప్రత్యేకతను తెలియజేస్తుందని, మోడీ ప్రభుత్వరంగ సంస్థలను మూసివేస్తామని ప్రతిపాదిస్తే ఆ సంస్థలను కేరళ రాష్ట్ర ప్రభుత్వమే నడుపుతామని కేంద్రానికి ప్రతిపాదించటం ప్రస్తుత కార్పొరేట్ పరిపాలనలో అత్యంత సాహసోపేతమైన నిర్ణయంగా భావించాలని బోస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నది డబుల్ ఇంజన్ సర్కారా లేక సింగిల్ ఇంజన్ సర్కారా అన్నది ప్రాధాన్యం కాదని కేరళలోని వామపక్ష ప్రభుత్వం లాగా నిజాయితీ, నిబద్ధత, ప్రజల పట్ల అంకిత భావం కల్గిన సర్కార్ ఉంటే రాష్ట్రానికి మేలు జరుగుతుందని కేరళ రాష్ట్ర ఉదాంత్తమే ఇందుకు నిదర్శనమన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని డంకా ఊదుతూ బీహార్ రాష్ట్రంలో ప్రచారం చేస్తున్న మోదీ, ఆ రాష్ట్ర విఫల ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇద్దరు కలిసి ఆ రాష్ట్రాన్ని దేశంలో అన్ని రంగాల్లో అత్యంత వెనుకబడిన రాష్ట్రంగా తీర్చిదిద్దటంలో సఫలీకృతమయ్యారన్నారు. బీహార్ రాష్ట్రంలో ఉపాధి లేక లక్షలాది మంది కార్మికులు వలసలు వచ్చి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న విషయం పరిశీలిస్తే బీహార్ రాష్ట్రం ఎంత వెనుకబడి ఉన్నదో ప్రజలకు అర్ధమవుతుందని తెలిపారు. బీహార్ ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కార్‌ను ఆ రాష్ట్ర ప్రజలు ఓడించడం కాయమని, ఆ రాష్ట్రంలో రాజకీయ చరిత్రను తిరగరాయటానికి ప్రజలు సిద్ధమవుతున్నారని తెలిపారు.

# 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం అవ్వండి

**పెట్టుబడులతో రాష్ట్ర పురోగతికి దోహదపడండి**

**'ఇండియన్' సిఇఒలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు**



ప్రజాపక్షం/హైదరాబాద్: 'రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆస్ట్రేలియాలోని పలు కంపెనీల 'ఇండియన్' సిఇఒలకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోవాలని కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా శనివారం సిడ్నీలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా – ఇండియా రిలేషన్స్' ఆధ్వర్యంలో నిర్వహించిన బిజినెస్ కాంక్లేవ్ లో వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో 'తెలంగాణ' ముందు వరుసలో ఉందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. తక్కువ సమయంలో పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన పాలన, సమర్థవంతమైన నాయకత్వం కారణంగా రాష్ట్రం అంతర్జాతీయ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన గమ్యస్థానంగా మారిందన్నారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి అనుకూలించే అంశాలు, పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రగతిశీల విధానాలు, ఎకో సిస్టం, సింగిల్ విండో అనుమతుల వ్యవస్థ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా 'ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్'ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకుంటున్న చొరవను వివరించారు. ఏఐ, డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్, గేమింగ్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్, డిఫెన్స్, అడ్వాన్డ్స్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఇవిల తయారీ తదితర రంగాల్లో తెలంగాణలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా – ఇండియా రిలేషన్స్' ఛైర్ పర్సన్ స్వాతి దవే, 'ఆస్ట్రేలియా – ఇండియా' బిజినెస్ కౌన్సిల్ నేషనల్ అసోసియేట్ ఛైర్మన్ ఇర్ఫాన్ మాలిక్, ఈటీపీఎల్ డైరెక్టర్ సౌరవ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మోసపోకుండా మద్దతు ధరకే అమ్మేలా చర్యలు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ప్రజాపక్షం/హైదరాబాద్ : పత్తి రైతులు దళారులు దగ్గర మోసపోకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)వద్ద మాత్రమే పత్తి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ పంట కోతలు ఊపందుకుకోవడం, మరోవైపు అకాల వర్షాల నేపథ్యంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి పత్తి కొనుగోలు, కోహెడా మార్కెట్ ప్రగతి స్థితి, కార్యాచరణ ప్రణాళిక, మార్కెటింగ్ శాఖలో కొత్తగా ఆమోదించిన పనుల స్థితి, సోయా, మక్కజొన్న కొనుగోళ్ల పురోగతి తదితర అంశాలపై సంబంధిత అధికారులలో సచివాలయంలో శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో పత్తి సేకరణలో సిసిఐ నిబంధనలలో 812 శాతం తేమ శాతం సడలించాల్సిందిగా సిసిఐ అధికారులను కోరారు. ఈఎన్ఎఎం సర్వర్‌లో ఏర్పడుతున్న సమస్య మూలంగా పలు జిల్లాల్లో రైతులు ఇబ్బంది పడ్తున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఈ ఏడాది సిసిఐ ప్రవేశపెట్టిన మ్యాపింగ్ విధానం వల్ల రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. పత్తిలో తేమ శాతం పరీక్షించే పరికరాలు అందుబాటులో ఉంచాలని, మార్కెట్ యార్డులలో సరిపడా యంత్రాలు, పరికరాలు, సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎల్1, ఎల్ 2 విధానంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే సిసిఐ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈవారం రైతు నేస్తంలో పత్తి పండించే రైతులకి పత్తి కొనుగోళ్లపై మరోసారి అవగాహన కార్యక్రమం నిర్వహించాలనితెలిపారు. ఉమ్మడి జిల్లాకు కేటాయించిన నోడల్ ఆఫీసర్స్ నిరంతరం పంటల కొనుగోళ్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇప్పటికే పిఎస్ఎస్ స్కీమ్‌లో లేని మొక్కజొన్న పంటను కేంద్రం నుండి ఎటువంటి సహకారం లేకపోయనప్పటికీ రూ.2400 కోట్ల నిధులతో మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వమే సేకరిస్తోందన్నారు. మద్దతు ధరల పథకంలో భాగంగా సోయా చిక్కుడు, పెసర కొనుగోళ్లకు కూడా కేంద్రం నుంచి అనుమతులు రాని నేపథ్యంలో మరొక్కసారి ఈ విషయాన్ని కేంద్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు గోపి, మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ భాయి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
**పురపాలక సంఘం ఆర్మూర్, జిల్లా: నిజామాబాద్.**

E1/12/MCA/2025-26, టెండర్ నోటీస్ తేది: 25-10-2025

పట్టణములో సానిటేషన్ నిర్వహణ కొరకు ఒక్క మాసానికి గాను జె.సి.బి ఏంగేజ్ చేయుటకు, (01) నుండి (36) వార్డులలో అవసరమగు ప్రదేశంలో ఆర్.సి.సి పైపులు వేయుటకు మరియు వివిధ వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టుటకు టెండర్లు కోరుచున్నాం. మిగితా వివరాల కొరకు తెలంగాణ ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ https://tender.telangana.gov.in లో లేదా పురపాలక సంఘ కార్యాలయము నందు పని వేళల్లో మున్సిపల్ ఇంజనీర్ గారిని సంప్రదించగలరు.

సం/- కమీషనర్
పురపాలక సంఘం, ఆర్మూర్.

DIPR R.O. No. : 9712-PP/CL/ADVT/1/2025-26, Date: 25-10-2025

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, ఎల్‌బినగర్ సర్కిల్-4, ఎంఆర్‌ఓ కార్యాలయం ప్రక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్. ఇ-మెయిల్: eec4.ghmc@gmail.com
GHMC

కొటేషన్ నోటీసు నెం. EE/LBNR/LBNZ/09/2025-26 కొటేషన్ నోటీసు తేది: 25.10.2025

ప్రముఖ సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనది. వీటిని 29.10.2025న మధ్యాహ్నం 3.00 గంటల సమయము లోపు ఈ దిగువ సంతకం చేసిన వారికి అందజేయాలి మరియు అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు కొటేషన్లను తెరిచిచూస్తారు. క్రింద ఇవ్వ బడిన అంశాల పూర్తి వివరణలు మరియు స్పష్టత కోసం మీరు ఎల్‌బినగర్ సర్కిల్-4, జిహెచ్‌ఎంసి కార్యాలయ పనివేళల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారిని సంప్రదించవచ్చు.

| క్ర.సం. | అంశాల వివరణ | పరిమాణం | యూనిట్ | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 4.5 మి.మీ. మందపాటి ఆకుపచ్చ రంగు బ్యాడ్మింటన్ మ్యాట్ సింథటిక్ ఫ్లోరింగ్ పని పూర్తిచేసి అందించడం. (అన్ని చార్జీలు ఇందులో కలిపి ఉంటాయి) | 1 | Sqm | |

షరతులు:
1. కొటేషన్లు 29.10.2025వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు స్వీకరింబడును మరియు వాటిని సాయంత్రం 4.00 గంటలకు O/o. జిహెచ్‌ఎంసి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, Cir-4, ఎల్‌బినగర్ సర్కిల్-4 కార్యాలయంలో తెరిచి చూస్తారు.
2. ఎటువంటి కారణం చెప్పకుండా కొటేషన్లను రద్దు చేసే హక్కు ఎల్‌బినగర్-4 కార్యాలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఉన్నది.
సంప్రదించవలసిన అధికారి చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్‌బినగర్ సర్కిల్-4, జిహెచ్‌ఎంసి, హైదరాబాద్.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్‌బినగర్ సర్కిల్-4, జిహెచ్‌ఎంసి.

DIPR R.O. No. : 9735-PP/CL/ADVT/1/2025-26, Date: 25-10-2025



# జనరల్

STATE & REGIONAL NEWS

## పాఠశాలను ఖాళీ చేయొద్దు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఒక పాఠశాల భవనాన్ని విద్యా సంవత్సరం మధ్యలో ఖాళీ చేయాలని సివిల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే ఆదేశాలను జారీ చేసింది. సివిల్ కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో విద్యార్థుల పేరెంట్స్ వినతిపత్రం ఇస్తే పాఠశాల విద్యా డైరెక్టర్ పట్టించుకోలేదని, ఈ వ్యవహారాన్ని పరిష్కరించడంలో డైరెక్టర్ విఫలమయ్యారని తప్పుపట్టింది. ఈ నెల 7న సిటీ సివిల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను నిలిపివేస్తూ జస్టిస్ ఎస్.నంద మధ్యంతర స్టే ఆదేశాలను వెలువరించారు. నవంబర్ 11 వరకు స్టే ఉత్తర్వులు అమల్లో ఉంటాయన్నారు. సిటీ సివిల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ముషీరాబాద్ రేడియంట్ హైస్కూల్ విద్యార్థిని షరీబా తస్నీమ్ సహా పలువురు పేరెంట్స్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను వచ్చే నెల 11కి వాయిదా వేశారు. సిటీ సివిల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని, 14, 21, 21ఏ అధికరణాలకు వ్యతిరేకమని, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే చర్య అని వారి వాదన.

## ఓటు వేసేందుకు...ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డులు ఇవే

### జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నవంబర్ 11వ తేదీన జరగనున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితలో పేరుండి, ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ క్రింద చూపిన 12 ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డులలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ తెలిపారు. ఆధార్, ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాల కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ఆర్‌జిఐ) జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పిఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యుడిఐడి)లు కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా, ఈ 12 ఫొటో కార్డులో ఏ గుర్తింపు కార్డు ఉన్న ఓటు వేయవచ్చునని కర్ణన్ తెలిపారు.

# ‘ఎసిబి అవినీతి’పై డిజిపి సీరియస్

- రూ. 20 లక్షల లంచంపై ఆరా..!
- అక్రమార్కులకు భిగుస్తున్న ఉచ్చు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వరంగల్ రేంజ్‌లో ఎసిబి అధికారుల అక్రమాలపై రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతిని అరికట్టే శాఖలో అక్రమాలకు పాల్పడే వారిపై త్వరిత గతిన విచారించి నివేదిక సమర్పించాలని ఎసిబి, ఇంటెలిజెన్స్ అధికారులకు ఆదేశాలిచ్చారు. రూ.20 లక్షల లంచం అంశంపై నిగ్గుతేల్చేందుకు అటు ఎసిబి ఉన్నతాధికారులు, ఇటు ఇంటెలిజెన్స్ అధికారులు శనివారం విచారణ వేగవంతం చేశారు. ఇందులో భాగంగా వరంగల్ ఎసిబి డిఎస్‌పి వేధింపులపై ఎసిబి చారు సిన్హాకు ఫిర్యాదు చేసిన బాధితుల నుంచి ఇంటెలిజెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో వివరాలు సేకరించారు. ముఖ్యంగా రూ. 20 లక్షల లంచం మొత్తాలు ఎవరి నుంచి ఎవరికి చేరాయి, ఈ అవినీతికి ఎవరు కొమ్ము కాస్తున్నారన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా ఆదాయానికి మించి ఆస్తుల కేసులో నిందితుడు మాజీ ఎంఆర్‌ఓను దాదాపు 2 గంటల పాటు విచారించారు. ఈ కేసు ఎలా నమోదైంది, కేసు దర్యాప్తులో ఎసిబి అధికారులు ఎవరెవరిని విచారించారన్న విషయాలపై ఆరా తీశారు. వరంగల్ ఎసిబి డిఎస్‌పి లంచాల భాగోతంపై ఎసిబి డిజి చారుసిన్హా ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఎసిబి కేంద్ర కార్యాలయానికి చెందిన ఉన్నతాధికారులు ఈ కేసులో బాధితులను ప్రశ్నించారు. మాజీ ఎంఆర్‌ఓకు సంబంధించిన కేసులో మొత్తం ఎంత మందిని వరంగల్ ఎసిబి డిఎస్‌పి సాంబయ్య విచారించారు, అందులో ఎవరెవరికి నోటీసులు ఇచ్చారన్న సమాచారం సేకరించారు. అలాగే బినామీల నుంచి కోటిన్నర రూపాయలు లంచం ఎవరి ద్వారా అడిగారు, అందులో రూ. 20 లక్షలు ఎవరి చేతుల మీదుగా అక్రమార్కులకు చేరిందన్న కోణంలోనూ దర్యాప్తు సాగించారు. అదేవిధంగా ఈ కేసులో మొత్తం ఎంత లంచం డిమాండ్ చేశారు, ఆయా మొత్తాలలో ఎవరి వాట ఎంత? అన్న విషయాలపైనా దృష్టి కేంద్రీకరించారు. నేపథ్యంలో బాధితులను మూడు పర్యాయాలు విచారించి ఈకేసులో బాధితుల వద్ద ఉన్న ఆధారాలను స్వాధీన పర్చుకున్నారు. ఈ కేసులో రూ. 20 లక్షల లంచం మొత్తాలు అవినీతి అధికారికి ఇచ్చిన తరువాత జరిగిన రెండు ఆడియో రికార్డులను ఏసీబీ ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. అలాగే లంచానికి సంబంధించిన భారీ మొత్తాలను ఇచ్చే ముందు హైదరాబాద్‌కు చెందిన డీఎస్‌పీ మరో ముగ్గురు కలిసి పిస్తా హౌస్‌లో భోజనం చేసిన సమయంలో సీసీ ఫుటేజీ, కాల్‌డేటా ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేయనున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 11 రాత్రి వరంగల్ లోని పిస్తా హౌస్‌లో హైదరాబాద్‌కు చెందిన డీఎస్‌పీ, మరో ముగ్గురు వ్యక్తులు కలిసి భోజనం చేసిన బిల్లును స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నగదు చేతులు మారిన ప్రాంతంలో ఎవరెవరి ఫోన్లు ఉన్నాయని గుర్తించేందుకు ఎసిబి ఉన్నతాధికారులు సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు సాగిస్తున్నారు.

### భిగుస్తున్న ఉచ్చు ..

వరంగల్ మాజీ ఎంఆర్‌ఓ కేసులో బినామీల పేరిట ఎసిబి అధికారులు విచారించిన వైనంపై ఆ శాఖ ఉన్నతాధికారులు మరోసారి విచారణ చేపట్టనున్నారు. ఈ కేసులో కొందరిని బినామీల పేరిట బెదిరింపులు, వేధింపులకు పాల్పడినట్లు ఎసిబి ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. అసలు రూ.కోటిన్నర లంచం మొత్తాలలో ఎవరి వాటా ఎంత, తొలివిడత రూ. 20 లక్షలలో ఎవరెవరు ఎంత ముట్టాయన్న విషయాలపై ప్రత్యేక దర్యాప్తు సాగిస్తున్నారు. ఈ కేసు విచారణను ఎసిబి ఉన్నతాధికారులు అత్యంత రహస్యంగా చేపడుతున్నట్లు తెలియవచ్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులంతా ఒకే బ్యాచ్ కావడంతో ఆ బ్యాచ్ అధికారులలోనూ ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలి

### బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ నగరం కోసం గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్య క్రమాలను ప్రజలకు గుర్తు చేయాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు సూచించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో కెటిఆర్ శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలోని ప్రతి గల్లీలో రహదారుల నిర్వహణ నుంచి మొదలుకొని ఎస్ఆర్‌డిపి ద్వారా చేపట్టిన అద్భుతమైన ఫ్లై ఓవర్లు, 20వేల లీటర్ల ఉచిత తాగు నీటి పథకం, ఆటంకాలు లేకుండా నీటి సరఫరా, అద్భుతమైన పారిశుధ్య నిర్వహణ, ప్రతి ఒక్కరికి అందిన అభివృద్ధి సంక్షేమ ఫలాల వరకు అన్నింటిని ప్రజలకు వివరించాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ గెలిస్తే, రాబోయే జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## సమగ్ర ఓటర్ల జాబితా సిద్ధం చేయడం లక్ష్యం

### తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ప్రత్యే క విస్తృత ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సన్నాహాల ను ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు (డిఈఓ)లు, నియోజకవర్గ ఎన్నికల నమోదు అ ధికారులు (ఈఆర్‌ఓ)లతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఈఓ సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక విస్తృత సవరణలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలు నిర్ణీత గడువు లో పూర్తిచేయాలని, ముఖ్యంగా ఖ్యంగా వ్యాయామం వంటి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్ వారీగా పురోగతిని సమీక్షిస్తూ, ఖచ్చితమైన లోపరహిత ఓటర్ల జాబితా తయారీపై దృష్టి సారించాలని సూచించారు. తదుపరి సమీక్షా సమావేశం వచ్చేనెల 1 వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్వహిస్తామన్నారు. అప్పటికి అన్ని పనులు పూర్తవ్వాలని ఆయన కలెక్టర్ల ను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేశ్ కుమార్, ఉప ముఖ్య ఎన్నికల అధికారి హరి సింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవల సుధర్శన్ రెడ్డి ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల జాతీయ సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమావేశంలో ఎన్నికల జాబితా నిర్వహణలో సాం కేతికత వినియోగం, పారదర్శకత పెంపు, ఓటర్ల సేవల మెరుగుదల, ఉత్తమ పద్ధతుల అమలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా, తప్పులేని, సమగ్ర ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని సిఈఓ సుదర్శన్ రెడ్డి అన్నారు.



## ఎఐసిసి ప్రధాన కార్యదర్శితో సిఎం, కాంగ్రెస్ నేతల సమావేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని డిసిసి(జిల్లా కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షుల నియమాకం విషయమై న్యూఢిల్లీలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎఐసిసి ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ శనివారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, సంఘటన్ సృజన్ అభియాన్ పురోగతి, జిల్లా స్థాయి నాయకత్వ మార్పులపై చర్చించినట్టు తెలిసింది.
రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార శైలి, పార్టీ పరిస్థితితి, ప్రభుత్వ పనితీరు, తాజా రాజకీయ పరిణామాలు తదితర అంశాలపైన చర్చించినట్టు తెలిసింది.

## చేనేత కళా వైభవానికి వేదికగా హైదరాబాద్ శారీ ఫెస్టివల్

### ప్రదర్శన ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** చేనేత చీరలను ప్రోత్సహించడం, కళాకారులకు మార్కెట్ అవకాశాలు కల్పించడం, ఫ్యాషన్‌పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమని చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అమీర్‌పేట్‌లోని కమ్మ సంఘం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రంగు రంగుల చేనేత చీరలతో ఏర్పాటు చేసిన అద్భుత కళాత్మక వస్త్ర ప్రదర్శనను శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ట్రస్ట్ బోర్డు సభ్యులు జీ భాను ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. నేషనల్ డిజైన్ సెంటర్, డెవలప్‌మెంట్ కమిషనర్ (హ్యాండ్‌లూమ్స్), టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ సహాకారంతో నిర్వహిస్తున్న ఈ చేనేత వస్త్ర ప్రదర్శన ఈ నెల 30వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది.ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 62 మంది చేనేత కళాకారులు, 13 మంది హ్యాండీక్రాఫ్ట్ కళాకారులు తమ కళాత్మకతను ప్రదర్శిస్తున్నారు. దేశ నలుమూలల నుంచి తెచ్చిన సంప్రదాయ చీరల కలెక్షన్ ఆకట్టుకుంటోంది. ఇది దేశంలోని ప్రాంతీయ చేనేత సం ప్రదాయ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది.ఉత్తరప్రదేశ్ నుంచి బెనారస్ చీరలు, ఆంధ్రప్రదేశ్ నుంచి కాటన్ బుట్టా, కలంకారీ చీరలు, ఛత్తీస్‌గఢ్ నుంచి కోసా చీరలు, గుజరాత్ నుంచి పటోలా చీరలు, బిహార్ నుంచి భగల్పూర్ సిల్క్ చీరలు, తెలంగాణ నుంచి హ్యాండ్‌లూమ్ సిల్క్ చీ లు, ఒడిశా నుంచి ఇకాట్ చీరలు, మధ్యప్రదేశ్ నుంచి చందేరీ చీరలు, మహారాష్ట్ర నుంచి పైథాణీ చీరలు, ఝార్ఖండ్ నుంచి తుస్సర్ సిల్క్ చీరలు, రా జస్థాన్ నుంచి కోటా డోరియా చీరలు, తెలంగాణ నుంచి పోచంపల్లి ఇక్కత్ కాటన్, సిల్క్ చీరలు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. ప్రతి చీర భారతీయ చేనేత వారసత్వంలోని కళాత్మకత, సంప్రదాయం, సాంస్కృతిక సంపదను ప్రతిబింభించనుంది.

## అధికారులు సమర్ధవంతంగా పనిచేస్తేనే కిందిస్థాయి సిబ్బంది నైపుణ్యంగా పనిచేస్తారు

### సిఐడి అధికారుల సమీక్షలో డిజిపి శివధర్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిఐడిలోని వివిధ విభాగాల అధికారులు నేరాలను విశ్లేషించి సమర్థంగా పనిచేస్తే కిందిస్థాయి సిబ్బంది కూడా మరింత నైపుణ్యంగా పనిచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ డిపార్ట్మెంట్ (సిఐడి) విభాగపు పనితీరును రాష్ట్ర డిజిపి బి .శివధర్ రెడ్డి శనివారం తన కార్యాలయంలో సమీక్షించారు. సిఐడి అడిషనల్ డిజిపి చారుసిన్హా , డిఐజి నారాయణ నాయక్, సిఐడి విభాగపు ఎస్‌పిలు, సంబంధిత అధికారులు డిజిపి సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. సిఐడి విభాగంలో ఉన్న ఎస్‌సిఆర్‌బి, పిసిఆర్, సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, సిసిటిఎన్ఎస్, విమెన్ సేఫ్టీవింగ్ ల పనితీరును సమీక్షించడంతోపాటు గత ఐదు సంవత్సరాల నేరాల వివరాలను పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జరుగుతున్న నేరాలు, స్థానికంగా ఉన్న పరిస్థితుల గురించి అధికారులతో చర్చించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో జరుగుతున్న నేరాలను, వాటికి గల కారణాలను విశ్లేషించాలని డిజిపి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఎక్కువగా జరుగుతున్న నేరాలను, ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న సంఘటనలపై సిఐడి దృష్టిసారించి వాటిని అరిక్టందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిజిపి సూచించారు. రానున్న సంవత్సరంలో సిఐడి దృష్టి పెట్టె నేరాన్ని ఆ సంవత్సరపు ప్రధాన లక్ష్యంగా పరిగణించాలని, దానిని నియంత్రించడంతో పాటు ఇతర నేరాలను అరికట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నేరాలను రికార్డు చేసే సందర్భంలో వాటిని క్షుణ్ణంగా విశ్లేషించాలని, హత్యలు, ఆత్మహత్యలు, దొంగతనాలు, దాడులు, మోసాలు, వంటి నేరాలలో అవి ఏ రకమైనవో రికార్డు చేయడం ద్వారా నియంత్రించే మార్గాలను అన్వేషించవచ్చన్నారు. దొంగతనాలకు పాల్పడే గ్యాంగ్ ల వివరాలను సేకరించాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్ల తప్పిదం ఏమైనా ఉం కారణాలు తెలుసుకోవాలని, పోలీసు డ్రైవర్ల విషయంలో కంటి చూపు కారణంగా ప్రమాదాలు జరిగితే వారికి కంటి పరీక్షలు చేసే విధంగా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని డిజిపి సూచించారు. సిఐడి ఎస్‌పిలు విశ్వజిత్ కంపాటి, సంగ్రామ్ సింగ్ జి.పాటిల్, మద్దిపాటి శ్రీనివాస్, వెంకట లక్ష్మి, రామిరెడ్డి,శ్రీనివాస్ తదితరులు సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## ఉద్యమకారులకు చేయాల్సినంత న్యాయం చేయలేదు : కవిత

### 1200 మంది అమర వీరుల్లో కేవలం 580 మందికే న్యాయం..



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ‘‘తెలంగాణ అమరవీరులకు, వారి కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు చేతులెత్తి నమస్కరిస్తూ క్షమాపణ కోరుతున్నా..మీ కోసం ఆనాడు(బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో) కొట్లాడాను కానీ, ఇంకా గట్టిగా కొట్లాడాల్సింది..సాధించుకునేంత వరకు మీ కోసం కొట్లాడేదుంటే.’’అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది అమరులయ్యారని అసెంబ్లీ వేదికపైన చెప్పినప్పటికీ, కేవలం 580 మంది కుటుంబాలకు మాత్రమే రూ.10లక్షలు, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇచ్చామని, మిగతావారికి న్యాయం చేయలేకపోయామని, వేలాది మంది ఉద్యమకారులకు న్యాయం జరగాల్సినంతగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ‘తెలంగాణ జాగృతిజనం బాట’ కార్యక్రమంలో భాగంగా తొలుత హైదరాబాద్,గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద కవిత శనివారం నివాళ్లు అర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఏ ఆశయాల కోసం తెలంగాణ అమరవీరులు ప్రాణత్యాగం చేశారో, ఆ ఆశయాలు నెరవేరలేదన్నారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో తాను మంత్రిగా లేకపోయినప్పటికీ ఒక ఎంపిగా, ఎంఎల్‌సిగా చాలా సందర్భాలలో అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని,ఇంకో రూపంలోనైనా వారికి డబ్బులు ఇవ్వాలని తాను అనేక అంతర్గత వేదికలపైన చెప్పినట్టు కవిత వివరించారు. తెలంగాణ అమరవీరుల కుటుంబానికి కోటీ రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారికి పెన్షన్ వచ్చేలా పోరాటం చేస్తామన్నారు. ఉద్యమకారుల పోరాటం కారణంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అందరూ బాగుండాలనే తెలంగాణను తెచ్చుకున్నామని గుర్తు చేశారు. మహిళలు, రైతులు, యువకులు, నిరుద్యోగులు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకూ మేలు జరగాలని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ అన్ని వర్గాలకు న్యాయం జరిగిందా? అంటే జరగలేదనే చాలా మంది చెబుతున్నారని కవిత అన్నారు. సామాజిక తెలంగాణ రావాలని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, సమాన గౌరవం, ప్రతినిధ్యం రావాలని ఆకాంక్షించారు. ఆ దిశగా తమ పోరాటం ఉంటుందన్నారు. ఏ ఆశయాల కోసం అమరులయ్యారో వాటిని ఎంత వరకు సాధించుకున్నామో ఆలోచించుకోవాలని సూచించారు.

## వచ్చేవారమే దేశవ్యాప్తంగా ‘సర్’ ప్రారంభం!

### మొదటిదశలో 10–15 రాష్ట్రాలు


### స్థానిక ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ప్రక్షాళన లేదు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ముమ్మర ప్రత్యేక సమీక్ష (సర్)ను కేంద్ర ఎన్నికల సంఘం వచ్చేవారంలో ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. పుట్టిన తేదీలను తనిఖీ చేయడం ద్వారా విదేశీ, అక్రమ వలస ప్రజల పేర్లు ఈ జాబితాలనుండి తొలగించడం ఈ ‘సర్’ ప్రధాన ఉద్దేశం. ఈ దశవారీ ముమ్మర సమీక్ష మొదటి దశలో బహుశా 10 లేదా 15 రాష్ట్రాలు ఉంటాయి. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ఈ ప్రత్యేక ముమ్మర సమీక్షా కార్యక్రమాన్ని ప్రథమ ప్రాధాన్యత ఇస్తారు. అసోం, తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలు కూడా 2026లో ఎన్నికలు జరిగే రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో ముఖ్యంగా ఓటర్ల జాబితాల ప్రక్షాళన కార్యక్రమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. మొదటి దశ ప్రక్రియ తేదీని వచ్చేవారం 29,30 తేదీల్లో ప్రకటించి ప్రారంభించే అవకాశాలున్నాయని ఎన్నికల సంఘం అధికారులు శనివారం తెలిపారు. ఐతే స్థానిక ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ఓటర్ల జాబితాల ప్రక్షాళన కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం చేపట్టబోదని కూడా అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల అధికారులు, యంత్రాంగం మొత్తం ఓటర్ల జాబితాల ముమ్మర ప్రతేట్యక సమీక్ష కార్యక్రమంలో నిమగ్నమై ఉంటుందిగనుక స్థానిక ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ‘సర్’ను చేపట్టరు. స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత తదుపరి దశల్లో ఈ ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపడతారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రక్షాళన కార్యక్రమం ఇప్పటికే పూర్తయింది. దాదాపు 7.42 కోట్లమంది ఓటర్ల పేర్లతో కూడిన జాబితాలను ఖరారు చేశారు. ఆ పేర్ల జాబితాను సెప్టెంబరు 30వ తేదీన ప్రకటించారు. మరో పది రోజుల్లో (నవంబరు 6) బిహార్‌లో మొదటి దశ పోలింగ్, నవంబరు 11న రెండో దశ పోలింగ్ ప్రక్రియ జరుగుతాయి. ఓట్ల లెక్కింపు కార్యక్రమం నవంబరు 14న జరుగుతుంది. ఎన్నికల సంఘం ఇప్పటికే బిహార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులతో రెండు విడతలుగా సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాల్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ముమ్మర సమీక్ష (తనిఖీ)ను పరిశీలించి వాటిని ధృవీకరించుకున్నారు. అనేకమంది సిఇఓలు పాత ‘సర్’ జాబితాలను వెబ్‌సైట్లలో ఉంచిన తర్వాత ఈ ఓటర్ల జాబితాలను ప్రచురించారు. ఢిల్లీ సిఇఓ వెబ్‌సైటులో 2008లో చేసిన ప్రత్యేక ముమ్మర సమీక్ష తనిఖీ జాబితా ఉంది. ఉత్తరాఖండ్‌లో 2006 లో చేసిన ప్రత్యేక ముమ్మర తనిఖీ సమీక్ష జాబితా ఉంది. ఈ జాబితాలు ప్రస్తుతం సరిపోల్చి చూసుకోవడానికి అందుబాటులో ఉన్నాయి. బిహార్‌లో 2003 నాటి జాబితాను ప్రస్తుత ముమ్మర సమీక్షకు ఉపయోగించుకుంది. చాలా రాష్ట్రాలలో గతంలో అంటే 2002, 2004 నాటి ప్రత్యేక ముమ్మర సమీక్ష తనిఖీల జాబితాలున్నాయి. చాలా రాష్ట్రాలు ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలతో వాటిని తనిఖీ చేసే కార్యక్రమాన్ని పూర్తిచేశాయి. పుట్టిన తేదీలను తనిఖీ చేయడం ద్వారా విదేశీ, అక్రమ వలస ప్రజల పేర్లు ఈ జాబితాలనుండి తొలగించడం ఈ ‘సర్’ ప్రధాన ఉద్దేశం. ఎన్నికల అధికారుల ప్రక్షాళన కార్యక్రమంలో ఈ విషయాన్ని కనుగొన్నారు. సుష్మా సంజయ్ గుప్తా అనే మహిళ పేరు నల్లసోపర 132వ అసెంబ్లీ నియోజకవర్గంలో పరిశీలన సందర్భంగా అధికారులకు ఆరుసార్లు కనిపించింది. పాల్‌ఘర్ జిల్లా ఎన్నికల అధికారి శనివారం ఈ విషయం చెప్పారు. మొదటిసారి ఆమె దాఖలు చేసుకున్నప్పుడు ఖరారు చేయకపోవడంవల్ల అనేకసార్లు అమె తన పేరు దాఖలు చేసుకుంది. గత ఏడాది జనవరిలో ఆన్‌లైన్‌లో ఫారం సిక్స్ ద్వారా విజ్ఞప్తి చేసింది. వెంటనే గుర్తింపు కార్డు వస్తుందని ఆమె భావించింది. కానీ రాలేదు. దాంతో ఆమె మరోసారి దాఖలు చేసంది. ఇలా ఆరుసార్లు జరిగింది.

## ‘27న ‘మద్యం షాపుల డ్రా’

### ఏర్పాట్లు సిద్ధం చేసిన ఎక్సైజ్ అధికారులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మద్యం షాపుల డ్రాకు హైకోర్టు అనుమతిచ్చిన నేపథ్యంలో మద్యం షాపుల డ్రాకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ నెల 27న మద్యం షాపులకు డ్రా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు.డ్రాకు సంబంధించిన ప్రక్రియను ఏర్పాటు చేయాలని అధికారులకు ప్రొహిబిషన్,ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ అదేశించారు. రాష్ట్రంలోని 2620 మద్యం షాపులకు గాను 95,137 దరఖాస్తులు అందాయి. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా (లాటరీ) పద్ధతిలో మద్యం షాపుల లైసన్స్‌ల ఎంపిక జరుగుతుంది. జిల్లాల వారిగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు మద్యం షాపులకు దరఖాస్తుదారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా డ్రా ప్రక్రియకొనసాగుతుంది.అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు , కోమురమ్ భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేట్ లో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగిరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహబూబాబాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.



# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## లాలూ, రబ్రీ ప్రభుత్వం వస్తే మళ్లీ ఆటవిక పాలనే : అమిత్ షా

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీనియర్ బీజేపీ నాయకుడు, కేంద్రహోంమంత్రి అమిత్ షా తన మాటల జోరును పెంచారు. శనివారం ఖగారియాలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన షా.. ప్రతిపక్ష కూటమిపై దుమ్మెత్తిపోశారు. ప్రతిపక్ష మహాఘట్బంధన్‌కు ఓటువేస్తే ఆటవిక పాలనను కొనితెచ్చుకున్నట్లేనని ఓటర్లను షా హెచ్చరించారు.ఎన్డీయే సర్కారు బీజేపీని అభివద్ధిపథంలో నడిపించిందని అమిత్ షా అన్నారు. మళ్లీ అధికార కూటమినే గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఆటవిక పాలన కావాలో, అభివద్ధి పాలన కావాలో మీరే తేల్చుకోవాలన్నారు.లాలూ, రబ్రీదేవీల సర్కారు వచ్చిందంటే.. దాంతోపాటు జంగిల్‌రాజ్ కూడా వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్డీయేని గెలిపిస్తే అభివద్ధి చెందిన బీహార్‌ను చూస్తారని చెప్పారు.ఎన్డీయే కూటమి ఐదుగురు పాండవులతోకూడినకూటమిఅని,ఈకూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో అన్నీ విజయాలేనని షా అన్నారు. ఈ మహాఘట్బంధన్, లఠ్బంధన్‌లు రికార్డు స్థాయిలో అవినీతికి పాల్పడ్డాయని ఆరోపించారు. 'వాళ్లు బీహార్‌ను అభివద్ధి చేస్తారా..?' అని ప్రశ్నించారు.

### అదానీ గ్రూప్స్ సెక్యూరిటీలలో భారీ పెట్టుబడులు పెట్టిన ఎల్ఐసిపై...

# పార్లమెంట్ పిఏసి దర్యాప్తు చేయాలి

### కాంగ్రెస్ డిమాండ్

### 'వాషింగ్టన్ పోస్ట్' నివేదిక వెల్లడి నేపథ్యంలో స్పందించిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** అదానీ గ్రూప్స్‌కు అనుకూలంగా వ్యవహరించి పెట్టుబడులు పెట్టిన తీరుపై కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. మార్కెట్లు పతనమైన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసి) అదానీ గ్రూప్స్ సెక్యూరిటీలలో భారీ పెట్టుబడులు పెట్టిందని 'వాషింగ్టన్ పోస్ట్' తాజా నివేదిక వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఎల్ఐసి సెక్యూరిటీ మార్కెట్లలో నష్టపోయిన తర్వాత ఆ సంస్థపై పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ దర్యాప్తు చేయాలని శనివారం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ ఆరోపణలను ఎల్ఐసి ఖండించింది. కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు 'తప్పుడువి, నిరాధారమైనవి, సత్యదూరమైనవి' అని తిరస్కరించింది. అదానీ గ్రూప్‌కు ప్రయోజనం చేకూర్చేందుకు ఎల్ఐసి 30 కోట్ల మంది పాలసీదారుల పొదుపును క్రమపద్ధతిలో 'దుర్వినియోగం చేశారు' అని కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి ఇన్‌చార్జి కమ్యూనికేషన్స్ జైరాం రమేష్ ఆరోపించారు. మోదానీ జాయింట్ వెంచర్ వ్యవస్థ ఎల్ఐసి దాని 30 కోట్లమంది పాలసీదారులను ఎలా దుర్వినియోగం చేసిందనే విషయమై మీడియాలో కలవరపెట్టే వార్తా కథనాలు వచ్చాయని జైరాం రమేష్ శనివారం ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 2025 మేలో అదానీ గ్రూప్ కంపెనీలకు చెందిన ఎల్ఐసి నిధుల నుండి దాదాపు రూ.33,000 కోట్లు పెట్టుబడులు పెట్టడానికి భారత అధికారులు ఒక ప్రతిపాదనను రూపొందించినట్లు అంతర్గత పత్రాలను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ నివేదిక వెల్లడించిన అనంతరం ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపణల దాడికి దిగింది.అదానీ గ్రూప్ కంపెనీల మధ్య నిధుల బదిలీ నిబంధనలు ఉల్లంఘన కాదని పేర్కొంటూ, మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన తారుమారు ఆరోపణలను తొలగించింది. సుప్రీంకోర్టు జోక్యం తర్వాత సెబీ దర్యాప్తు ప్రారంభించబడింది. జైరాం రమేష్ తన ఎక్స్ పోస్ట్‌లో ఎల్ఐసి తన పెట్టుబడి నర్ణాయలు బాహ్యాకారకాలచే ప్రభావితం అయ్యాయని వాష్టింగ్టన్ పోస్ట్ చేసిన ఆరోపణ 'తప్పుడుది, నిరాధారమైనది, సత్యదూరమైనది' అని పేర్కొంది.

### కాంగ్రెస్ ఆరోపణలపై స్పందించని అదానీ గ్రూప్, కేంద్రం

అదానీ గ్రూప్‌లో విశ్వాసాన్ని కలిగించడం, ఇతరుల పెట్టుబడిదారుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం అనేవి 'నివేదించబడిన లక్ష్యాలు' అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ అధికారులు ఎవరి ఒత్తిడితో తమ పని తీవ్రమైన నేరారోపణల కారణంగా నిధుల ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఒక ప్రైవేట్ కంపెనీకి బెయిల్ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు?. ఇది మొబైల్ ఫోన్ బ్యాంకింగ్ యొక్క టెక్స్ట్ బుక్ కేసు కాదా? అనే 'ఈ ప్రశ్న తలెత్తుతుంది' అని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరాం రమేష్ అన్నారు.

### ఆరోపణలపై ఎల్ఐసి ప్రతిస్పందన

కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలపై ఎల్ఐసి శనివారం ప్రతిస్పందించింది. అదానీ గ్రూప్ కంపెనీలలో తన పెట్టుబడులు స్వతంత్రంగా, బోర్డు ఆమోదించిన విధానానికి అనుగుణంగా వివరణాత్మకమైన జాగ్రత్తల ప్రకారం జరిగాయని తెలిపింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల విభాగం లేదా మరే ఇతర సంస్థకు అటువంటి (పెట్టుబడి నిర్ణయాలలో) ఎటువంటి పాత్ర లేదు అని ఎల్ ఐసి తన 'ఎక్స్'లో చేసిన ఒక ప్రకటనలో తెలియజేసింది. భారతదేశంలోని అతిపెద్ద బీమా సంస్థ కొన్ని సంవత్సరాలుగా ప్రాథమిక అంశాలు వివరణాత్మక శ్రద్ధ ఆధారంగా కంపెనీలలో పెట్టుబడి నిర్ణయాలు తీసుకుంది. భారతదేశంలోని టాప్ 500 కంపెలలో దాని పెట్టుబడి విలువ 2014 నుండి 10 రెట్లు పెరిగింది. బలమైన విధినిర్వహణను ప్రతిబింబిస్తూ రూ.1.56 లక్షల కోట్ల నుండి రూ.15.6లక్షల కోట్లకు పెరిగింది. బోర్డు ఆమోదించిన పాలసీల ప్రకారం వివరణాత్మకమైన శ్రద్ధ తర్వాత పెట్టుబడి నిర్ణయాలను ఎల్ఐసి స్వతంత్రంగా తీసుకుంటుందని ఎల్ఐసి తెలిపింది. ఎల్ఐసి తన పెట్టుబడి నిర్ణయాలలో ఆర్థిక సేవల విభాగం లేదా ఏదైన సంస్థకు ఎలువంటి పాత్ర లేదని స్పష్టం చేసింది. ఎల్ఐసి బాగా స్థిరపడిన నిర్ణయం తీసుకునే ప్రక్రియను పక్షపాతంతో, భారతదేశంలో ఎల్ఐసి ఖ్యాతిని, బలమైన ఆర్థిక రంగ పునాదులను దెబ్బతీసే ఉద్దేశ్యంతో ప్రకటనలను కలిగి ఉన్నారని ఎల్ఐసి పేర్కొంది. ఈ బీమా సంస్థ ఒక చిన్న ప్రయోజన నిధి కాదని తెలిపింది. రూ.41లక్షల కోట్లకు పైగా (యుఎస్‌డి కంటే ఎక్కువ)ఆస్తులను కలిగి ఉన్న భారత సంస్థాగత పెట్టుబడిదారు. ఇది దాదాపు ప్రతీ ప్రధాన వ్యాపార సమూహం, రంగంలో విస్తరించి ఉన్న 351 పబ్లిక్‌గా జాబితా చేయబడిన స్టాక్‌లలో (2025నాటికి) పెట్టుబడి పెడుతుందని వివరించింది. అదానీ స్టాక్‌లలో ఎల్ఐసి 4శాతం (రూ.60,000కోట్లు) వాటాను కలిగి ఉందని తెలిపింది. ఈక్విటీ వైపు అదానీ ఎల్ఐసియొక్క అతిపెద్ద హోల్డింగ్‌రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కాదని, ఐటిసి, టాటా గ్రూప్ అని వెల్లడించింది.

# మా ప్రకటనతో బిజెపి భయపడుతున్నది

### డిప్యూటీ సిఎంగా ఇబిసి అభ్యర్థిని ఎంపిక చేయడంపై తేజస్వీ యాదవ్



**పాట్నా:** అత్యంత వెనుకబడిన (ఇబిసి) వర్గాలకు చెందిన వ్యక్తిని డిప్యూటీ సిఎంగా 'ఇండియా' కూటమి ప్రకటించడంతో బిజెపి భయపడుతున్నదని బిహార్ ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్ వ్యాఖ్యానించారు. పాట్నాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా అనేక మంది బిజెపి నేతలు మైనారిటీలను అక్రమణదారులుగా పేర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇండియా' కూటమి డిప్యూటీ సిఎం అభ్యర్థిగా ముస్లిం నేతను ఎందుకు ప్రకటించలేదని తమను అడుగుతున్నారని, దీనిని బట్టి వెనుకబడిన వర్గాల పట్ల బిజెపికి ఎంత ద్వేషం ఉన్నదనే విషయం బయటపడుతున్నదని తేజస్వీ అన్నారు. ముఖేశ్ సాహ్నిని ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడాన్ని బిజెపి నేతలు పదేపదే ప్రశ్నిస్తున్నారని, ఇబిసి పట్ల వారికి సానుకూల అభిప్రాయం లేదని విమర్శించారు. ఒక ఇసిబి నేతను ఉపముఖ్యమంత్రిగా ప్రకటిస్తే ఎందుకు అసహానానికి గురవతున్నారంటూ అమిత్ షాను ప్రశ్నించారు. బిజెపి నేతలు పదే పదే మైనారిటీలను ద్వేషిస్తున్నారని, అంతటితో ఆగకుండా, పాకిస్థాన్‌కు తిరిగి పంపిస్తామంటూ బెదిరిస్తున్నారని తేజస్వీ అన్నారు. మరోవైపు మైనారిటీలకు డిప్యూటీ సిఎం అవకాశం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. అన్ని మతాలు, వర్గాలకు ఈ దేశంలో నివసించే అధికారం ఉందని, దానిని కాదనే హక్కు బిజెపికి లేదని అన్నారు. గుజరాత్‌కు చేసిన దానిలో బిహార్‌కు ఒక శాతం కూడా పనులు చేయలేదని తేజస్వీ ఆరోపించారు. బిహార్ ప్రజలు అమాయకులు కాదని, వారు ప్రతీ విషయాన్ని అర్థం చేసుకుంటారని తెలిపారు. కాగా 'ఇండియా' కూటమి బిహార్ ఉపముఖ్యమంత్రి అభ్యర్థిగా ఇబిసికి చెందిన వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) వ్యవస్థాపకుడు ముఖేశ్ సాహ్నీ పేరును ప్రకటించింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వీ యాదవ్ పేరును వెల్లడించిన విషయం తెలిసిందే. మహాఘట్‌బంధన్ అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోనే బిహార్‌లో ప్రతి కుంటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చట్టాన్ని తీసుకువస్తామని తేజస్వీ ప్రకటించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మాత్రమే కాదని, బిహార్‌ను నిర్మించేందుకు తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆయన చెప్పారు. ఖగారియా జిల్లాలోని గోగ్రిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తేజస్వీ యాదవ్ బిహార్‌ను నంబర్‌వన్‌గా మారుస్తానని చెప్పారు. ఇందుకోసం రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, సరైన ఆరోగ్య సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# బిహార్ రైళ్ళల్లో ప్రయాణం నరకప్రాయం



**న్యూఢిల్లీ:** బిహార్‌లోని రైళ్ళల్లో ప్రయాణం నరకప్రాయంగా మారిందని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు, లోక్‌సభలోప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ విమర్శించారు. బీహార్‌లో డబుల్ ఇం జన్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రలో ఉపాధి కొరవడినందువల్లే ప్రయాణాలు పెరిగి, రైళ్ళ న్నీ 200 శాతం ఓవర్‌లోడుతో వెళుతున్నాయ ని, టిక్కెట్లు తీసుకోవడం అసాధ్యంగా మారిందని ఎన్‌డిఎ మోసపూరిత విధానాలకు బీహార్‌లో నిస్సహాయ రైలు ప్రయాణికులే ఒక నిదర్శనమన్నారు. ముఖ్యంగా పండుగ సమయాల్లో బీహార్ రైళ్ళల్లో సాధారణ ప్రయాణం అసాధ్యమైపోతోందన్నారు. రైళ్ళన్నీ కిక్కిరిసి, ప్రయాణం అ మానవీయంగా మారడంతో ప్ర యాణికులు నిస్సహాయస్థితిలో ఉండిపోతున్నారన్నారు.ఎక్స్‌వేదికగాఈమేరకు శనివారం ఒక పోస్టింగ్ పెట్టడమే కాకుండా కిక్కిరిసి వెళుతున్న రైలు, రైల్వేస్టేషన్‌లో కిక్కిరిసిన ప్రయాణికుల వీడియోను ఆయన షేర్ చేశారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక రైలుకు జెండా ఊపుతున్న దృశ్యాన్ని కూడా షేర్ చేశారు. ''ఇది పండుగుల నెల, దీపావళి, భాయ్ దూజ్,ఛాత్‌వంటి ఎన్నో పండుగలు ఈ నెలలో ఉన్నాయి. బీహార్‌లో ఈ పర్వదినాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది, పండుగ అంటే ప్రజల విశ్వాసం మాత్రమే కాదు, సంపాదించిన సొమ్మును ఇంటికి తీసుకువెళ్ళడం కూడా, తమ సొంత ఊరు గాలి పీల్చుకుని, కుటుంబంతో గడిపి వారి ప్రేమాభిమానాలు పొందడం ద్వారా గ్రామాలలో ఆనందంగా తిరిగి మళ్ళీ వారంతా ఉత్సాహం పొందుతారు, అలాంటప్పుడు సొంత ఊరుకు వెళ్ళడానికి సౌకర్యంగా, స్వేచ్ఛగా సురక్షితంగా ప్రయాణం చేయడం వారి హక్కు, అదేమీ ప్రయాణికులుకు మేలు చేసినట్లు కాదు'' అని ఎన్‌డిఎ విధానాలపై విమర్శలు కురిపించారు.''సంపాదనకోసం వారెంతో కష్టపడుతున్నారు, పోరాటం చేస్తున్నారు, తీరా ఇంటికి వెళదామనుకునేసరికి రైళ్ళన్నీ కిక్కిరిసిపోతున్నాయి, టిక్కెట్లు తీసుకోవడం ఎంతో అసాధ్యంగా మారుతోం ది. ఇక ప్రయాణం చేయ డం అమానవీయంగా, నరకతుల్యంగా మారింది. అనేక రైళ్ళు 200 శాతం మేరకు మితిమీరినస్థాయిలో ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నీ వట్టిబూటకంగా మారాయని విమర్శించారు. ''12000 ప్రత్యేక రైళ్ళు ఎక్కడికెళ్ళాయి? అవన్నీ ఏమైపోయాయి? ఏటేటా పరిస్థితి ఎందుకు దిగజారుతోంది? బీహార్‌లో ప్రజలు ఎందుకని విషాదకరమైన పరిస్థితుల్లో ఏటేటా భారీ సంఖ్యలో తిరిగి ఇళ్ళకుచేరుకుంటున్నారు?'' అని రాహుల్ గాంధీ ప్రశ్న వర్షం కురిపించారు. ఉపాధి,మర్యాదపూర్వకమైన జీవితం బీహార్‌లో నిజంగా దొరికినట్లయితే, ప్రజలు ఇలా లక్షలమంది వేలాది కిలోమీటర్లు తిండి, పని వెతుక్కుంటూ తిరగాల్సినఅవసరంఏముంటుందని ప్రశ్నించారు. ''ఇదంతా కేవలం రైళ్ళలో ప్రయాణికులు నిస్సహాయ స్థితిలోప్రయాణంచేయడానికి మాత్రమే పరిమితం కాదు, ఎన్‌డిఎమోసపూరితవిధానాలకుఒక ప్రత్యక్షనిదర్శనం, సురక్షితమైనప్రయాణంచేయడంవారి హక్కు, అది వారికి మేలుచేసినట్లుకాదు,ఆహక్కు లభించడంలేదు'' అన్నారు.

## అందరి ఫోన్లపై నిఘా ఉంది..

### మహారాష్ట్ర మంత్రి కీలక వ్యాఖ్యలు

**మ**హారాష్ట్రలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో మహారాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి చంద్రశేఖర్ బవంకులే చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అందరి ఫోన్లు, వాట్సప్ ఖాతాలపై నిఘా ఉంచామని వ్యాఖ్యానించారు. దీనిపై పలువురు నేతలు విమర్శలు వ్యక్తం చేయడంతో మంత్రి నాలుక్కరుచుకున్నారు. తాను భాజపా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడానని.. ప్రజలను ఉద్దేశించి కాదని స్పష్టతనిచ్చారు.ఇటీవల జరిగిన ఓ భాజపా కార్యక్రమంలో మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అందరి ఫోన్లపై తాము నిఘా ఉంచామని.. ఇకనైనా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై శివసేన ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. తమ పార్టీ ప్రజల ఫోన్‌లను నిఘాలో ఉంచినట్లు పేర్కొన్న చంద్రశేఖర్‌ను అరెస్టు చేసి.. ఈ విషయంలో దర్యాప్తు చేపట్టాలని అధికారులను కోరారు. దీనిపై మంత్రి తాజాగా స్పష్టతనిచ్చారు. తాను ప్రజలందరినీ ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదని.. తమ పార్టీ కార్యకర్తల గురించి మాట్లాడానన్నారు. భాజపా బూత్ చీఫ్‌ల లక్ష వాట్సాప్ గ్రూపులు పార్టీ వార్ రూమ్‌కు అనుసంధానించి ఉంటాయని.. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఈ విషయంపై వారికి హెచ్చరికలు చేశానని తెలిపారు.పార్టీ కార్యకర్తలు చేసే పనులు, వ్యాఖ్యలు, వాట్సాప్‌లో వచ్చే ప్రతిచర్యలను తమ వార్ రూమ్ సమీక్షిస్తుందనే ఉద్దేశంతో అందరి ఫోన్లు నిఘాలో ఉంటాయని వ్యాఖ్యానించినట్లు వెల్లడించారు. వాటి ఆధారంగానే పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తుందన్నారు.

# 'పిఎంశ్రీ' ఎంఒయుపై కేరళ సంతకం...

### సిపిఐ నాయకుల నిరసన గళం

**తిరువనంతపురం :** ప్రధానమంత్రి శ్రీ పథకం ఎంఒయుపై కేరళ ప్రభుత్వం భాగస్వామ్యపక్షాలను ఒప్పించకుండానే సంతకం చేయడంపై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ ఏకపక్ష ధోరణిని వ్యతిరేకిస్తూ అధికార భాగస్వామ్యపార్టీయైన సిపిఐ నాయకులు మరికొందరి నుంచి తీవ్రస్థాయిలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం కేంద్రం యొక్క ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎం శ్రీ) పథకం ఎంఒయుపై సంతకం చేయడాన్ని ఆక్షేపిస్తూ ఆ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ నాయకులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రంలో అధికార ఎల్‌డిఎఫ్‌లో కీలక భాగస్వామియైన సిపిఐ ఇప్పటికే సిపిఐ(ఎం) పార్టీ సహా రాష్ట్ర ప్రభుత్వానికి తన అసమ్మతిని తెలియజేసింది. సిపిఐ కేంద్ర కమిటీ సభ్యుడు ప్రకాశ్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం తప్పకుండా మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఎంఒయు)ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇది ఒక రాజకీయ డిమాండ్ కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా పిఎంశ్రీ నుండి ఉపసంహరించుకోవాల్సిందేనని ఆయన అన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) అమలు చేయబడదని విద్యా శాఖ మంత్రి ప్రకటన జారీచేయడం అనేది తప్పు అన్నారు. పిఎం శ్రీలో ఎన్ఇపి అమలు చేయడం అనేది మొట్టమొదటి షరతు అని ప్రకాశ్‌బాబు చెప్పారు. కాగా సిపిఐ మంత్రి జె.చించురాణి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో పిఎం శ్రీ పథకంపై రెండు సార్లు చర్చించామని, సిపిఐ మంత్రులు వ్యతిరేకించారని జె.చించురాణి తెలిపారు. ఆ తర్వాత దీనిని ఎలా చేపట్టారో, ఆ ఒప్పందంపై ఎవరు సంతకం చేశారో మాకు తెలియదని, ఈ నెల 27న మా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తదుపరి నిర్ణయం తీసుకుంటారని ఆమె చెప్పారు.సిపిఐ మంత్రులు, నాయకులు ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం గురించి మీడియా ద్వారానే తెలుసుకున్నారని చెప్పారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనను పాఠ్యాంశాలలో చేర్చడం వల్ల పిఎం శ్రీ పథకాన్ని అమలు చేయకూడదని మేం ఇంతకుముందే చెప్పాం. మేం దానితో ఏకీభవించడం లేదు అని సిపిఐ మంత్రి జె.చించురాణి వివరించారు.

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బినోయ్ విశ్వంను కలిసి చర్చలు జరిపిన కేరళ విద్యా శాఖ మంత్రి శివన్‌కుట్టి

కేంద్రం యొక్క పిఎం శ్రీ పథకం కోసం ఎంఒయుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రెండు ఎల్‌డిఎఫ్ భాగస్వామ్య పార్టీల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి కేరళ సాధారణ విద్యా శాఖ మంత్రి వి.శివన్‌కుట్టి తిరువనంతపురంలోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బినోయ్ విశ్వంను కలిసి చర్చలు జరిపారు. మంత్రి శివన్‌కుట్టి శనివారం మధ్యాహ్నం సిపిఐ రాష్ట్ర కార్యాలయం ఎంఎన్ స్మారకానికి చేరుకుని బినోయ్ విశ్వంతో చర్చలు జరిపారు. గంటకు పైగా జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మంత్రి జి.ఆర్.అనిల్‌కుమార్ పాల్గొన్నారు. సమావేశం తర్వాత మంత్రి శివన్‌కుట్టి విలేకరులతో మాట్లాడుతూ పిఎం శ్రీ సమస్య విషయమై చర్చ ప్రధానంగా దృష్టి సారించిందన్నారు.'నేను కామ్రేడ్ విశ్వంను కలవడానికి వచ్చాను. మంత్రి జి.ఆర్.అనిల్ కూడా అక్కడ ఉన్నారు. పిఎం శ్రీ ఎంఒయుపై సంతకానికి సంబంధించిన విషయాలపై మేం చర్చించాం' అని చెప్పారు. ఈ ఒప్పందంపై సంతకం చేయడం విషయం గురించి శుక్రవారంనాడు కేరళ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి బినోయ్ విశ్వం మాట్లాడుతూ దీనిని 'లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ సమిష్టి క్రమశిక్షణను ఉల్లంఘించడమే' అని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

### కేవలం సిపిఐనే కాదు...యావత్తు కేరళ రాష్ట్రాన్నే అంధకారంలో ముంచారు : కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వి.డి. సతీషన్

ప్రధానమంత్రి శ్రీ స్కూల్స్ ఎంఒయుపై సంతకం చేసే సమయంలో సిపిఐ(ఎం), ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేవలం తన భాగస్వామ్య పార్టీ సిపిఐనే కాదు, యావత్తు కేరళ రాష్ట్రాన్నే అంధకారంలోకి నెట్టేశారని కాంగ్రెస్ పార్టీకి చెందిన కేరళ శాసనసభలో ప్రతిపక్షనేత వి.డి.సతీషన్ ఆరోపించారు. అక్టోబర్ 10న ఎంఒయు ఒప్పందంపై సంతకాలు చేశారని, అక్టోబరు 22న ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసిన వారం రోజులకు ముందే ఇది జరిగిందన్నారు. అక్టోబరు 22న రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైనప్పుడు దానికి సమాచారం ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ నేత, కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత కూడా అయిన వి.డి.సతీషన్ తెలిపారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై సంఘ్‌పరివార్ శక్తులు ఒత్తిడి తెస్తున్నాయని సతీషన్ ఆరోపించారు.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR
AT WARANGAL

ABR. NO. 331 OF 2025

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Legal Managar,**

.....Disputant

VERSUS

**A.SRIDHAR & OTHERS**

......Opponents

1. Anchuri Sreedhar S/O Mogilaiah Aged About 45 Years Occ:Pvt Lecturer. R/O. H.No. 38, Phase-II, Aparna plam Groves, Kompally, Hyderabad.

2. Kondooru Ashwini W/O Narender Aged About 40 Years Occ: Asst. Div. Eng/TSPGCL. R/O. H.No. 6-3-609 to 612/408, Apex Residency, Anand Nagar Colony, Khairathabad, Hyd.

3.Kondooru Narennder S/O Narasimha Aged About 44 Years Occ: Manager/BHEL-Hyd. R/O. H.No. 6-3-609 to 612/408, Apex Residency, Anand Nagar Colony, Khairathabad, Hyd.

4. Chanda Ramya D/O Satyanarayana Aged About 44 Years Occ: TGT/TSWREIS-Palaku rthi. R/O. H.No. 32-3-245,II Floor, Durganagar, ar, Roa Road No.3, Palivelpula Road, Hanamkonda.

5. Anchuri Vamshikrishna S/O Mogilaiah Aged About 34 Years Occ:Software Employe .R/O. H.No.202,129,130,MK Residency, Rajeshwaranagar, Kondapur, Rangareddy.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear i person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

CHIT ARBITRATOR/
DEPUTY REGISTRAR OF CHITS
WARANGAL

## పాదచారులపై దూసుకెళ్లిన కారు.. 5గురు మృతి

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు అతివేగంగాదూసుకొచ్చి డివైడర్‌ను ఢీకొట్టి ఆ తర్వాత పాదచారులపైకి దూసుకెళ్లింది.అయిదుగురు మృతి చెందారు.మరో ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని సరోజిని నాయుడు మెడికల్ కాలేజీలో చేర్చినట్లు ఎసీపీ శేషమణి ఉపాధ్యాయ తెలిపారు. ఆగ్రాలోని నాగ్లా బుది వద్ద ఈ దుర్ఘటన జరిగింది. మృతులను గుర్తించారు. బబ్లీ, భాను ప్రతాప్, కమల్, కష్ణ, బంటేశ్‌గా గుర్తించారు. భాను ప్రతాప్ అనే వ్యక్తి ఓ ప్రైవేటు కంపెనీలో పార్సిల్ డెలివరీ ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. హై స్పీడ్‌తో కారు దూసుకువచ్చినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు.

SHRIRAM Finance **వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | AP15BA-3459 | Parasharamulu Maddula | Indica Vista VX Tech BS4 Diesel EL 5 Seat | 2012 |
| 2 | TS02FJ8661 | Arepalli Shiva Krishna | New Holland 4710 | 2023 |
| 3 | TS03UA3476 | Durgam Sampath | John Deere 5042 | 2014 |
| 4 | TS27T4478 | SAGAR PANJALA | Sonalika DI 740 | 2019 |
| 5 | TS03UC1404 | KARTHIK BIOINI | Tata Ace | 2018 |
| 6 | TS03EP7727 | KEERTHI RAKESH | John Deere 5310 Harvester | 2017 |
| 7 | TS22T7365 | Sayyad Gorebee | Swarah 843 XM | 2019 |

AUCTION DATE: 28-10-2025

VENUE : SHRIRAM AUTOMALL, KARIMNAGAR, ALUGUNURU, HYDERABAD ROAD, KARIMNAGAR

గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును

SHRIRAM FINANCE LIMITED

H.No :12-209/1,1st floor, Upstairs of Telangana Grameena Bank, Warangal Road, Huzurabad. Cell : 7702785091

## కోక్రాఝర్‌లో మావోయిస్టు కాల్చివేత

**కోక్రాఝర్:** అసోం కోక్రాఝర్‌జిల్లాలో మావోయిస్టును ఎన్‌కౌంటర్‌లో పోలీసులు కాల్చి చంపారు. కోక్రాఝర్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పుష్పరాజ్ సింగ్ శనివారం పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఇటీవల రైల్వే ట్రాక్‌పై ఐఇడి పేలుడు జరిగిందని, ఆ కేసులో అనుమానితుడుగా భావిస్తున్న మావోయిస్టును కాల్చి చంపామని చెప్పారు. ఐతే ఎన్‌కౌంటర్ జరిగిన సమయంలో దాదాపు 10 మంది మావోయిస్టులు అక్కడి ఉండి ఉంటారని, మిగిలిన తొమ్మిదిమందీ పారిపోయి ఉంటారని అంచనావేస్తున్నట్లు చెప్పారు. గురువారం కోక్రాఝర్‌లో పేలుడుకు సంబంధించిన కేసు వెనుక ఉగ్రవాదుల జాడ కనిపెట్టేందుకు నందగురిలో పోలీసులు గాలింపు చేపట్టారని, ఈ సందర్భంగా ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టును రోహిత్ ముర్ము (40)గా గుర్తించినట్లు చెప్పారు. అతడికి అసోం,జార్ఖండ్ వ్యాప్తంగా అనేక పేలుడు ఘటనలు, ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయని చెప్పారు. ''మావోయిస్టులు దాక్కున స్థావరంపై మా పోలీసులు దాడి చేయడానికి అక్కడికి చేరుకున్నారు. వెంటనే వారు కాల్పులు జరిపి అక్కడి నుండి పరారయ్యేందుకు యత్నించారు, మా పోలీసులు తిరిగి కాల్పులు జరిపారు, వారు పారిపోయారు, ఆ ప్రాంతాన్ని గాలించినప్పుడు గాయపడిన తీవ్రవాది కనిపించాడు, అతడిని ఆసుపత్రికి తరలించాం, కానీ అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు ప్రకటించారు'' అని ఎస్‌పి పుష్పరాజ్ సింగ్ చెప్పారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఒక పిస్తోలు, రెండు గ్రెనేడ్స్, ఓటరు కార్డు, ఆధార్ కార్డు లభించాయని చెప్పారు. హతుణ్ణి అపిల్ ముర్ము అలియాస్ రోహిత్ ముర్ముగా గుర్తించామని చెప్పారు. 2015 నుండి రోహిత్ ముర్ము క్రియాశీల కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నాడని చెప్పారు. గత ఏడాది అక్టోబరులో రైలు పేలుడు ఘటనలో కూడా ఇతడు నిందితుడని చెప్పారు.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR
AT WARANGAL

ABR. NO. 330 OF 2025

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Legal Managar,**

.....Disputant

VERSUS

**M.KARTHIK & OTHERS**

.....Opponents

1. Muppidi Karthik S/O M.Janardhan Aged About 36 Years Occ: Police Constable. R/O. H.No. 25-8-196, Bapujinagar, Kazipet, Hanamkonda.

2. Praveen Sulthana W/O Manzoor Ahmed Aged About 48 Years Occ:Tech-I/SCR/KZPT. R/O. Q.No. 295/3, Type-II, Rly Qters, Shanthinagar, Kazipet, Haanmkonda.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

CHIT ARBITRATOR/
DEPUTY REGISTRAR OF CHITS
WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ABR. NO. 328 OF 2025

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Legal Managar,**

.....Disputant

VERSUS

**K.R.PRATHUSHA & OTHERS**

......Opponents

1. K.R.Prathusha W/O K.R. Srujan Kumar Aged About 32 Years Occ:Pvt.Teacher. R/O H.No. 25-8-8/3, Bapujinagar, Bhavaninagar, Kazipet, Hanamkonda.

2. K.R.Srujankumar S/O K.R.Janardhan Aged About 41 Years Occ:Jr.Asst.Agricluture Reserch Station. R/O. H.No.25-8-8/3,Bapujinagar, Bhavaninagar, Kazipet, Hanamkonda.

3. Kottem Agaiah S/O Lachaiah Aged About 54 Years Occ:Teacher P.S.Danthalapally. R/O. H.No. 2-61, Vill:Macharla,Mdl:Gudur, Mahabubabad.

4. Dasharathi Neeraja W/O Srinivasulu Aged About 57 Years Occ: MPHA(F) PHC Banojipet. R/O. H.No.6-77, Ashoknagar, Khanapuram, Warangal.

5. Bommakanti Sudeerbabu S/O B.N.Ramaiah Aged About 58 Years Occ:Teacher MPP S.Maddelakunta.R/O.H.No.23-6-135/1.Durgadevi Colony, Hunter Road, Hanamkonda.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

CHIT ARBITRATOR/
DEPUTY REGISTRAR OF CHITS
WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL

ABR. NO. 329 OF 2025

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Legal Managar,**

...Disputant

VERSUS

**G.VENU & OTHERS**

......Opponents

1. Godishala Venu S/O Komuraiah Aged About 49 Years Occ: Business. R/O. H.No. 17-1- 294/B, Kareemabad, Warangal.

2.Azmeera Mitya S/O Azmeera Veerya Ahmed Aged About 49 Years Occ: Business.R/O. H.No.29-1-54/A, Peerla Gutta, Chinthagattu Camp, Hanamkonda.

3. Yedlapelli Radhakrishna S/O Chowdharaiah Aged About 54 Years Occ: Business. R/O. H.No. 16-7-244, Dayanand Colony, Near Venkatramana Theater, Warangal.

4. Poojari Shobha D/O Sammaiah Aged About 46 Years Occ: Staff Nurse/MGM Hospital warangal R/O. H.No. 16-8-51/15, Abbanikunta, Mills Colony, Warangal.

5. Patti Vishnu Vardhan Reddy S/O Satyanarayana Aged About 48 Years Occ: Business. R/O. H.No. 2-7-1103/5A, Kankadurga Colony, Subedari, Hanamkonda.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

CHIT ARBITRATOR/
DEPUTY REGISTRAR OF CHITS
WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL

ABR. NO. 327 OF 2025

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Legal Managar,**

...Disputant

VERSUS

**J.SRINIVAS & OTHERS**

......Opponents

2.Puchakayala Krishna S/O Venkataiah Aged About 37 Years Occ: Tech-I (Mechanical) R/O. H.No. 1-2-74. Hanumanthuni Gadda, Harizana wada, Mahabubabad.

4. Pesaru Vinay S/O Ravinder Aged About 30 Years Occ:PLF-III/Rly/KZT. R/O. H.No. 8-106, 8th Ward, Kadipikonda, Hanamkonda.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

CHIT ARBITRATOR/
DEPUTY REGISTRAR OF CHITS
WARANGAL.




## అతిచిన్న అణు బ్యాటరీ..




అత్యంత శక్తివంతమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చైనా చేసిన ఓ ఆవిష్కరణ అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది. చైనా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఒక నాణెం పరిమాణంలో ఉన్న అణు బ్యాటరీ ఏకంగా 50 సంవత్సరాల పాటు నిరంతర శక్తి ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇందుకు ఎలాంటి రీచార్జింగ్ అవసరం లేదు. మూల రేడియోధార్మిక ఐసోటోప్స్, అధునాతన సెమీకండక్టర్లని ఉపయోగించి, ఈ బ్యాటరీ అణు వికిరణాన్ని సురక్షిత విద్యుత్తుగా మారుస్తుంది. ఫలితంగా పర్యావరణానికి హాని లేకుండా, నిరంతర, స్థిర శక్తి ఉత్పత్తి సాధ్యమవుతుంది. ఈ బ్యాటరీని ముఖ్యంగా చిన్న ఎలక్ట్రానిక్ పరికరాలు, ఉపగ్రహాలు, అలాగే వైద్య పరికరాల ఇంప్లాంట్స్ కోసం రూపొందించారు. భవిష్యత్తులో ఇది సెన్సర్లు, గాడ్జెట్లు, లేదా ఎలక్ట్రిక్ వాహనాలకూ నిరవధిక శక్తినందించగల స్థాయికి చేరుకోనుంది. సాంప్రదాయ బ్యాటరీలతో పోలిస్తే, ఇందులో ఎటువంటి కదిలే భాగాలు ఉండవు. కెమికల్ రసాయన మార్పులు జరగవు. అలాగే కాలుష్య ఉద్గారాలు వెలువడవు. శాస్త్రవేత్తల ప్రకారం, ఇందులోని రేడియేషన్ పూర్తిగా కప్పబడి ఉంటుంది. కాబట్టి దీని వాడకం వినియోగదారులకు సురక్షితం. ఈ టెక్నాలజీ వాణిజ్యపరంగా విస్తరిస్తే, ఛార్జింగ్ వైర్లు, పవర్ అవుట్‌లెట్స్ లేదా బ్యాటరీ మార్పులు అవసరం లేకుండా మనం గాడ్జెట్లను, వాహనాలను అనేక దశాబ్దాల పాటు ఉపయోగించగల కాలం వస్తుంది. ఈ ప్రయోగాన్ని శక్తి వినియోగంలో విప్లవాత్మక దిశగా చైనా వేసిన మరొక ముందడుగుగా శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు. భవిష్యత్తులో మన పరికరాలు దశాబ్దాల పాటు ఒక్క ఛార్జ్‌తోనే నడవగలవు అనే ఆలోచన ఇప్పుడు విజ్ఞానకల్పన కాదు... చైనా చేసి చూపిస్తున్న ఓ అద్భుతం. ఇది చైనా శక్తి సాంకేతికతలో కొత్త యుగానికి సంకేతం.

## ప్రకృతి సృష్టించే అద్భుతం..



దక్షిణ కొరియాలో 'జిండో సీ పార్టింగ్' అని పిలిచే ప్రకృతి అద్భుతం ఏటా రెండు పర్యాయాలు ఆవిష్కృతమవుతుంది. జిండో, మోడో ద్వీపాల మధ్య సముద్రం ఆ సమయంలో విడిపోతుంది. నీటి మధ్య నుంచి ఒక మార్గం ఏర్పడుతుంది. ఏటా మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ఒకసారి, సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలల్లో మరోసారి ఈదారి కేవలం గంట సేపు మాత్రమే కనిపించడం మరో వింత. ఈ విచిత్రాన్ని చూడడానికి ప్రజలు వేలాదిగా అక్కడికి చేరుకుంటారు. సముద్రంపై నడిచే అవకాశాన్ని పొందుతారు. ఈ మార్గం సుమారు 2.8 కిలోమీటర్ల పొడవు, 40 మీటర్ల వెడల్పుతో ఉంటుంది. ఈ అద్భుతానికి, స్థానికుల ఆచార సంప్రదాయాల ప్రకారం, 'మోజెస్ మిరాకిల్' అనే పేరు కూడా ఉంది. జిండో ద్వీపంలో నివసించే ప్రజలు ఈ సందర్భంగా సంప్రదాయ సంగీతం, నృత్యం, పోటీలు, సముద్రపు ఆహార పండుగలు నిర్వహిస్తారు. స్థానికుల విశ్వాసాలు ఎలా ఉన్నప్పటికీ, శాస్త్రవేత్తలు మాత్రం దీనిని ప్రకృతి సహజ ప్రక్రియగా అభివర్ణిస్తారు. సముద్రంలో నీటి ప్రవాహానికి తోడ్పడే ప్రత్యేక 'టైడల్ హార్మోనిక్స్' కారణమని అంటున్నారు. చంద్రుడు, సూర్యుని ప్రభావంతో వచ్చిన అలల తేడాల వల్ల ఈ మార్గం బయట పడుతుంది. ఎంతో సందడితో, మరెంతో ఉత్సాహంగా జరిగే వేడుకగా, ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే వేదికగా మారుతుంది.

## అత్యంత తక్కువ సమయ గణన ఏది?



సాధారణంగా ఈ ప్రశ్నకు సెకను అనే సమాధానం వస్తుంది. ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం ఉన్నవారు సెకనులో వందో వంతు 'జిఫ్ఫీ'ని పేర్కొంటారు. కానీ, శాస్త్రవేత్తలు ఇటీవల ఎవరూ ఊహించలేని రీతిలో 'జెప్టో సెకండ్' కాల గణన చేశారు. ఒక సెకనును ఒక బిలియన్ (100 కోట్లు)గా విభజిస్తే వచ్చే కాలాన్ని తిరిగి ఒక ట్రిలియన్ (100000 కోట్లు)తో విభజిస్తే వచ్చేదే 'జెప్టో సెకండ్'. సూక్ష్మంగా చెప్పాలంటే, 1 తర్వాత 27 సున్నాలు పెట్టుకొని లెక్కిస్తే, 'జెప్టో సెకండ్' ఎంత సూక్ష్మమో తెలుస్తుందేమో, కానీ, మన ఊహకు మాత్రం అందదు. గంటల కొద్దీ సమయాన్ని వృథా చేసేవారికి, ఈ సూక్ష్మ గణన తప్పకుండా చెప్పాలి. సమయ ప్రాధాన్యతను గుర్తుచేయాలి.

## మంచును ఒడిసిపట్టి..



పెరూ దేశంలో అత్యాధునిక మంచును ఒడిసిపట్టే నెట్ ప్రాజెక్టులు జోరందుకున్నాయి. అక్కడ అత్యధిక శాతం ప్రాంతాల్లో నీటి వనరులు చాలా తక్కువ. నీటి సమస్యను పరిష్కరించడానికి పెరూ చేపడుతున్న చర్యల్లో ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను సంతరించుకుంది. ఫైబర్ లేదా ప్లాస్టిక్ మెష్‌తో తయారు చేసిన పరదాలను, కొండ ప్రాంతాల్లో లేదా ఎండకు లోనైన భాగాల్లో కడతారు. గాలి ద్వారా వచ్చిన మంజు ఈ పదరాకు ఉన్న జాలీలల్లో చేరుతుంది. అందులోని సూక్ష్మ రంధ్రాలకు తడి కణాలు అంటుకొని, నీరుగా రూపాంతరం చెందుతుంది. ఆ నీరు నెట్ దిగువగా ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్‌లోకి ప్రవహిస్తుంది. ఒక్కరోజుకి 200 నుంచి 400 లీటర్ల నీరు ఈ విధానంలో సేకరించవచ్చు. ఈ నీటిని పెరూ గ్రామాల్లో ప్రజలు తాగు, సాగు అవసరాలకు ఉపయోగిస్తున్నారు. అక్కడి వర్షపాతం తక్కువ. సంవత్సరానికి సగటున 1.5 సెం.మీ. మాత్రమే వర్షం నమోదవుతుంది. అలాంటి సమయాల్లో మంచును నీటిగా మార్చే నెట్ విధానం కొత్త నీటి వనరు అవుతుంది. కొన్ని ప్రాజెక్టుల్లో మహిళలు స్వయంగా నెట్‌లను తయారు చేయడం, నిర్వహించడం ద్వారా సామాజిక విజ్ఞానం పెరుగుతోంది. ఈ విషయంలో పెరూ మిగతా దేశాలకు మార్గదర్శకంగా ఉంది. వర్షాభావ పరిస్థితులు.. నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇలాంటి ప్రాజెక్టులు అత్యవసరమనే విషయాన్ని వెల్లడిస్తున్నది.

— బిఎస్ఎస్ మైత్రేయి

# రహదారి పెనువిషాదం

ప్రజాపక్షం 26-10-2025, ఆదివారం

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ప్రైవేటు స్లీపర్ బస్సు గురువారం అర్ధరాత్రి తర్వాత (శుక్రవారం) కర్నూలు సమీపంలో రహదారి ప్రమాదానికి గురై 19 మంది ప్రయాణీకులు సజీవదహనమైన ఘోరం రోడ్డు రవాణా చరిత్రలో అత్యంత విషాదకరమైన మరో దుర్ఘటన. ఆ అనూహ్యమైన ఆపత్సమయంలో ఇద్దరు డ్రైవర్లు, 44మంది ప్రయాణీకులు బస్సులో ఉన్నారు. అదృష్టం కొద్దీ డ్రైవర్లు, 25 మంది ప్రయాణీకులు స్వల్పగాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. ప్రయాణీకుల్లో అత్యధికులు గాఢనిద్రలో ఉన్న సమయం, బయటి వర్షం, గాఢమైన చీకటి, తగలబడుతున్న బస్సు పొగ – అంతటి భయంకర వాతావరణం లో సగంమందికిపైగా మృత్యుంజయులు కావటం నిజంగా వారి అదృష్టం. బస్సులో పల మిగిలినవి కాలిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న మృతుల మాంసం ముద్దలు, ఎముకల గూళ్లు. మరికొన్ని గంటల్లో గమ్యస్థానం చేరుకోవలసినవారు విగతజీవులుకావటం వారి కుటుంబాలకు, బంధుమిత్రులకు భరించరాని శోకం. ప్రమాదం ఎలా జరిగిందో భిన్న కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఎదురుగా వస్తున్న మోటారుబైక్‌ను బస్సు వేగంతో ఢీకొనటంతో బైక్ బస్సు కిందకు వెళ్లి కొన్ని వందలమీటర్లు రోడ్డును ఈడ్చుకుంటూ వెళ్లిన నిముషాల్లో నిప్పురవ్వలు ఉత్పన్నమై బైక్ పెట్రోలు టాంకు నుంచి మంటలు వ్యాపించాయని, కొద్ది నిముషాల్లోనే మహావిషాదం జరిగిపోయిందని తొలివార్తలు తెలిపాయి. బైక్ నడుపుతున్న వ్యక్తి స్పాట్‌లోనే చనిపోయాడు. పోలీసు పరాస్తులో ఇప్పుడు కొత్తకోణం లభించింది. బైక్‌పై ఒకరు కాదు ఇద్దరున్నారు. ప్రమాద స్థలానికి 2కిలోమీటర్ల దూరంలోని పెట్రోలు బంకులో పెట్రోలు కొట్టించుకున్నట్లు సి.సి.ఫుటేజి దొరికింది. బైక్ అక్కడే జారిపడబోయింది. బైక్‌పై ఇద్దరు (శివశంకర్, ఎర్రిస్వామి) ప్రయాణిస్తుండగా ఆ చీకట్లో బైక్ డివైడర్‌కు కొట్టుకుంది. శివశంకర్ స్పాట్‌లోనే చనిపోయాడు. ఎర్రిస్వామి బైక్‌ను పక్కకులాగేందుకు ప్రయత్నిస్తుండగా వేగంగా స్లీపర్ బస్సు దూసుకువచ్చింది. ఎర్రిస్వామికి స్వల్పగాయాలైనా యి. కాబట్టి ఇది ఒకటికాదు, రెండు ప్రమాదాలుగా నిర్ధారించుకున్న పోలీసులు ఆ కోణం నుంచి దర్యాప్తు చేస్తున్నా రు.

హైదరాబాద్‌లో బయలుదేరి ఆంధ్రప్రదేశ్ గుండా బెంగళూరు వెళుతున్న ఈ వాల్వోబస్సు ప్రమాదం వెలుగుచూడగానే ప్రయాణీకుల కుటుంబాల ఆక్రందనలు, నాయకుల సంతాపాలు, ప్రభుత్వ సహాయ ప్రకటనలు, అధికారులు రంగంలో దిగి సహాయక చర్యలు, పోస్టుమార్టం, శవాలను గుర్తించేందుకు డిఎన్ఏ పరీక్షలు, ఫోరెన్సిక్ పరీక్షలు చకచకా జరిగిపోతున్నాయి. బంధువులకు శవ అవశేషాల అప్పగింత ఆదివారం ప్రారంభమవుతుంది. రవాణాశాఖ అధికారులు తమ ఉనికిని చాటుకుంటూ ప్రైవేటు బస్సులపై తనిఖీల హడావిడి మొదలుపెట్టారు. కొద్దిరోజులకు అందరూ అన్నీ మరిచిపోతారు – మరో ప్రమాదం జరిగి ప్రాణాలు హరించేవరకు అంతా సవ్యంగా జరిగిపోతున్నట్లే భావించాలి!

2013 అక్టోబర్ 30 తెల్లవారుఝామున 5.10గంటల సమయంలో బెంగళూరు–హైదరాబాద్ జాతీయ రహదారిపై మహబూబ్‌నగర్ జిల్లా పాలెం మార్గంలో భీమావంతెన రెయిలింగ్ ఇనుపచువ్వకు వోల్వోబస్సు డీజిల్ ట్యాంక్ బలంగా తాకడంతో ఆ రాపిడికి నిప్పురవ్వలు పుట్టాయి. బస్సువేగంతోడై మంటలు వ్యాపించి 45మంది ప్రయాణీకులు అగ్నికి ఆహుతైన మహాఘోరం ప్రజలు, పాలకులు మరిచిపోయారు. ఇంతవరకు ఆ కేసులో తీర్పురాలేదు. కమ్యూనిస్టు నాయకులు పట్టువిడవకుండా న్యాయపోరాటం చేసి మృతుల కుటుంబాలకు బీమా సొమ్ము రాబట్టగలిగారు. కొద్దిరోజులక్రితం రాజస్థాన్‌లో ఇదే తరహా ప్రమాదంలో 29మంది ప్రయాణీకులు విగతజీవులైనారు.

ఈ తరహా ప్రమాదాలు, ముఖ్యంగా స్లీపర్ బస్సు ప్రయాణాల్లో సంభవిస్తూనే ఉన్నాయి. ముఖ్యమంత్రి నుంచి రాష్ట్రపతి, ప్రధాని వరకు సంతాప ప్రకటనలు, ఆర్థిక సహాయం ప్రకటనతోనే సరిపెట్టటం వల్ల ప్రయోజనమేమిటి? బస్సు ఓనర్లు ఎక్కడో ఈశాన్య రాష్ట్రాల్లో తమ బస్సులు రిజిస్టర్ చేయించి ఇక్కడ తిప్పుతున్నారు. రవాణా శాఖకు డబ్బులు జమచేసుకోవటంలో ఉండే శ్రద్ధ బస్సుల తనిఖీల్లో ఎందుకు ఉండటం లేదు? ప్రైవేటు ట్రావెల్స్‌కు రాజకీయ నాయకుల అండ లేదా రాజకీయ నాయకులే ఓనర్లు కావటం వల్ల ఆర్‌టిఎ అధికారులు సాహసించటంలేదా? దక్షిణాది రాష్ట్రాల్లో టాక్స్ చాలా ఎక్కువగా ఉండటం వల్లనే బస్సు యజమానులు సుదూర రాష్ట్రాల్లో రిజిస్టర్ చేయించుకుని, ఆల్ ఇండియా పర్మిట్ తీసుకోవటం లాభసాటిగా ఉన్నందునే ఆపనిచేస్తున్న మాట వాస్తవం కాదా? లోగడ దివాకర్ ట్రావెల్స్ కేసులో ఈ తతంగం బట్టబయలు కావటమే కాకుండా, నకిలీ డాక్యుమెంట్లతో డూప్లికేట్ నెంబర్లతో బస్సులు నడపటం వెలుగుచూసింది. 2017లో దివాకర్ ట్రావెల్స్ ఫ్లయ్‌ఓవర్ క్రాష్ కూడా గుర్తు చేసుకోదగింది. ఎన్నో లోపాలు, అవకతవకలు, అక్రమాలు, అవినీతి రాజ్యమేలుతున్న ప్రైవేటు ట్రావెల్స్ వ్యాపారాన్ని నియంత్రించటం ఈ రాజకీయ వ్యవస్థకు ఎలాగూ చేతకాదు. ఇప్పుడు ఎలక్ట్రిక్ బస్సులతో ఆర్‌టిసిలను పరోక్షంగా ప్రైవేటీకరిస్తున్నారు. సురక్షిత ప్రయాణంతో ప్రయాణీకుల ప్రాణాలు కాపాడటంకోసమైనా ఒక కచ్చితమైన, పకడ్బందీ, ఏకరూప రోడ్డు రవాణా విధానం రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం పూనిక వహించలేదా? కర్నూలు బస్సు ప్రమాదంలో తమ ఆప్తులను, ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు మా సానుభూతి తెలియజేస్తున్నాం.



కృష్ణ ఝా

## సోషలిస్టు ఆదర్శాలను వ్యాప్తి చేసిన...

# తమిళ ఆత్మగౌరవ ఉద్యమం

వర్గ సమాజంలో అట్టడుగు వర్గాలలో జీవించేవారిపై ఎవరో ఒకరు ఆధిపత్యం చెలాయించే వారు ఉంటారు. వారే దివిటీని పట్టుకొని మార్గాన్ని చూపిస్తుంటారు. అదే సమయంలో వారిని దహించే జ్వాలలను కూడా కలిగి ఉంటారు. బాధితులు తిరుగుబాటు చేసే ధైర్యం చేసినప్పుడు స్వార్థ ప్రయోజనాలు హింసను తలపెడతాయి. భూస్వాములు లేదా పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నప్పటికీ, అది దోపిడీకి గురయ్యే వారిని అణిచివేసే ప్రమాదంగా మారుతుంది. ఎలాంటి నేరం చేయనప్పటికీ, వారు గతంలో ధనికుల కోసం కష్టపడడం, పోషించడం వంటివి చేసినప్పటికీ వారు శిక్షింపబడతారు. ఇది ప్రజాస్వామ్య స్వభావానికే ముప్పు. అంతే కాకుండా సమాజం మొత్తాన్ని ఏకీకృతం చేసేందుకు పోరాటాల ద్వారా ప్రయత్నిస్తూనే, జనసమూహాల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుంది.

అయితే, ఇది సామాజిక, ఆర్థిక వెనుకబాటుల మధ్య జీవించే ప్రజలను నిరంతరం గాయపరుస్తుంది. సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం వాగ్దానాలతో న్యాయబద్ధ వ్యవస్థ కోసం శోధించే ఉద్యమాలు, పలువురు ఉన్నత వ్యక్తులు ఈ అంశాన్ని పరిష్కరించారు. అందులో ఒకటి ఆత్మగౌరవ ఉద్యమం. నేటికి అది వందేళ్ళు పూర్తి చేసుకుంది. ఆత్మ గౌరవ ఉద్యమం, దాని లక్ష్యాలు పెద్ద ఎత్తున యువ కార్మికులు, విద్యార్థులను ప్రభావితం చేసాయి. నెమ్మదిగా అది సోషలిజం దిశగా కదిలింది.వలస పాలన చివరి 25 సంవత్సరాలలో తమిళనాడు రెండు ఉద్యమాల ఆవిర్భావాన్ని చూసింది. అవి ఆత్మ గౌరవ ఉద్యమం (ఇది పెరియార్ నేతృత్వం వహించిన ద్రవిడ ఉద్యమానికి పూర్వగామి), కమ్యూనిస్టు ఉద్యమం. మద్రాస్ ప్రెసిడెన్సీలో ఇ.వి.రామసామి పెరియార్ నేతృత్వంలోని ఆత్మగౌరవ ఉద్యమంలో అగ్రగామి కమ్యూనిస్టు, సంఘ సంస్కర్త ఎం.సింగారువేలు కీలక భాగస్వామి. 1920, 1930లలో వారి అనుబంధం ఉద్యమానికి సామ్యవాద, శాస్త్రీయ భౌతికవాద దృక్పథం కల్పించడానికి ఉపయోగపడింది.


రామసామి


సింగారవేలు


జీవానందం

సింగారువేలు, పెరియార్‌లు ఇరువురు 1920లలో కాంగ్రెస్ పార్టీలో అత్యంత సన్నిహితులు. మద్రాసులో 1923 మే 1వ తేదీన లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందుస్థాన్ (కార్మికులు, రైతుల పార్టీ)ని సింగారవేలు స్థాపించారు. పెరియార్ సోషలిస్టు భావాలను స్వీకరించడంలో ఆయన గట్టి ప్రభావం చూపించారు. పెరియార్ తమిళ వార ప్రతిక 'కుడిఅరసు' కోసం సింగారవేలు సంఘ సంస్కరణ, సైన్స్, హేతువాదం, సామ్యవాదం అంశాలపై రాస్తుండేవారు.

1932లో పెరియార్ సోవియెట్ యూనియన్ పర్యటన తరువాత ఈరోడ్‌లో సింగారవేలు, ఇతర ఆత్మగౌరవ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యమానికి సోషలిస్టు దృక్కోణాన్ని కల్పించేందుకు ఇరువురు కలిసి 'ఈరోడ్ ప్రణాళిక'ను రూపొందించి, స్వల్ప కాలం కొనసాగిన సమధర్మ (సోషలిస్టు) పార్టీ ఆఫ్ సౌత్ ఇండియాను స్థాపించారు. అదే సంవత్సరం శాసనోల్లంఘన ఉద్యమంలో చేరిన ఆత్మ గౌరవ ఉద్యమ కార్యకర్తలు భగత్‌సింగ్ సన్నిహిత సహచరుడు బటుకేశ్వర దత్ ప్రభావానికి లోనయ్యారు. నిజమైన విముక్తికి దారి తీసేందుకు సోషలిజం మాత్రమే మార్గమని జీవానందంతో పాటు, అనేక ఇతరుల మనసులో నాటారు.

విజ్ఞానశాస్త్రాన్ని అంకితభావంతో సమర్థించే సింగారవేలు ఉద్యమానికి శాస్త్రీయ, మార్క్సిస్ట్ నిర్వచనాన్ని అందించారు. ఆయన విధానం ఆచారాలను ప్రశ్నించడం కంటే దోపిడీ, అన్యాయం ఆర్థిక మూలాలను పరిష్కరించడంపై ఎక్కువగా ఉండేది. అదే సమయంలో ఆత్మగౌరవ ఉద్యమ కార్యకర్తలలో, ప్రత్యేకించి సోవియెట్ యూనియన్ సందర్శన తరువాత ఇ.వి.రామసామిలో అప్పటి వరకు కేవలం సామాజిక సంస్కరణ ఉద్యమంగా ఉన్న ఉద్యమ స్వభావాన్ని మార్చాలనే స్పష్టమైన కోరిక ఉండేది. తరువాత దానికి రాజకీయ లక్ష్యాలు జతయ్యాయి. అప్పుడు సింగారవేలు పర్యవేక్షణలో నూతన కార్యక్రమం రూపొందించబడింది. ఇ.వి.ఆర్. ఉండే చోట ఒక సమావేశం జరిగి, సమధర్మ పార్టీ ఆఫ్ సౌత్ ఇండియా అనే కొత్త పార్టీ ఏర్పాటైంది. ఆ పార్టీకి పి.జీవానందం కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

జీవానందం గాంధీ ఆదర్శాలు ఆధారంగా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1924లో వైకోంలోని దేవాలయానికి వెళ్ళే దారిలో దళితులను నిషేధించడంపై అగ్రవర్ణ హిందువులకు వ్యతిరేకంగా జరిగిన వైకోం సత్యాగ్రహంలో ఆయన పాల్గొన్నారు. సుచింద్రం దేవాలయంలో దళితుల ప్రవేశాన్ని డిమాండ్ చేస్తూ జరిగిన అలాంటి నిరసన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. వి.వి.అయ్యర్ నడిపే చేరన్‌మాదేవి ఆశ్రమంలో ఆయన చేరినప్పుడు, అక్కడ దళితులు, అగ్ర కులాల విద్యార్థులకు వేర్వేరు భోజనశాలలు ఉన్నట్లు గమనించారు. ఈ పద్ధతికి వ్యతిరేకంగా పెరియార్ చేపట్టిన నిరసనను ఆయన సమర్థించి, ఆశ్రమం నుంచి బైటకు వచ్చేశారు. అనంతరం ఆయన కరైక్కుడికి సమీపంలో సిరువయల్ వద్ద ఒక దాత నిధులతో ఏర్పాటు చేసిన ఆశ్రమం బాధ్యతలను స్వీకరించారు. ఆశ్రమ జీవితం ఆయనకు అనేక పుస్తకాలను చదివే అవకాశం కల్పించింది. ఈ ఆశ్రమంలోనే ఆయన గాంధీని కలిసారు. గాంధీ విధానాలను విభేదిస్తూ జీవా ఆయనకు ఒక లేఖ రాశారు.

గాంధీ మద్రాస్‌కు వచ్చినప్పుడు, ఆయన జేబులో ఆ లేఖ ఉంది. ఆయన జీవాను కలవాలని అనుకున్నారు. గాంధీ కలవాలనుకుంటున్న ఆ వ్యక్తి ఎవరో చెప్పాలని ఆయనను రాజగోపాలాచారి అడిగారు. అప్పుడు ఆయననే పిలిపించవచ్చునని అన్నారు. తాను ఆ వ్యక్తి పేరు చెప్పాలనుకోవడం లేదని, ఆయన నివసించే ఆశ్రమానికే వెళ్ళి, ఆయనను కలవాలని భావిస్తున్నట్లు గాంధీ అన్నారు. గాంధీ సిరువయల్ ఆశ్రమానికి వెళ్ళి, జీవా గురించి అడిగినప్పుడు 25 ఏళ్ళ యువకుడు ఆయన ముందు ప్రత్యక్షమయ్యాడు. తనకు లేఖ రాసిన వ్యక్తివి నువ్వేనా అని గాంధీ అడగగా, అవునని జీవా దృఢంగా బదులిచ్చారు.

తరువాత, 1937లో మద్రాస్ ప్రావిన్షియల్ కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ ఏర్పడినప్పుడు జీవానందం దానికి తొలి కార్యదర్శి అయ్యారు. రెండేళ్ళ తరువాత, మరో వెటరన్ ఉద్యమకారుడైన పి.రామమూర్తితో కలిసి ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో చేరారు.

తమిళనాడులో సిపిఐ తొలి సభ్యుడిగా నమోదయ్యే ముందు జీవానందం అంతకుముందు జరిగిన రెండు ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. ఆయన దేశభక్తే ఆయనను జాతీయ ఉద్యమం వైపు తీసుకెళ్ళింది. అంటరానితనం, కుల ఆధారిత వివక్షతల మీద వ్యతిరేకతే ఆత్మ గౌరవ ఉద్యమానికి ఆయన మద్దతిచ్చేలా చేసాయి.

సిపిఐలో చేరిన తరువాత జీవానందం, రామమూర్తిలు మార్క్సిస్ట్ కోణంలో రిక్షా కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులను సంఘటితపరిచారు. ఈ విషయంలో వారికి ఎం.ఆర్.వెంకట్రామన్, బి.శ్రీనివాసరావు వంటి నాయకులు సహకరించారు. మార్క్సిజం ఆధారంగా శక్తివంతమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించే ప్రయత్నాలలో జీవానందం అగ్రగామిగా ఉండేవారు. ఆయన ప్రసంగాలు, రచనలు తన కర్తవ్యాలను పూర్తి చేసేందుకు ఉపయోగపడేవి. కానీ, ఈ నాయకులు పోలీసు అణిచివేతకు గురై, అనేకమార్లు జైళ్ళలో బంధింపబడ్డారు. జీవానందం సున్నితమైన ప్రాంతాలకు వెళ్ళి, కార్మికుల పోరాట స్ఫూర్తిని సజీవంగా ఉంచేవారు. తంజావూరు, ఇతర జిల్లాల్లో పారిశ్రామిక కార్మికులు, వ్యవసాయ కూలీలు, చిన్నకారు రైతులను సంఘటితపరిచారు. జీవానందం, రామమూర్తి తమ శక్తివంతమైన ఉపన్యాసాలతో వేలాదిమంది ప్రజలను ఉత్తేజపరిచేవారు.

# సిజెఐ బిఆర్ గవాయ్‌పై దాడి యత్నం : అసలు కారణాలు ఏమిటి?


ఎం.కోటేశ్వరరావు

మనోభావాల మాటున ఎంతకైనా తెగించే శక్తులు రెచ్చిపోతున్న రోజులివి. అక్టోబరు ఆరవ తేదీన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ (బిఆర్ ) గవాయ్‌పై రాకేష్ కిషోర్ అనే 71 ఏండ్ల న్యాయవాది కోర్టు హాలులో బూటువిసిరి దాడి చేసేందుకు ప్రయత్నించాడు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సనాతన ధర్మాన్ని అవమానిస్తే హిందూస్తాన్‌లో సహించేది లేదంటూ నినాదాలు చేశాడు. అయితే తొణకని బెణకని ప్రధాన న్యాయమూర్తి ఇలాంటి చర్యలు తననేమీ చేయవని, వాదనలు కొనసాగించాలని న్యాయవాదులను కోరారు. రాకేష్ కిషోర్‌ను కొద్ది సేపు నిర్బంధంలోకి తీసుకున్న సిబ్బంది తరువాత వదలి పెట్టారు. ఎలాంటి కేసు దాఖలు చేయలేదు. ఈ ఉదంతాన్ని అనేక మంది తీవ్రంగా ఖండించారు. కొన్ని పార్టీలు, సంస్థలు అనేక చోట్ల నిరసన ప్రదర్శనలు చేశాయి. 'మా వరకు ఇది మరచిపోయిన ఉదంతం' అని తరువాత బిఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. 'మా సోదర న్యాయమూర్తి, నేను కూడా తీవ్ర దిగ్భ్రాంతికి గురైనప్పటికీ మా వరకు ఇది ముగిసిపోయిన అంశం' అన్నారు. సదరు లాయరు సభ్యత్వాన్ని సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ , భారత బార్ కౌన్సిల్ వెంటనే రద్దు చేశాయి. గవాయ్ తల్లి కమలాతాయ్, సోదరి కీర్తి అర్జున్ కూడా ఖండించారు. సమస్యలు ఏవైనా ఉంటే రాజ్యాంగబద్ధంగా పరిష్కరించుకోవాలి తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకొనేందుకు ఎవరికీ హక్కులేదని కమలాతాయ్ పేర్కొన్నారు. ఈ దాడి కేవలం వ్యక్తిగతమైనది కాదు, దేశానికే అవమానకరమైనది, ఒక విషపూరిత భావజాలంలో భాగం, దాన్ని నిరోధించాలని కీర్తి పేర్కొన్నారు.

తనది సాధారణ జన్మ కాదు అన్న ప్రధాని నరేంద్రమోడీని ఆదర్శంగా తీసుకున్నట్లుగా ఈ దాడి తాను చేసింది కాదు,తనకసలు అలాంటి ఉద్దేశమే లేదు, దేవుడే చేయించాడని రాకేష్ కిషోర్ తరువాత చెప్పాడు. ఎఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ సెప్టెంబరు 16వ తేదీన ప్రధాన న్యాయమూర్తి ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విన్నారు, దాన్ని దాఖలు చేసిన న్యాయవాది ఎవరో కూడా తెలియదు' అప్పటి నుంచి తన చర్యలతో ఒక సందేశాన్ని ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు, విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సనాతన ధర్మాన్ని అవమానించారని రాకేష్ ఆరోపించారు.

న్యాయమూర్తి ఏ పూర్వరంగంలో ఆ వ్యాఖ్య చేశారో గమనించటం అవసరం. ఖజురె ప్రాంతం వారసత్వ సంపదగా ప్రకటించిన జాబితాలో ఉంది, దాని మీద నిర్ణయం తీసుకొనే అవకాశం కోర్టుకు లేదంటూ పిటిషన్ కొట్టివేసినట్లు ప్రకటించిన సందర్భంలో పిటీషనర్ పదే పదే తాను విష్ణుమూర్తి భక్తుడనని ప్రస్తావించటంతో అయితే ఆ విష్ణుమూర్తికే విన్నవించుకోండి, మీతీరు చూస్తే ప్రజాప్రయోజన వాజ్యం గాక ప్రచార ప్రయోజనం కోసం వేసినట్లుగా ఉందని కూడా గవాయ్ వ్యాఖ్యానించారు. దాడి యత్నానికి తానేమీ చింతించటం లేదని రాకేష్ కుమార్ చెప్పారు. సనాతన ధర్మాన్ని ప్రధాన న్యాయమూర్తి అపహాస్యం చేసిన క్రియకు తాను చేసింది కేవలం ప్రతిక్రియ మాత్రమే అన్నారు. తన సామాజిక తరగతి గురించి అతనేమీ చెప్పలేదు గానీ దళితుడని సామాజిక మాధ్యమాల్లో వచ్చింది. సనాతన ధర్మం, మను ధర్మం పేరుతో వేల సంవత్సరాలుగా అంటరాని వారంటూ దళితులను తీవ్ర వివక్ష, అవమానాలకు గురిచేసిన సంగతి తెలిసిందే. కానీ ఆ సామాజిక తరగతికి చెందిన వ్యక్తి అయితే ఆ సనాతన ధర్మం కోసం ఈ పని చేశానని చెప్పటం, సామాజిక స్పృహను కోల్పోయిన ఉన్మాద స్థితిలోకి వెళ్లిన అతన్ని చూసి నిజంగా జాలిపడాలి. ఆ విష్ణువునే ప్రార్థించండి అని అనటం సనాతన ధర్మాన్ని అవమానించటమా ? అదే గనుక అయితే నైజాం నవాబు జైల్లో పెట్టినపుడు 'ఎవడబ్బ సొమ్మని కులికావు రామచంద్రా' అని భక్తరామదాసు నిరసనగా కీర్తన పాడినట్లు ప్రచారంలో ఉన్నదే దానికి మనోభావాలు దెబ్బతిని ఎవరిని చెప్పుదెబ్బలు కొడతారు. వేదవిద్యలెల్ల వేశ్యల వంటివి, భ్రమలు పెట్టి తేటపడగనీవు,అన్న వేమన, కనక మృగము భువినికద్దు లేదనక యే, తరుణి విడిచిపోయె దాశరథియు, తెలివిలేనివాడు దేవుడెట్లాయరా అన్న సంగతి తెలిసిందే. అందువలన మనోభావాలు దెబ్బతిన్నాయనే పేరుతో వేమన మీద దాడులు చేస్తారా ?

మీడియాతో మాట్లాడినదాన్ని బట్టి రాకేష్ కుమార్ ఒక పథకం ప్రకారమే దాడికి యత్నించినట్లు చెప్పవచ్చు. ఎందుకంటే నిజంగా మనోభావాలు గాయపడిన వారి లక్షణం వెంటనే స్పందించటం, గవాయ్ వ్యాఖ్య చేసిన రోజు లేదా మరుసటి రోజే ఆపని చేసి ఉంటే 71ఏండ్ల వయస్సు వచ్చినా ఉద్రేకం తగ్గలేదని భావించేందుకు ఆస్కారం ఉండేది. కానీ ఇరవై రోజుల తరువాత బూటు విసిరేందుకు పూనుకోవటం అప్పటికప్పుడు కలిగిన స్పందన అంటారా ? ఒక పథకం ప్రకారం చేసింది తప్ప మరొకటి కాదు.

సెప్టెంబరు 16న గవాయ్ వ్యాఖ్యల మీద సామాజిక మాధ్యమంలో కాషాయదళాలు విరుచుకుపడ్డాయి తప్ప పక్కా హిందూత్వ సంస్థలుగా చెప్పుకొనేవేవీ కూడా మనోభావాల పేరుతో విమర్శలకు, దాడులకు దిగలేదు. అక్టోబరు ఐదవ తేదీన అమరావతి పట్టణం(మహారాష్ట్ర)లో జరిగే విజయదశమి కార్యక్రమాలకు అతిధిగా రావాల్సిందిగా గవాయ్ తల్లి కమలాతాయ్‌ను ఆర్ఎస్ఎస్ ఆహ్వానించింది. ప్రముఖులు లేదా వారి సంబంధీకులను బుట్టలో వేసుకొనే ప్రక్రియ, వారికి కాషాయ రంగు పులమటంలో సంఘమేధావులకు మరొకరు సాటిరారు. దాన్లో కూడా పెద్ద రాజకీయమే నడిచింది. గట్టి అంబేద్కరిస్టు కుటుంబం, అందునా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మాతృమూర్తి తమ సభకు వచ్చారంటే తమ భావజాలాన్ని ఆమోదించినట్లే అని ప్రచారం చేసుకొనే చౌకబారు ఎత్తుగడ దానిలో ఉంది. తమ ఆహ్వానాన్ని మన్నించి ఆమె హాజరుకానున్నట్లు మీడియాలో ప్రచారం చేయించారు. అయితే ఆర్ఎస్ఎస్ ఆహ్వానాన్ని కమలాతాయ్ నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. దాదాసాహెబ్ గవాయ్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలిగా ఉన్న తాను అంబేద్కర్ భావజాలం, రాజ్యాంగానికి కట్టుబడి ఉన్న వ్యక్తినని, అలాంటి కార్యక్రమాకి హాజరు కావటం అంటే సామాజిక చైతన్యానికి హాని జరిగినట్లే అంటూ ఆమె ఒక లేఖను కూడా విడుదల చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ కార్యక్రమానికి హాజరుకావటం లేదు, సమర్థించటం లేదు, రాజ్యాంగ విలువలకు తమ కుటుంబం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

గవాయ్ తల్లి లేఖ కాషాయదళాలకు చెప్పుకోరాని చోట తగిలిన దెబ్బ. ఆ కార్యక్రమ మరుసటి రోజే గవాయ్ మీద బూటుదాడి యత్నం జరిగింది. దానికీ దీనికి ఎలాంటి సంబంధం లేదంటారా ? ఈ సందర్భంగా గవాయ్ కుటుంబ నేపథ్యం గురించి చెప్పుకోవటం కూడా అవసరం.గవాయ్ సోదరుల తండ్రి ఆర్ఎస్ గవాయ్ రిపబ్లికన్ పార్టీ సీనియర్ నేత, యువకుడిగా అంబేద్కర్‌తో కలసి పని చేశారు. నాగపూర్ దీక్షభూమి సంపర్క సమితి అధ్యక్షుడిగా ఉన్నారు, 1998లో అమరావతి నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పాలనా కాలంలో 2006 నుంచి 11వరకు బిహార్, సిక్కిం, కేరళ గవర్నర్‌గా పనిచేశారు.

ఆర్ఎస్ఎస్, బిజెపి శక్తులు బూటు ఉదంతాన్ని తప్పు పడుతూనే అతి తెలివితేటల వాదనలను ముందుకు తెస్తున్నాయి. రాకేష్ కుమార్ మీద కేసు పెట్టి విచారణ జరపాలంటున్నాయి. అలా ఎందుకు చేశారో న్యాయస్థానాల విచారణల్లో నమోదు కావాలి. ఇది ప్రజాస్వామ్యం కనుక ఒక టెర్రరిస్టుకు సైతం తన వాదనలు చెప్పుకొనేందుకు అవకాశం ఇస్తున్నపుడు రాకేష్ కుమార్‌కు కోర్టులో చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి అంటూ సామాజిక మాధ్యమంలో సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అంటే సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని బోనెక్కించాలని చెప్పటం తప్ప మరొకటి కాదు. జాతిపిత మహాత్మాగాంధీని తానెందుకు చంపిందీ వివరిస్తూ కోర్టులో గాడ్సే చేసిన వాదనలను పుస్తకాలుగా ముద్రించి ప్రచారం చేస్తున్న కాషాయ దళం బూటు ఉదంతాన్ని కూడా అలాంటి హిందూత్వ ప్రచారానికి వినియోగించుకోవాలన్న అతితెలివి తప్ప మరొకటి కాదు. అందుకే ఆ దాడి వెనుక పెద్ద కుట్రదాగి ఉందని చెప్పాల్సి వస్తోంది. ఒక దళితుడైన ప్రముఖుడి మీద మరో దళితుడితో దాడి చేయించటం కుట్రగాక మరేమిటి? దేశంలో వివిధ మఠాలు, స్వాములు మౌనంగా ఉండి రాకేష్ కుమార్‌ను ఉసికొల్పటాన్ని అర్థం చేసుకోలేనంత అమాయకంగా నేడు దళిత సామాజిక తరగతి ఉందా? సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ ఎంతో సముచితంగా, హుందాగా వ్యవహరించారని వేరే చెప్పనవసరం లేదు, బూటువెనుక ఉన్న కుట్రను వెంటనే గ్రహించారేమో!

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కుటుంబ కలహాలతో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సంగీత అనే మహిళ మండల పరిధిలోని దేవరోనితండాలోని ఒక పౌల్ట్రీ ఫామ్‌లో శనివారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరోనితండాలోని ఒక పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేయుటకు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన దీలిప్‌కుమార్ సంగీత అనే దంపతులు ఐదు రోజుల కిందట వచ్చి అక్కడే ఉంటూ పనిచేస్తున్నారు. శనివారం ఉదయం కుటుంబ విషయాల్లో గొడవ పడ్డారు. అనంతరం మృతురాలి భర్త దీలిప్‌కుమార్ కిరాణా సామాను కొనడానికి కొండమల్లేపల్లికి వచ్చి తిరిగి పౌల్ట్రీ ఫామ్‌కు వెళ్ళగా పౌల్ట్రీ ఫామ్ షెడ్డు పై కప్పుకు తాడుతో ఉరివేసుకొని ఉండగా చూసిన భర్త అక్కడే ఉన్న ఇస్లావత్ బక్కమ్మకు చెప్పి చూడగా అప్పటికే చనిపోయింది. పౌల్ట్రీ ఫామ్ యజమాని ఇస్లావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.



## గుత్తాకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నార్త్ అమెరికా ఖండంలోని బార్బడోస్ దేశంలో జరిగిన 68 వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొని అనంతరం స్టడీ టూర్‌లో భాగంగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ దేశాలలో పర్యటించి నల్లగొండకు వచ్చిన రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం నెల్లికంటి సత్యం శనివారం గుత్తా క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యలు గురిజ రామచంద్రం, బోల్గురి నర్సింహా తీర్పాటి వెంకటేశ్వర్లు, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య ఉన్నారు.



## క్వింటాల్ పత్తికి రూ.10వేలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా వరి, ప్రత్తి రైతులు తీవ్రస్థాయిలో నష్టం వాటిలిందని సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి నోటికాడికి వచ్చిన పంట నీట మునగడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మార్కెట్లోకి 30 శాతం పైగా వరి ధాన్యం వచ్చినప్పటికీ వ్యవసాయ అధికారులు మార్కెట్లోకి బార్ధాన్, కాంటాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికే సగానికి పైగా వరి ధాన్యం దళారుల చేతుల్లోకి వెళ్లిపోయింది. కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించ వలసిన పరిస్థితి నెలకొంది. ప్రైవేట్ వ్యాపారులు క్వింటాకు రూ.1800లకే కొనుగోలు చేయడం ద్వారా వరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అదేవిధంగా పత్తి కొనుగోలు కేంద్రాలు సీసీఐ ప్రారంభించకపోవడం వలన దళారులు ఇదే అదునుగా భావించి క్వింటాకు రూ.5 వేలకు మించకుండా రైతులను మోసం చేయడం అనివార్యం అయ్యిందని అన్నారు. వ్యవసాయ, సిసిఐ అధికారులు తక్షణమే స్పందించి పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తికి క్వింటాకి రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## విద్యా సంస్కరణలకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యా సంస్థలు సమాజ అభివృద్ధికి పునాదులని పేర్కొన్నారు. కళాశాల ప్రతిష్టను, మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. కళాశాల పేరును ఆధునిక నమూనా విద్యా సంస్థగా తీర్చిదిద్దుతూ ప్రజలకు ప్రత్యేక సేవలందించిన మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి పేరుతో అభివృద్ధి చేసే విషయంపై చర్యలు జరిపినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు, శిక్షణా ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన వాటిని తక్షణమే గుర్తించి అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని తమ విద్యా కాలపు జ్ఞాపకాలను తలుచుకున్నారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను ఎంఎల్ఏ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థాన ట్రస్ట్ మెంబర్ చిలువేరు కాశీనాథం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, ఆలంపల్లి నర్సింహా, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, రాము పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**ప్రజాపక్షం/యాదాద్రి :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో 69 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 19 బాలుర స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలను ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి ప్రారంభించారు. ఈ పోటీలలో ఉమ్మడి 10 జిల్లాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ క్రీడలు శరీర మానసికోల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. విద్యార్థులు అందరు ఇలాంటి పోటీలలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని, క్రీడారంగంలో జిల్లాను ప్రథమస్థానములో నిలపాలని, క్రీడాకారులకు తనవంతు సహకారమునకు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## జాబ్‌మేళాలో భద్రతా ఏర్పాట్లు భేష్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు చేసిన భద్రతా ఏర్పాట్లు భేష్ అని డిఐజి చౌహాన్ పోలీస్ అధికారులను అభినందించారు. హుజూర్‌నగర్‌లోని పెరల్ ఇన్ఫినిటి ఇంటర్నేషనల్ స్కూల్లో, స్వర్ణ వేధిక ఫంక్షన్ హాల్ సమీపంలోని భద్రత ఏర్పాట్లు డిఐజి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాలో నిరుద్యోగ యువత పాల్గొని వారి సామర్థ్యానికి తగిన ఉద్యోగాలు పొందాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు కల్పించిన ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెగా జాబ్‌మేళాను ఆదివారం కూడా కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, సూర్యాపేట జిల్లా ఎస్‌పి నరసింహ, నల్లగొండ జిల్లా ఎస్‌పి చరత్‌చంద్ర పవార్‌లు ఉన్నారు.

## పోలీస్ కళాబృందం అవగాహన

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ కళాబృందం సభ్యులు శనివారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్, కొత్త బస్టాండ్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలతో అమరవీరులను స్మరిస్తూ వారి త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మునుగోడు నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం

రూ.45 కోట్ల 90లక్షల అభివృద్ధి పనులు

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/చండూరు:** మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ జోడెద్దుల్లాగా ముందుకు సాగుతున్నామని ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం , ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నియోకవర్గంలోని చండూరు మండలం ,చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో రూ.45 కోట్ల 90లక్షల రూపాయల విలువ కలిగిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని ఇడికూడ నుండి గట్టుప్ప ల మండలం తేరట్‌పల్లి వరకు 30కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు వెడల్పు పనులకు ఇడికూడ గ్రామంలో, చండూరు టౌన్ నుండి తాస్కానిగూడెం వరకు 13కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు వెడల్పు పనులకు తాస్కానిగూడెం ఎక్స్ రోడ్డ్ వద్ద శంకుస్థాపన చేశారు. అదే విధంగా రూ.2కోట్ల 90 లక్షల రూపాయలతో మంజూరైన చండూరు మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శనిగ చెరువు సుందరీకరణ పనులకు ఎంఎల్‌సి సత్యంతో కలిసి ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శంకు స్థాపన చేశా రు. స్థానిక నాయకులతో కలిసి చెరువు కట్టను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం చండూరు పట్టణంలో జరుగుతున్న ప్రధాన రహదారి నిర్మాణంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద అడ్డుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌ను, అక్కడ జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న షాపులను వెంటనే తొలగించాలని అధికారులు ,స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక అధికారి కె.శ్రీధర్‌రెడ్డి, ఛీఫ్ ఇంజనీర్ బి. వెంకటేశ్వర్ రావు, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీదేవి, చండూరు ఏఎంసి చైర్మన్ దోటి నారాయణ, తహసీల్దార్ చంద్రశేఖర్ , మున్సిపల్ కమిషనర్ మల్లేశం , ఏఈ పబ్లిక్ హెల్త్ నల్లగొండ నాగ ప్రసాద్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పబ్లిక్ హెల్త్ నల్లగొండ బి. మనోహర, ఎంపిడిఓ యాదగిరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్, దోటి వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ఎకరాకు రూ.20వేల చొప్పున చెల్లించాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** అకాల వర్షాలతో వరిపంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారంగా ఎకరాకు రూ.20వేల చొప్పున చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి ఒకరోజు సూర్యనారాయణ, పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, రైతు సంఘం పట్టణ కార్యదర్శి మామిడి నర్సయ్యలు డిమాండ్ చేశారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని మఠంపల్లి రోడ్డులో అకాల వర్షాలకు వరిపంట నష్టపోయిన పంట పొలాలను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వారు పరిశీలించి మాట్లాడారు. రైతులు ఆరుగాలం పండించిన పంట చేతికొచ్చే దశలో అతివృష్టి, అనావృష్టితో నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇటీవల కాలంలో అకాల వర్షాలు కురియడంతో అనేక మంది రైతులు పంట పొలాలు నేలకు పడిపోవడం జరిగిందన్నారు. వడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెట్టి, కౌలు తీసుకున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వారు పరిశీలించిన పంట పొలాల్లో ఎక్కువ మంది కౌలు రైతులే ఉన్నారని వారి పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలింపజేసి వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోనుగుపాటి వాసుదేవరావు, ఇందిరాల వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, మామిడి వెంకయ్య, దేవరం రవీందర్ రెడ్డి, దేవరం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆలేరు :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం తెలంగాణ రైతు సంఘం సమస్యల పైన సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ కొల్లు రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలమే కాకుండా జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేయాలని ఆలస్యం కావడం వల్ల అకాల వర్షాలతో రైతులకు చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి. ధాన్యం తడవకుండా ఉండడానికి తాడిపత్రి రైతులు ఇబ్బందికి గురి అవుతున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరాజు, సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు, తట్టు ఆంజనేయులు, నరసింహులు, మల్లయ్య, సామి పాల్గొన్నారు.



# మోతె రైతు ఉత్పత్తిదారుల సొసైటీలో అక్రమాలు




అందినకాడికి దండుకుంటున్న చైర్మన్

ప్రశ్నించిన డైరెక్టర్‌పై కేసు నమోదు

**ప్రజాపక్షం/మోతె :** రైతు ఉత్పత్తిదారుల సొసైటీలో అక్రమాలు జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా సొసైటీ ఆదాయం దండుకుంటున్న చైర్మన్ బొక్క ఉపేందర్ రెడ్డిని నిలదీసిన డైరెక్టర్‌పై కేసు నమోదు చేయడంతో రైతు ఉత్పత్తిదారుల సొసైటీలో జరిగిన అవినీతి బాగోతం బట్టబయలైందని సొసైటీ సభ్యులు ఆరోపించారు. గడిచిన సంవత్సరం క్రితం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రా మాలకు చెందిన సుమారు 300 మందితో రైతు ఉత్పత్తిదారుల సొసైటీని ఏర్పాటు చేసుకొని 10 మందితో ఆఫీస్‌బేరర్లు ఎన్నుకొని సొసైటీని నడిపిస్తున్నప్పటికి గడిచిన సంవత్సరంలో పెట్టిన పెట్టుబడి వచ్చినా ఆదాయంలోని అయిన ఖర్చులు వివరాలు చెప్పాలని చైర్మన్‌ను నిలదీశారు. కమిటిలో మీరు లేరంటూ బుకాయిస్తూ మీకు దిక్కున్న చోట చెప్పుకొమ్మని అడిగిన వారిపై కేసులు పెడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరి భాగస్వామ్యం తో ఏర్పాటు చేసిన సొసైటీలో ఒక్కరి పెత్తనంతో సుమారుగా రూ.9లక్షల 50 వేలకు పైగా లెక్కలు చెప్పకుండా దర్జాగా సొసైటీ సొమ్మును దోచుకోవడం జరుగుతుందని రైతులు, డైరెక్టర్లు చెప్పారు. లెక్కలు చెప్పాలని కోరినా పట్టించుకోవడం లేదని సంస్థ అధికారులు స్పందించి మోతె రైతు ఉత్పత్తిదారుల సొసైటీ రైతులు, డైరెక్టర్లు మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

### లావాదేవీల లెక్కలు చూపించడం లేదు

అండెం నారాయణ, సొసైటీ డెరెక్టర్



సొసైటీలో రైతులందరి భాగస్వామ్యంతో పెట్టుబడి పెట్టి సొసైటీ నడిపించడం జరుగుతుందన్నారు. చైర్మన్ ఉపేందర్ రెడ్డి గడిచిన సంవత్సర కాలం నుండి జరిగిన లావాదేవీల లెక్కలు చూపించడం లేదని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.

### ఏ ఒక్క సభ్యులు కానీ డైరెక్టర్ కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదు

బొక్క ఉపేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వివరణ



సొసైటీ చైర్మన్‌ను ఈ విషయమై వివరణ కోరగా సంస్థ ప్రారంభించిన నాటి నుండి ఏ ఒక్క సభ్యులు కానీ డైరెక్టర్ కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. సుమారు 300 మంది సభ్యులకు సభ్యత్వం నమోదుకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున రూ.6లక్షలు ఖర్చు చేసి సొసైటీని నిలబెట్టానని స్పష్టం చేశారు.

# రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ధాన్యం సేకరణలో భాగంగా ఈ వానాకాలానికి సంబందించి జిల్లాలోని రైస్ మిల్లర్లు తక్షణమే బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇంకా బ్యాంక్ గ్యారెటీలు సమర్పించిన మిల్లర్లు తక్షణమే బ్యాంక్ గ్యారెంటీలను సమర్పించాలన్నారు. ధాన్యం సేకరణలో భాగంగా ఈ వానాకాలం ధాన్యాన్ని మిల్లర్లు ఎప్పటికప్పుడు వారి మిల్లుల్లో దిగుమతి చేసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని అన్నారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసే అవకాశం ఉన్నందున నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో జాప్యం చేయకూడదని, మిల్లుల యాజమాన్యాలు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోని రైతులకు సహకరించాలని ఆమె కోరారు. అనంతరం ఆమె అవంతీపురంలోని సూర్యతేజ రైస్ మిల్లును సందర్శించి అక్కడ ధాన్యం ప్రాసెసింగ్ ప్రక్రియను, బాయిల్డ్ రైస్, డ్రైయర్స్ తదితర అంశాలను మిల్లు యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆమె సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ బాబి, అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు నిరంతర విద్యార్థులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నిరంతర పఠనంతోనే న్యాయవాదులు కేసులను సరిగా వాదించగలుగుతారని వరంగల్ సీనియర్ న్యాయవాది జి. విద్యాసాగర్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ బార్ అసోసియేషన్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ జిల్లా అధ్యక్షుడు కట్టా అనంత రెడ్డి అధ్యక్షతన న్యాయవాదులకు చట్టాలపట్ల అవగాహనా పెంచేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన హాజరై ఆర్ట్ అఫ్ క్రాస్ ఎక్సమినేషన్ భారతీయ సాక్ష్య అధినియం పై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ మారుతున్న చట్టాలపట్ల న్యాయవాదులు అబగాహన పెంచుకోవాలని సూచించారు. అదేవిదంగా హై కోర్ట్ న్యాయవాది బి. భరత్ ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి న్యాయవాదులు మంచి ఫలితాలు పొందవచ న్నారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ కార్యదర్శి మంద నగేష్, ఐ ఏ యల్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్, బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్స జనార్ధన్, సీనియర్ న్యాయవాదులు మునగాల నారాయణ రావు, గుండె వెంకటేశ్వర్లు, మల్లేపల్లి అది రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి. జవహర్లల్, జి. వెనత రమణా రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది నాంపల్లి నర్సింహా, ఐ ఏ యల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వెంకన్న పాల్గొన్నారు.




## రోడ్డెక్కిన రైతన్నలు

అద్దంకి - నార్కట్‌పల్లి రహదారి పై భారీగా ట్రాఫిక్ జామ్



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** ఐకెపి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు జరగడంలేదని అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన చెంది అద్దంకి, నార్కట్ పల్లి రహదారిపై రైతులు బైటాయించి ధర్నా చేశారు. దీంతో రహదారిపై ఇరువైపులా వాహనాలు ఎక్కడి అక్కడ ఆగిపోయి భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. నెలరోజులు కావస్తున్న కాంటాలు వేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలకు ధాన్యం పూర్తిగా తడిసి మొలకలు వస్తున్నాయని,ఐకెపి సిబ్బందిని కాంటాలు వేయమని అడిగితే ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యం కుప్పలను ఆరబెట్టినప్పటికీ కూడా కొనుగోలు కొనసాగించకపోవడంతో రైతుల అగ్రహం కట్టలు తెంపుకుంది.దీంతో ఒక్కసారిగా రైతులందరూ రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.స్థానిక తహసిల్దార్ తక్షణమే మా వద్దకు వచ్చి మా సమస్యకు పరిష్కారాన్ని చూపాలని లేకుంటే ఈ ధర్నాను విరమించేది లేదని రైతులు డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ సరోజ పావని ధర్నా వద్దకు చేరుకుని నేను చొరవ తీసుకొని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ధాన్యం కాంటాలు వేపిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

## బంగారు నగల, బైక్ దొంగ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** ఒంటరి మహిళలను టార్గెట్ చేసి మెడలో ని బంగారు నగలను ఎత్తుకెళ్ళి, బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని నార్కెట్ పల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నల్గొండ డి ఎస్ పి కె శివరాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి కె.శివరాం రెడ్డి మాట్లాడుతూ వరుస బంగారు నగల దొంగతనాలకు పాల్పడ్డ నిందితుని నుండి 15 లక్షల విలువ గల 9.5 తులాల బంగారు ఆభరణాలు, 02మోటారు సైకిళ్ళ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మునుగోడు మండలం పులిపలుపులకు చెందిన ఆటో డ్రైవర్ బొలుగూరి శివ ఈ నెల 18 రోజున నార్కెట్ పల్లి మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన ఉప్పుల సునీత పత్తి చేనులో పనిచేసుకుంటూ ఉండగ ఆమె దగ్గరికి ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై వచ్చి, బైక్ దిగి ఆమెను మాటల్లో పెట్టి, మెడలో ఉన్న 03 తులాల పుస్తెల తాడును లాక్కొని వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా అమె గట్టిగా అరుస్తూ అతనిని పట్టుకొనే ప్రయత్నం చేస్తున్న సమయం లో అటుగా వెళ్తున్న పొలగాని సైదులు, ఉప్పుల మోహన్ రెడ్డి లు అతనిని పట్టుకొని పోలీసులకు సమాచారం అందుంచడంతో వెంటనే స్పందించిన పోలీస్‌లు అతన్ని అదుపులోకి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించగా దొంగతనం చేసినట్లు వెల్లడించాడు. ఆ క్రమంలోనే నల్లగొండ మండలంలో మీరులోని గూడెం, చర్లపల్లి, మునుగోడు మండలంలో కల్వలపల్లిలో, నార్కెట్ పల్లి మండలంలో, చెరువుగట్టు జాతర సందర్భంగాచెరువుగట్టు జాతరలో, పోతినేనిపల్లి గ్రామములో గొలుసు దొంగ తనాలకు పాల్పడినట్లు డిఎస్‌పి తెలిపారు.గతం లో కూడా ఇట్టి నేరస్తుని పైన చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైనదని తెలిపారు. .నేరస్తుని వద్ద నుండి 9.5 తులాల దొంగతనం చేయడానికి ఉపయోగించిన 02 మోటార్ సైకిళ్ళ లను పోలీస్ లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇట్టి కేసును నార్కెట్ పల్లి సిఐ కె. నాగరాజు ఆధ్వర్యంలో, సమగ్ర విచారణ చేపట్టి నిందితుని వద్ద నుండి బంగారు ఆభరణాలు రికవరీ చేసిన ఎస్ఐ డి.క్రాంతి కుమార్, వారి సిబ్బంది ఏఎస్ఐ ఆంజనేయులు, హెచ్ సి జవహర్, బి రమేష్,ఎస్ డి. జానీ పాషా,కె. సత్యనారాయణ, బండి గిరి బాబు, సి హెచ్. శ్రీ క్రిష్ణ, కె. సురేష్ గౌడ్ లను జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అభినందించారు.



## పకడ్బందీగా ఎస్ఐఆర్ జాబితా

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/నారాయణపేట:** ఎస్ఐఆర్ ఓటర్ జాబితా పకడ్బందీగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నారాయణపేట కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పూర్తిగా ఉందాని, 2002లో చేసిన ఎస్ఐఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలలో కామన్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలలో కామన్ ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ రామచంద్రనాయక్, తహసీల్దార్ అమరేందర్ కృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అఖిల ప్రసన్న, రాణి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత మధ్య ఇవిఎంలు



**ప్రజాపక్షం/నారాయణపేట :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఈవీఎం గోడౌన్ లో ఈవీఎంలు కట్టు దిట్టమైన భద్రత మధ్య ఉన్నాయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. శనివారం ఇక్కడి ఈవీఎం గోడౌన్‌ను ఆయన పరిశీలించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా గోడౌన్‌ను సందర్శించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను చెక్ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. రామచందర్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు అఖిల ప్రసన్న, రాణి దేవి, సిబ్బంది ఉన్నారు.

## వత్తు గుండ్ల గ్రామంలో వంట గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే చిట్టెం

**ప్రజాపక్షం/దామరగిద్ద/ధన్వాద:** దామరగిద్ద మండలం వత్తుగుండ్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నూతన వంట గదిని ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి శనివారం ప్రారంభించారు. గత 20 సంవత్సరాల నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నుండి పెట్టడానికి వంటగది లేక ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి గ్రామ యువ నాయకులు ఎన్ఎస్‌యుఐ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు దర్శేంద్ర తీసుకెళ్లారు. 4 లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా వంటగదిని నిర్మించారు. నూతన వంటగది ఏర్పాటుతో విద్యార్థులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పుట్టి ఈదప్ప, ఎంఆర్ కృష్ణరెడ్డి, ఎవిఎం శ్రీదేవి, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతు, మోహన్ నాయక్, మాజీ సర్పంచు వెంటప్ప, ఉపసర్పంచు, గ్రామ నాయకులు, అంజి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత**

దామరగిద్ద మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మి , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లవేళలా పేదలకు రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. శాసనసభ్యులు డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డితో పాటు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ధన్వాడ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం రోజున మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలనలో నిరుపేదలకు అండగా ఉండడానికి ఒక వరంగా మారిందని అన్నారు. అనంతరం నారాయణపేట్ ఎమ్మెల్యే చిట్టం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డి, ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావాలి నరహరి, ధన్వాడ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరామి రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, ఉపాధికి చర్యలు

క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హేమసముద్రం చెరువులో చేప పిల్లలు వదిలిన మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్:** రాష్ట్రంలో మత్స్య పరిశ్రమపై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, మత్స్య, డెయిరీ అభివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేపల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మహబూబ్‌నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలం, ఇబ్రహీంబాద్‌లోని హేమ సముద్రం దగ్గర మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై హేమ సముద్రంలో ఒక లక్ష 80 వేల చేపలు పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో చేపలు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటుకు డిపిఆర్ రూపొందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదుల మధ్యన ఉన్న అన్ని చెరువులలో ఎన్నడూ లేని విధంగా 94 కోట్ల రూపాయల విలువైన 84 కోట్ల చేప పిల్లలను సుమారు 26 వేల చెరువుల్లో 29 కోట్ల రూపాయల విలువైన 10 కోట్ల రొయ్యలను 300 నీటి వనరుల్లో విడుదల చేస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మత్స్యశాఖకు బడ్జెట్ పెంచాలని కోరడం జరిగిందని మార్చి నెలలో కేటాయించే బడ్జెట్ మళ్లీ వచ్చే మార్చిలో కేటాయింపులు జరుగుతాయని, కాని మంత్రిగా కోరిన వెంటనే 123 కోట్ల కేటాయింపు చేసినట్లు తెలిపారు.మత్స్యకారులకు అదనంగా 60 మొబైల్ వాహనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన ఆత్మబంధువు క్యాబినెట్‌లో ఉన్నారని, మన సమస్యలు ఏవి ఉన్న ముఖ్యమంత్రిని ఒప్పించి సాధించే వ్యక్తి మన మంత్రి శ్రీహరి అని ఆయన అన్నారు. కోల్డ్ స్టోరేజ్ పాయింట్ లేనందు వల్ల మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారని, చేపలు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. మీ కోసం ఎంతో చేస్తున్న ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రాష్ట్ర మత్స్య సహకార ఫెడరేషన్ అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్‌పి వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత, మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, ఆర్‌డిఓ నవీన్, శాఖ ఏడి రాధా రోహిణి పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

కలెక్టర్ విజయేందిర బోయి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం హన్వాడ మండలంలో కె.జి.బి.వి ని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్వాడ మండల కేంద్రంలో కె.జి.బి.వి.ని తనిఖీ చేశారు. ఆరవ తరగతి విద్యార్థులతో విద్యా బోధన, భోజనం నాణ్యత, ఇతర సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో చెత్తా చెదారం గమనించి తరగతి గదిని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉదయం అల్పాహారం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులు, చుట్టుపక్కల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని, పరిసరాలు శుభ్రంగా లేకపోతే పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని ఉపాధ్యాయులను ఆమె ఆదేశించారు. తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. బయట ఆడుకుంటున్న విద్యార్థుల చేతి గోళ్లు గమనించి పెరిగిన వెంటనే తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ వారికి వివరించారు. పదవ తరగతి చదువుతున్న తరగతి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు.ఈ సంవత్సరం వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఏ సబ్జెక్టు లో నైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులతో నివృతి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులతో బోధనభ్యాసనపై చర్చించి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో ప్రతి రోజు ఓపి నమోదు గురించి అడుగగా, 100 నుంచి 150 వరకు ఉంటుందని వైద్య సిబ్బంది తెలిపారు. ఆసుపత్రిలో లేబర్ రూంను, ల్యాబ్ టెక్నీషియన్, ఐపి వార్డు, ఫార్మసీ సందర్శించి పరిశీలించారు. అక్కడున్న సిబ్బంది మాట్లాడుతూ మాకు టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పిహెచ్‌సిలో ప్రసవాలు గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందులు కొరత లేదని కలెక్టర్‌కు సిబ్బంది తెలిపారు. కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కొత్తకోట :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన బిగ్ టివి జర్నలిస్ట్ శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. ఇటీవల శంకర్ గౌడ్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బంది ఉన్న తీరును అండగా ఉంటానని ఆవేదన చెందవలసిన అవసరం లేదని జర్నలిస్ట్ కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు సురేంద్రనాథ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరాటే శివ, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీ నారాయణ, గ్రామస్థులు తోటి జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ బలపర్చిన నవీన్ యాదవ్ అధిక మెజార్టీతో విజయం సాధిస్తారని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యేకు కేటాయించిన పలువార్డులలో శనివారం కల్వకుర్తి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్‌పార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు.

## మత్స్యకారులకు మంచి రోజులు



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్:** రాష్ట్రంలో మత్స్యకారులకు మంచి రోజులు రాబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం రాయితీ పైన మత్స్యకారులకు చేపలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని కోడూరు మైసమ్మ చెరువు దగ్గర ఆయన ప్రారంభించారు. అంతకుముందు గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మైసమ్మ చెరువులో చేపలు వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని చెరువులలో పెంచే చేపలకు మంచి గిరాకీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు మైత్రి యాదయ్య, మల్లు అనిల్ కుమార్ రెడ్డి, గోవింద్ యాదవ్, తెలుగు గూడెం ఆంజనేయులు, జున్ను సురేందర్ అనిల్, కుమార్, ఈ. రవికుమార్, పి.నర్సింహులు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ సమాన హక్కులు




**ప్రజాపక్షం/నారాయణపేట్ :** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీపూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మి పతి గౌడ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్లు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా, ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు 18 సంవత్సరాలు నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు. అక్షరాస్యత, చట్టపరమైన అవగాహన, ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్య వివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లిదండ్రుల నిర్వహణ, స్త్రీ, పురుష ఆధికత్య, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కొకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మి పతి గౌడ్, సుధాకర్ (ఏ.ఈ.ఓ), బాను చందర్ (పంచాయత్ సెక్రటరీ), గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన

ఎస్పీ రావుల గిరిధర్



**ప్రజాపక్షం/వనపర్తి :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీసు అధికారులు, వనపర్తి యువకులు, వివిధ విద్యార్థి సంఘాల యువత నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా 252 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ఎస్పీ ప్రశంసా పత్రం, పండ్లు పంపిణీ చేశారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా 252 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, సేకరించి రక్తాన్ని నిస్వార్థ ఆర్గనైజేషన్, డబ్ల్యూస్ఓ హైదరాబాద్ సహకారంతో ఇండియన్ ప్రివేంట్యూ మెడిసిన్ (ఐపిఎం) నారాయణగూడ హైదరాబాద్ బ్లడ్ బ్యాంకుకు అందజేయడం జరిగింది. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి, యువకులకు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులకు, విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజా సంఘాల నాయకులకు వనపర్తి జిల్లా, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎస్పీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, అరవింద్ జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది, విద్యార్థులు, మహిళలు, వివిధ సంఘా ల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో ప్రజలు



**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** మర్రి కుంట చెరువు వల్ల వనపర్తికి ముప్పు వాటిల్లిందని అవసరం లేని చోట కాల్వర్టు నిర్మాణం చేసి అలుగు నీళ్లను దారిమలపడంతో ప్రజలు కష్టాలు పడుతున్నారని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. శనివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి పెబ్బేరు ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న మర్రికుంట చెరువు నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న అలుగు నీటి ధాటికి పలు కాలనీల ప్రజల ఇబ్బందులను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ నేతృత్వంలో జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ, ప్రధాన కార్యదర్శి పెద్దిరాజుల తో కూడిన బిజెపి పార్టీ బృందం మర్రికుంట చెరువు నుంచి రోడ్డుపై ఏరులైన పారుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పాపం వల్లనే ఈ దుస్థితి నెలకొన్నదని అలుగునీరు ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడ నిర్మించిన బ్రిడ్జి నిర్మాణంలో జరిగిన అక్రమాలు అవినీతిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, సీనియర్ నాయకులు దాసరాజు, ప్రవీణ్ ,మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు రవీకుమార్, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి ,కోశాధికారి కూన శ్రీకాంత్, కడమంచి శివ ,చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల్ జిల్లా డిఐజిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

**ప్రజాపక్షం/నారాయణపేట్ :** ఇటీవల నారాయణపేట జిల్లా ఎస్పీగా బాధ్యతల స్వీకరించిన జిల్లా ఎస్పీ డాక్టర్.వినీత్ శనివారం జోగులాంబ గద్వాల జోన్7 డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ మర్యాదపూర్వకంగా పూల బొకే అందించి కలిసారు. డిఐజి, ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ వ్యవహారాలు, జిల్లాలో శాంతిభద్రత పరిస్థితులు, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణపై వంటి విషయాలపై చర్చించారు.

# డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/నారాయణపేట్ :** డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించేందుకు నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ ఇలాంటి అవగాహన సదస్సులు ప్రజల్లో డిజిటల్ బాధ్యతా భావం పెంచి, సైబర్ భద్రతా సంస్కృతిని బలపరుస్తాయని తెలిపారు. సదస్సులో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సైబర్ నిపుణుడు, అడ్వకేట్, రూపేష్ మిత్తల్, హైదరాబాద్‌కు చెందిన సూర్యప్రకాశ్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఈమెయిల్ అకౌంట్లు, మొబైల్ ఫోన్లు, వ్యక్తిగత డేటా రక్షణకు సంబంధించిన పలు చిట్కాలు, సైబర్ హైజీన్ పాటించే విధానాలు, మొబైల్ ఫోన్‌లో భద్రతా సెట్టింగులు ఎలా అమలు చేయాలో వివరించారు. కాగా సదస్సులో పాల్గొన్న వారికి నిపుణులు పాస్‌వర్డ్‌ల వినియోగం, టూ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. మొబైల్ భద్రతా కోసం అనవసర అనుమతులు నిలిపివేయడం, ధృవీకరించని యాప్‌లను ఉపయోగించకపోవడం, ప్రైవసీ సెట్టింగులను సరిగా అమలు చేయడం వంటి సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూపేష్ మిత్తల్ సైబర్ భద్రత అవగాహనతో మొదలవుతుందనీ, ప్రతి ఒక్కరూ తమ డేటా ప్రైవసీని కాపాడుకునేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డీపీ ఓ సుధాకర్ రెడ్డి, డి.పి.ఆర్.ఓ. రషీద్, ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ ఖలీల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడీలు, ఎంపీవోలు, సిడిపివోలు, సూపర్ వైజర్లు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో ఖాన్ చెరువు కెనాల్ పూర్తవ్వాలి

అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**ప్రజాపక్షం/వనపర్తి న్యూటౌన్ :** గత ఆరున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న ఖాన్‌చెరువు కెనాల్ నిర్మాణం పనులు నేటికి నత్త నడకన సాగడంపై వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దత్తాయపల్లి సమీపంలో 150 మీటర్ల కాలువ తవ్వేందుకు అటవీ శాఖ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడంపై ఆయన తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో కెనాల్ పనులు పూర్తవ్వాలని లేదంటే తానే స్వయంగా పనులు చేయించాల్సి, వస్తుందని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించారు. చందాపూర్ రోడ్డు నిర్మాణం పనుల సైతం అలాగే ఉన్నాయని రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కెనాల్ సమస్యను పరిష్కరించే ముందుకు వచ్చే సహకరించిన గ్రామ రైతులను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా లింకు కెనాల్ కు సంబంధించిన పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, అటవీ శాఖ అధికారులు నీటి పారుదల శాఖ అధికారులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే**

గోపాల్‌పేట మండలం తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం కరెంట్ షాక్‌తో పూసల చెరువులో రైతులు మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డిలకు చెందిన 8 పాడి గేదెలు మృతి చెందాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తిరుమలాపురం గ్రామంలోని పాడి గేదెల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. పాడి గేదెల మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కరెంట్ షాక్‌తో గేదెలు మృత్యువాత పడుతున్నాయని తెలిసి కూడా నిర్లక్ష్య వైఖరి వహించిన విద్యుత్ శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎనిమిది గేదెలు మృతి చెందడంతో వాటి పిల్లలకు తల్లిపాలు లేక ఇబ్బంది పడుతున్నాయని దయచేసి ఇందుకు సంబంధించి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా మద్దుల కొల్ల మల్లయ్యకు రూ.18000, భాస్కర్ రెడ్డికి రూ.6000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు. గ్రామంలో మురికి కాలువలు లేవని విద్యుత్ స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే అక్కడి నుంచి అధికారులతో మాట్లాడి వెంటనే గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలా రెడ్డి, కొంకి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఎలాంటి ఆటంకం లేకుండా ఇందిరమ్మ ఇంటి బిల్లుల మంజూరు**

ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు అవుతున్నాయని లబ్ధిదారులు ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. శనివారం పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన గొల్ల శ్యామలమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను ఆయన పరిశీలించారు. తనకు మొదటి విడత బిల్లు లక్ష రూపాయలు అందిందని రెండో విడత మరో రెండు మూడు రోజుల్లో అందనున్నట్లు అధికారులు చెప్పారని శ్యామలమ్మ ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటిని నిర్మించుకునేందుకు ఎదురుచూస్తున్న మాకు పదేళ్లుగా సహకారం కాలేదని నేడు ఇందిరమ్మ రాజ్యంలో మాలాంటి వారికి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్టు ఆమె వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని విడతలవారీగా 5 లక్షల రూపాయలు మీ అకౌంట్లోనే జమవుతాయని దళారులను నమ్మి మోసపోకూడదని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, బాలరాజు, మల్లేష్, నరసింహ, యాదగిరి, సురేందర్ గౌడ్, వేణు గౌడ్, మన్యం, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ

## రో-కోల మెరుపులు

### మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం




సిడ్నీ వేదికగా మూడో వన్డేలో ఆస్ట్రేలియా, టీమ్ ఇండియా తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారతజట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ఆసీస్ తొలుత 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. టీమ్‌ఇండియా ఈ లక్ష్యాన్ని 38.3 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. బ్యాటింగ్‌లో భారత్‌కు శుభారంభం దక్కింది. రోహిత్ శర్మ (121*; 125 బంతుల్లో, 13 ఫోర్లు, 3 సిక్స్‌లు), విరాట్ కోహ్లీ (74*; 81 బంతుల్లో, 7 ఫోర్లు) అద్భుతంగా రాణించారు. తొలుత శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ మొదటి వికెట్‌కు 69 పరుగులు జత చేశారు. 24 పరుగుల వద్ద గిల్ హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కోహ్లీ తొలి బంతికే తన పరుగుల ఖాతా తెరిచాడు. మొదటి రెండు వన్డేల్లో వరుసగా డకౌట్ అయిన కోహ్లీ ఈ మ్యాచ్‌లో మాత్రం తన రిథమ్‌లోకి వచ్చాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్వేచ్ఛగా పరుగులు రాబట్టారు. రో కో ధాటికి ఆసీస్ బౌలర్లు తేలిపోయారు. వీరు మూడో వికెట్‌కు 169 బంతుల్లో 168* పరుగులు జత చేశారు. రెండో మ్యాచ్‌లో అర్ధ శతకం చేసిన రోహిత్ ఈ వన్డేలోనూ అద్భుతంగా రాణించి, సెంచరీ (105 బంతుల్లో) చేశాడు. రోహిత్ శర్మకు ఓవరాల్‌గా ఇది 50వ సెంచరీ. వన్డేల్లో అతడికిది 33వ శతకం. ఆస్ట్రేలియాలో పర్యటిస్తూ ఆ జట్టుపై ఎక్కువ సెంచరీలు (6) చేసింది కూడా రోహిత్ శర్మనే. ఆ తర్వాతి స్థానంలో విరాట్ కోహ్లీ (5 సెంచరీలు) ఉన్నాడు.

మొదటి రెండు వన్డేల్లో విఫలమైన కోహ్లీ ఈ మ్యాచ్‌లో ఫామ్‌లోకి వచ్చాడు. 56 బంతుల్లో తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అలాగే ఓ అరుదైన రికార్డునూ సాధించాడు. విరాట్ కోహ్లీ వన్డేల్లో రెండో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు. ఇంతకు ముందు మూడోస్థానంలో ఉన్న అతడు.. ఈ మ్యాచ్‌లో కుమార సంగక్కరను (14234 పరుగులు) అధిగమించాడు. కోహ్లీ కంటే ముందు 18426 పరుగులతో సచిన్ తెందూల్కర్ ఉన్నాడు.

ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ మాత్రమే ఒక వికెట్ పడగొట్టాడు. మిగతా బౌలర్లంతా తేలిపోయారు. అంతకు ముందు ఆసీస్ బ్యాటర్లలో మ్యాట్ రెన్‌షా (56), మిచెల్ మార్ష్ (41) రాణించారు. టీమ్‌ఇండియా బౌలర్లలో హర్షిత్ రాణా 4, సుందర్ 2.. సిరాజ్, కుల్‌దీప్, అక్షర్, ప్రసిద్ధ్‌కృష్ణ తలో వికెట్ తీశారు.

## భారత్‌కు మెస్సీ రాక వాయిదా..





ఫుట్‌బాల్ అభిమానులకు మరో షాకింగ్ న్యూస్. భారత గడ్డపై ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2లో ఆడేందుకు క్రిస్టియానో రొనాల్డో అనాసక్తి చూపించగా.. వెటరన్ లియోనల్ మెస్సీ రాక సైతం వాయిదా పడింది. మెస్సీ నేతృత్వంలోని అర్జెంటీనా టీమ్ నవంబర్‌లో కేరళకు రావాల్సి ఉంది. కానీ, అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య నుంచి ఇంకా అనుమతి రాలేదు. దాంతో.. ఫ్రెండ్లీ మ్యాచ్ ఆలస్యం కానుందని ఈవెంట్ స్పాన్సర్ వర్గాలు తెలిపాయి. అర్జెంటీనా, కేరళ జట్ల మధ్య కొచ్చిలో జరగాల్సిన ఫ్రెండ్లీ మ్యాచ్ వాయిదా గురించి కేరళ ప్రభుత్వం, క్రీడా శాఖతో కలిసి ఫ్రెండ్లీ మ్యాచ్‌ల నిర్వహణ బాధ్యతలు చూసుకున్న ఆంటో ఆగస్టిన్ వెల్లడించాడు. 'షెడ్యూల్ ప్రకారం నవంబర్ 17న కేరళ టీమ్‌తో అర్జెంటీనా తలపడాల్సి ఉంది. కానీ, మెస్సీ రాక వాయిదా పడడంతో అనుకున్న సమయానికి మ్యాచ్ జరగకపోవచ్చ'ని ఆగస్టిన్ తెలిపాడు. మెస్సీ రాకపై నెలకొన్న అనిశ్చితిపై కేరళ క్రీడా మంత్రి అబ్దురహిమన్ స్పందిస్తూ.. 'అర్జెంటీనా జట్టు నవంబర్‌లో రెండు ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అంగోలాతో మెస్సీ టీమ్ ఆడనుంది. కానీ, కొచ్చితో మ్యాచ్‌పైనే స్పష్టత రావాల్సి ఉంది' అని పేర్కొన్నారు. ఈ సంగతి తెలియగానే పద్నాలుగేళ్ల తర్వాత తమ అభిమాన ఆటగాడిని ప్రత్యక్షంగా చూసేందుకు నిరీక్షిస్తున్న అభిమానులు నిరాశలో మునిగిపోయారు.

### కెప్టెన్ లేకుండానే

ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2లో రొనాల్డో సారథ్యం వహిస్తున్న అల్ నస్రీ క్లబ్ గ్రూప్ డీలో ఉంది. అయితే.. గత రెండు మ్యాచుల్లో ఈ ఫార్వర్డ్ ప్లేయర్ లేకుండానే బరిలోకి దిగిన అల్ నస్రీ జట్టు రెండింటా గెలుపొందింది. దాంతో.. కెప్టెన్ లేకుండానే 28 మందితో కూడిన అల్ నస్రీ బృందం సోమవార రాత్రి గోవా చేరుకుంది.



## మళ్లీ వస్తామో లేదో తెలియదు

### రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు

మ్యాచ్ అనంతరం రో–కో ద్వయంతో మాజీ క్రికెటర్లు ఆడమ్ గిల్‌క్రిస్ట్, రవిశాస్త్రి మాట్లాడారు. మళ్లీ మేమిద్దరం ఆస్ట్రేలియాకు వస్తామో లేదో అని రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఆస్ట్రేలియాకు రావడం, ఇక్కడ క్రికెట్ ఆడటం నాకు చాలా ఇష్టం. 2008లో ఇదే మైదానంలో హాఫ్ సెంచరీ చేసి మ్యాచ్‌ను ముగించా. అది నాకో మధురమైన జ్ఞాపకం. మేము (రోహిత్, కోహ్లీ) ఆస్ట్రేలియాకు తిరిగి వస్తామో లేదో నాకు తెలియదు, కానీ ఇన్నేళ్లు ఇక్కడ ఆడటం సరదాగా ఉంది. ఆస్ట్రేలియాలో నాకు చాలా మంచి జ్ఞాపకాలు, చెడు జ్ఞాపకాలు ఉన్నాయి. ఇక్కడ క్రికెట్ ఆడటాన్ని ఎల్లప్పుడూ ఆస్వాదించా. మమ్మల్ని ఆదరించిన ఆస్ట్రేలియా ప్రజలకు కృతజ్ఞతలు. ఈ దేశానికి వచ్చి ఇంత పెద్ద జనసమూహం ముందు ఆడటం మాకు చాలా ఇష్టం. మా కెరీర్‌లో కొన్ని అత్యుత్తమ ఇన్నింగ్స్‌లు ఇక్కడ ఆడాం' అని రోహిత్ పేర్కొన్నాడు. చివరగా తనతోపాటు రోహిత్‌కు మద్దతుగా నిలిచిన ఆస్ట్రేలియా ఫ్యాన్స్‌కు కోహ్లీ కృతజ్ఞతలు తెలిపాడు.

# ఫోకస్






## ఒడిదుడుకుల మధ్య కొనుగోళ్ల ర్యాలీ

స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ, వాటిని తట్టుకొని ఈ వారం కొనుగోళ్ల ర్యాలీ కొనసాగింది. అమెరికా వాణిజ్య సుంకాల పెంపు, షట్‌డౌన్, ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు భారత స్టాక్ మార్కెట్లపై కొంత మేరకే ప్రభావం చూపగలిగాయి. భారత్‌అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఆశాజనకంగా సాగుతున్నాయన్న వార్తలు స్టాక్ మార్కెట్‌పై సానుకూల ప్రభావం చూపాయి. చాలా మంది విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఈ వారంలో నికర కొనుగోలుదారులుగా మారారు. రూ. 1,308 కోట్ల ప్రవాహంతో అమ్మకాల పరంపరకు ముగింపు పలికారు. మార్కెట్ ర్యాలీకి గణనీయమైన మద్దతును అందించారు. సంస్థాగత పెట్టుబడిదారులు రూ. 943 కోట్ల మూలధన ప్రవాహంతో బలమైన మద్దతును అందించడం విశేషం. ద్రవ్యోల్బణ గణాంకాలు, ఇతర కీలక ఆర్థిక గణాంకాల కారణంగా పెరిగిన అనిశ్చితితో పాటు, టారిఫ్ ఉద్రిక్తతలు కొనసాగింపు రూపాయి మారకంపై ప్రతికూలతను ప్రదర్శించింది. డాలర్ మారకం విలువ రూ. 88.70కు చేరింది. రూపాయి మారకంలో ఇదే అత్యంత కనిష్టం. ఈవారం లావాదేవీలకు చివరి రోజైన శుక్రవారం (24 అక్టోబర్) బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ)లో సెన్సెక్స్ 84,211.88 పాయింట్లు, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ)లో నిఫ్టీ 25,795.15 పాయింట్లుగానూ ముగిశాయి. వారంతంలో కొంత ప్రతికూలత తలెత్తకపోతే, ర్యాలీ మరింత మెరుగ్గా ఉండేది. బిఎస్ఇలో నిఫ్టీ 50, మిడ్‌క్యాప్ 150, స్మాల్ క్యాప్ 250 సూచీలు వరుసగా 1.81 శాతం, 2.47 శాతంగా నమోదై, 1.44 శాతం సానుకూల రాబడితో ముగిశాయి. కాగా, మధ్యప్రాచ్య ఉద్రిక్తతల మధ్య సరఫరాలో అంతరాయాలు ఏర్పడతాయనే ఆందోళనల కారణంగా బ్రెంట్ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 54.5 డాలర్లకు పెరిగాయి. దీని ప్రభావం ప్రపంచ స్టాక్ మార్కెట్లపై పడింది. భారత్ కూడా స్వల్ప మార్పులకు గురైంది. భారత మార్కెట్లలో రంగాల పరంగా మిశ్రమ ప్రదర్శనలు కనిపిస్తున్నాయి. నిఫ్టీ క్యాపిటల్ మార్కెట్లు, నిఫ్టీ ఐటీ వరుసగా 6 శాతం, 5.03 ఓశాతం లాభాలతో అగ్రస్థానంలో నిలిచాయి. రేటు తగ్గింపు ఆశలు, సాంకేతిక వ్యయం పునరుద్ధరణ, బలమైన విదేశీ పెట్టుబడుల కారణంగా ఈ ఫలితాలు కనిపించాయి.ఈ వారంలో ముఖ్యాంశాలకు నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ మరో రంగం, పండుగ సీజన్ ఆశావాదం, జిఎస్‌టి కోతల కారణంగా గత వారంతో పోలిస్తే 3.25 శాతం లాభపడింది. నిఫ్టీ హెల్త్‌కేర్ ఇండెక్స్, నిఫ్టీ ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ కూడా పెరుగుదలను నమోదు చేశాయి.

### ప్రపంచ పరిణామాలు

ఈ వారం అమెరికన్ సూచీలు నష్టాల్లో ముగిశాయి, కొనసాగుతున్న అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్, కీలకమైన ఆర్థిక డేటాను విడుదల చేయడంలో ఆలస్యం చేసింది, ఇది పెట్టుబడిదారులలో మరింత అస్థిరతను, వారంలో లాభాల బుకింగ్‌ను, మిశ్రమ ఆర్థిక సంకేతాలను సృష్టించింది. ఆసియాలో, దక్షిణ కొరియాకు చెందిన కెఒఎస్‌పిఐ 1.73 శాతం, జపాన్‌కు చెందిన నిక్కీ 1.01 శాతం చొప్పున పతనమయ్యాయి. ఎఫ్‌టిఎస్ఇ 100, జర్మనీ డిఎఎక్స్‌తో యూరోపియన్ సూచీలు వరుసగా 0.01 శాతం, 0.12 శాతం తగ్గాయి.

## బంగారం కొనుగోళ్లపై తొందర వద్దు

బంగారం ధరలు తగ్గే సూచనలు ఉన్నందున, కొనుగోళ్లపై తొందర వద్దని బులియన్ మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచ స్టాక్ మార్కెట్‌లో అనిశ్చితికి దేశంలో కొన్ని విశ్వాసాలు కూడా జతకావడంతో, బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరిన విషయం తెలిసిందే. అయితే ఆ సుదీర్ఘ ర్యాలీకి గత మూడు రోజుల పాటు ఆకస్మికంగా బ్రేకులు పడగా శుక్రవారం మళ్లీ స్వల్పంగా పెరిగాయి. రికార్డు స్థాయిలో గరిష్టాలను తాకిన పసిడి ధరలు.. పెట్టుబడిదారులు లాభాలను బుక్ చేసుకోవడం, రిస్క్ ఆస్తులైన ఈక్విటీల వైపు తిరిగి రావడంతో గత మూడు రోజులు గణనీయంగా పడిపోయాయి. పెట్టుబడిదారులు తీవ్రమైన ర్యాలీ తర్వాత లాభాలను బుక్ చేసుకోవడం కొనసాగించడం వలన, బంగారం, వెండి ధరలు సమీప భవిష్యత్తులో మరింత తగ్గే అవకాశముందని నిపుణుల అభిప్రాయం. ఈ ఏడాది బంగారం 60 శాతం, వెండి 80 శాతం లాభాన్నిస్తూ అసాధారణ ర్యాలీని ఇచ్చింది. ఇటీవలి తగ్గుదల ప్రధానంగా ఈ బలమైన పరుగు తర్వాత పెట్టుబడిదారులు లాభాలను బుక్ చేసుకోవడం వల్ల జరుగుతుంది. స్థూల ఆర్థిక పరిస్థితుల్లో పెద్ద మార్పు ఏమీ లేదు. బంగారం, వెండికి సరఫరా సమస్యలు, డిమాండ్ బలంగా కొనసాగడం, కేంద్ర బ్యాంకుల చురుకైన కొనుగోలు కొనసాగింపు ధరల స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తాయి. మార్కెట్ ఇప్పుడు మితిమీరిన ఉత్సాహం తర్వాత చల్లబడుతోంది. బంగారం ధర 4 వేల డాలర్ల నుండి 4,400 డాలర్లకు, వెండి ధర 45 డాలర్ల నుండి 55 డాలర్లకి పెరగడం మార్కెట్ పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. అయితే ఇప్పుడు ఆ పెరుగుదల బలహీనపడి, ధరలు తిరిగి సమతుల్య స్థాయికి చేరుకునే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇలావుంటే, దేశీయ మార్కెట్‌లో వెండి కిలోకు రూ.1,36,000 నుండి 1,38,000 మధ్య బలమైన మద్దతు పొందే అవకాశం ఉంది. ఇది మంచి రీఎంట్రీ జోన్‌గా మారుతుంది. బంగారం 10 గ్రాములకు రూ.1,12,000 నుండి రూ. 1,15,000 మధ్య వినియోగదారుల కొనుగోలు ఆసక్తి పెరుగుతుంది. అంటే ఈ స్థాయిలోకి వచ్చినప్పుడు కొనుగోలు మంచిదని అభిప్రాయపడుతున్నారు. ఇది ప్రస్తుత స్థాయిల కంటే దాదాపు రూ.6 వేలు నుండి రూ. 7 వేలు తక్కువ. తదుపరి రెండు త్రైమాసికాలలో సమయానుకూల దిద్దుబాట్లు, పరిమిత రాబడితో ధరలు స్థిరపడే అవకాశం ఉంది. స్వల్పకాలిక బలహీనత ఉన్నప్పటికీ, బంగారంతో పోలిస్తే వెండి మీద సానుకూల దీర్ఘకాలిక దృష్టిని నిపుణులు పేర్కొంటున్నారు.



### ఈవారం బంగారం ధరలు

ఈనెల 19వ తేదీ, ఆదివారం బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. అంటే, శనివారం నాటి ధరలే కొనసాగాయి. గ్రాము బంగారం 24 క్యారెట్లకు రూ. 13,086, 22 క్యారెట్లు రూ. 11,995గా ఉండింది. ఆ తర్వాత, సోమవారం నుంచి శనివారం వరకు నమోదైన ధరలు..

అక్టోబర్ 20: గ్రాము (24 క్యారెట్లు) రూ. 13,069 (– 17), గ్రాము (22 క్యారెట్లు) రూ. 11,980 (– 15).
అక్టోబర్ 21: గ్రాము (24 క్యారెట్లు) రూ. 13,058 (– 11), గ్రాము (22 క్యారెట్లు) రూ. 11,970 (– 10).
అక్టోబర్ 22: గ్రాము (24 క్యారెట్లు) రూ. 12,589 (– 469), గ్రాము (22 క్యారెట్లు) రూ. 11,540 (– 430).
అక్టోబర్ 23: గ్రాము (24 క్యారెట్లు) రూ. 12,508 (– 81), గ్రాము (22 క్యారెట్లు) రూ. 11,465 (– 75).
అక్టోబర్ 24: గ్రాము (24 క్యారెట్లు) రూ. 12,437 (– 71), గ్రాము (22 క్యారెట్లు) రూ. 11,400 (– 65).
అక్టోబర్ 25: గ్రాము (24 క్యారెట్లు) రూ. 12,562 (+ 125), గ్రాము (22 క్యారెట్లు) రూ. 11,515 (+ 115).

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎప్పుడిస్తారు?



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో శనివారం ఎఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. రామకృష్ణ మాట్లాడుతూ గత ఐదేండ్లుగా ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు ఎనిమిది వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో ఎంఎల్‌ఎలు, ఎంపిలు, మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ నాగులమీరా, శివ, వంశీ, గోపి, ఉపేందర్ పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం సమరం



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్:** దేశం, రాష్ట్రంలో కొనసాగుతున్న అమానుషమైనటువంటి సమానత్వం, సామాజికన్యాయంకోసం సమరంసాగించాలని డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ముభరత్ పిలుపునిచ్చారు. శనివారం తాడూరు మండలం నెల్లికుదురులో సమావేశంలో ఆయన మాట్లాడారు. 21వశతాబ్దం సైన్సుటెక్నాలజి పురోగతిచెందుతున్న ఈతరుణంలో ఇంకా అసమానతలు కొనసాగడం తోటి మనిషిని మనిషిగా గుర్తించకపోవడం అత్యంత అమానుషమన్నారు. రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్నటువంటి వారిపైన హత్యలు జరుగుతున్నాయని, పరువుహత్యలపేరుతో హింసకాండ కొనసాగుతుందని, ప్రభుత్వయంత్రాంగం ప్రేక్షకపాత్ర వహించడంతోనే ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎస్సి ఎస్టిసబ్‌ప్లాన్ నిధులను సక్రమంగా ఖర్చుచేయకుండా పక్కదారి పట్టిస్తున్నారని అందుకే దళితవాడలు, గిరిజనవాడలు అభివృద్ధికి వెనకబడుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.అర్హులైన దళితులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, దసరాకానుకగా ప్రకటించిన మహిళలకు ఇస్తామన్న నగదు, రైతుభరోసాను ఇవ్వలేదన్నారు. ఆగ్రామ నాయకులు ఊశన్న, దప్పుకృష్ణయ్య, స్వామి, కృష్ణ, రాహుల్, ఆంజనేయులు, జగన్, బసవయ్య, రామస్వామి, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

## బోగస్‌లేబర్ కార్డులు రద్దు చేయాలి




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** భవననిర్మాణ కార్మికుల బోగస్‌లేబర్‌కార్డులను రద్దుచేయాలని ఎఐటియూసి భవననిర్మాణకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాగ శ్రీనివాసులు డిమాండ్‌చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ భవననిర్మాణకార్మికులు లేబర్‌కార్డులను అసలైన కార్మికులు పొందడంలేదని, వివిధరంగాలలో పనిచేస్తున్న కార్మికులు, లేబర్‌కార్డులేనివారు వెంటనే లేబర్‌కార్డులకు దరఖాస్తుచేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా బోగస్‌కార్డులను వెంటనే రద్దు చేయాలని ఆయన తెలిపారు. లేనిపక్షంలో లేబర్‌కార్యాలయం ముందు ధర్నా చేపడుతామన్నారు. కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులుకాని వారు కూడా కార్మికులు డబ్బులకోసం ఆశపడి లేబర్‌కార్డుకోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని, అవకతవకలకు అవకాశం లేకుండా నిబంధనలు అమలుచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భవననిర్మాణ కార్మికసంఘం వర్కింగ్‌ప్రెసిడెంట్ గడ్డం బాలస్వామి, భవననిర్మాణ కార్మికులు పులిజాలకృష్ణయ్య, శంకర్, శ్రీను, లక్ష్మయ్య, బాలస్వామి, వెంకటస్వామి పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధి 'ప్రజాపక్షం'

### వార్షికోత్సవ సభలో బాగం హేమంతరావు



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య 'ప్రజాపక్షం' దినపత్రిక వారధిగా పని చేయాలని నవచేతన గవర్నింగ్ బాడీ సభ్యులు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజల దరి చేరేటట్లు చూడడంతో పాటు ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవాలన్నారు. 'ప్రజాపక్షం' దినపత్రిక ఏడవ వార్షికోత్సవ సభ శనివారంఖమ్మంలోనిప్రైవేట్‌ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం ఎడిషన్ ఇంచార్జి ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, ప్రజాపక్షం విలేకరులు, పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. హేమంతరావు మాట్లాడుతూ సమాజంలో మీడియా ఒక కీలక భూమిక పోషించాలని ఆయన కోరారు. ప్రతి అక్షరం ప్రజల పక్షమేనని ఏడు సంవత్సరాలుగా ప్రజాపక్షం రుజువు చేసుకుంటుందన్నారు. భవిష్యత్తులో సైతం ఇదే పంథాను కొనసాగించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ప్రజాపక్షం దినపత్రిక శ్రామిక జనవాణిగా నిలబడిందని వార్షికోత్సవ సందర్భంగా ఇం దుకు కారకులైన ప్రతి ఒ క్కరికిశుభాకాంక్షలు తెలు పుతున్నానని, ఇదే ఒరవడిని మున్ముందు కూడా కొనసాగించాలని కోరా రు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, ఖానాపురం హవేలీ ఏరియా సిపిఐ కార్యదర్శి ఏనుగు గాంధీ, ప్రజాపక్షం ఎడివిటి ఇంచార్జి టికె ప్రసన్నన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పి. సత్యనంద బాబు, ఆర్‌సి ఇంచార్జీలు కె. ప్రసాదరావు, వి. నాగేశ్వరారావు,కె.శ్రీనివాసరావు, బి. అశోక్, శ్రీకాంత్, సీనియర్ జర్నలిస్టులతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాపక్షం మండల రిపోర్టర్లు, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో విద్యార్థుల చదువులకు నిధుల్లేవా?

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ సీఎం రేవంత్‌రెడ్డి వద్ద ఉన్నప్పటికీ విద్యార్థుల ఫీజు బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి ప్రశ్నించారు. విద్యాశాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్నా విద్యార్థులకు ఉపయోగం లేదని స్పష్టమైందన్నారు. కమీషన్ల కోసమే ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల చదువులతో ప్రభుత్వం చెలగాటమాడుతూ రాష్ట్రంలో ఉన్నత విద్యారంగాన్ని ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందన్నారు. ప్రజాపాలన అంటే విద్యార్థుల చదువులకై నిధులువిడుదల చేయరా?అని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయి విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, కళాశాలలు తరచూ బంద్ చేస్తే విద్యార్థులు చదువులకు దూరమైనా ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీ సాక్షిగా రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పారని, విద్యార్థులకు ఓట్లు లేకపోయినా విద్యార్థుల తల్లి దండ్రులకు ఓట్లు ఉన్నాయనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకుని నవంబర్ 1 తేదీలోపు మొత్తం ఫీజు బకాయిలు విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రిని, మంత్రులను తిరగనివ్వమని హెచ్చరించారు. కళాశాలల యాజమాన్యాలు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, సీఎం రేవంత్ రడ్డి ఫీజు బకాయిలు విడుదలపై మాట తప్పారని, అసెంబ్లీ సాక్షిగా నెలకు రూ.500 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఫీజు బకాయిలు విడుదల లేక డిగ్రీ, ఇంజనీరింగ్ ఇతర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు డబ్బులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా ఇంజనీరింగ్, డిగ్రీ, పీజి కళాశాలలు తిరిగి నవంబర్ 3 నుంచి ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు కళాశాలలు నిరవధిక బంద్ చేస్తామని ప్రకటించాయని, ఇప్పటికే మూడు సార్లు బంద్ నిర్వహించారని, దీంతో విద్యార్థులు తరగతులు వెనుకబడుతున్నారని తెలిపారు. ఇప్పుడిప్పుడే ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో తరగతులు సక్రమంగా జరుగుతున్నాయని, బంద్ చేస్తే విద్యార్థుల చదువులపై ప్రభావం పడుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం కళాశాలల యాజమాన్యంతో చర్చించి విద్యార్థుల తరగతులకు ఇబ్బందులు లేకుండా బంద్ విరమించేలా, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను ఏకంగా చేసి ప్రభుత్వంపై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## పండుగలా సిపిఐ వందేళ్ల వేడుక

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన్నవెంకటరెడ్డి




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** సిపిఐ 100ఏండ్ల వేడుకను ఊరు,వాడ పండుగల జరుపుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని ఎఫ్‌సిఐ గౌడం వద్ద వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన వాల్‌పెంటింగ్‌ను మునిసిపాలిటీ సిపిఐ బృందంతోకలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో 100ఏండ్ల చరిత్ర కలిగిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. అటువంటి పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ఖమ్మం అతిథ్యం ఇస్తుండటం ఇక్కడి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి దక్కి గౌరవంగా అభివర్ణించారు. ముగింపు వేడుకల విజయంతానికై గడపగడపకు వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని సిపిఐ శాఖలకు సూచించారు. వందేండ్ల ప్రస్థానంలో సిపిఐ చేసిన పోరాటాలు, ఉద్యమాలు, వాటి ద్వారా వచ్చిన ప్రతిఫలాలను ప్రజలకు వివరించాలన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటిసురేందర్,సిపిఐమండల సమితి సభ్యుడు దండి రంగారావు, మున్సిపాలిటీ నాయకులు పాల్తియా శ్రీను, వెంపటి రాము, లగిశెట్టి రమేష్, బియ్యాలరాజు, దేవిశెట్టి రంగారావుపాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం కృషి ఫలితంగా ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లకు మోక్షం


### ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** సింగరేణిలో ఉన్న ట్రాన్స్‌ఫర్ పాలసీని మార్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) పలు మార్లు యాజ మాన్యం తో చర్చించి ఒప్పించి కార్మికుల వ్యక్తిగత, మ్యూచ్వల్, స్పౌస్, హెల్త్ గ్రౌండ్ ప్రాతి పదికన శనివారం 114మందికి ట్రాన్స్‌ఫర్ ఉత్తర్వులు ఇప్పించామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. సింగరేణిలో కార్మికులు ఎవరైతే పనిచేస్తున్న ప్రదే శంలో3సం.లసర్వీస్‌ఉండిఖాళీఉన్న ప్రాంతానికి ట్రాన్స్‌ఫర్‌కోరుకున్న వారికి, మ్యూచ్‌వల్ ట్రాన్సఫర్ పెట్టుకున్నవారికి, స్పౌస్ కేస్‌లో ఖాళీలను బట్టి, అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతూ, ఖాళీలు ఉన్న ప్రాంతానికి ట్రాన్స్‌ఫర్ కోరిన వారికి శనివారం సింగరేణి యాజమాన్యం ట్రాన్సఫర్ ఉత్తర్వులు ఇవ్వ డం జరిగిందని ఆయన పే ర్కొన్నారు. ట్రాన్స్‌ఫర్ పాలసీలో మ్యూచ్వల్ ట్రాన్సఫర్‌కి కూడా మూడు సంవత్సరాల సర్వీస్ నిబంధన ఉండేదని, ప్రస్తుతానికి మూచ్యువల్ ట్రాన్స్‌ఫర్‌పై 3 సంవత్సరాల నిబంధనను, స్పౌస్ కేసు ఖాళీల ప్రాతిపదికన వీటిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ యాజ మాన్యంతో మాట్లాడి ఒప్పించి, వారికి కూడా ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా డైరెక్ట్ ట్రాన్స్‌ఫర్స్ మూడు సంవత్సరాలు దాటిన వారికి ఖాళీల ప్రాతిపదికన వారికి కూడ ట్రాన్సఫర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ విదంగా ట్రాన్సఫర్ ఆర్డర్లు ఎఐటియుసి కృషి ఫలితంగా విడుదల అయ్యాయని ఆయన పేర్కొన్నారు.

## విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడేది ఎఐఎస్ఎఫ్

### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్‌కుమార్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** విద్యా రంగ సమస్యలపై నిరంతరం పోరాడేది అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అని జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సహస్ర జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే అతి పురాతన విద్యార్థి సంఘంలో ఒకటి దీనిని 1936 ఆగస్టు 12న లక్నోలో స్థాపించారన్నారు. ప్రారంభంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా ఇది విద్యార్థులలో దేశభక్తిని నింపిందనీ ప్రస్తుతం ఇది భారత కమ్యూనిస్టు పార్టీతో అనుబంధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై 20 నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ జిల్లా, కార్యదర్శి మంద అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య పాల్గొన్నారు.



# మహానగరి

గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## విజేతలకు అభినందన



**ప్రజాపక్షం/కేశంపేట:** రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినంధించారు. శనివారం కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామ విద్యార్థులను అభినంధించడంతోపాటు సన్మానించారు.వీఐపి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న లాలమోని లాస్యవర్ధిని వాలీబాల్ పోటీలో, లాలమోని సాయి వర్షిత్ లాంగ్ జంప్‌లో రాష్ట్ర స్థాయి పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. క్రీడలతోనే స్నేహ సంబందాలు పెరుగుతాయని, ముమ్ముందు క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పిఈటి రాజన్, గ్రంథాలయ కమిటి వైస్ చైర్మెన్ నక్క బాల్‌రాజ్ యాదవ్, రఘులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికలో బిఆర్‌ఎస్‌కు బుద్ధి చెబుతాం : జాజుల శ్రీనివాస్‌గౌడ్



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** రాష్ట్రంలో బిసిలు రౌడీలంటూ బిఆర్‌ఎస్ పార్టీ అవమానిస్తున్నదని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. నాటి ప్రొఫెసర్ జయశంకర్ సార్ నుంచి మొదలుకొని నేటి నవీన్ యాదవ్ వరకు బిఆర్‌ఎస్ నేతలు అహంకారపూరిత వ్యాఖ్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 15 బిసి సంఘాల నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న బిసి సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్‌ను బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్, ఆ పార్టీ ఎంఎల్‌ఎ సుధీర్‌రెడ్డి ఒక రౌడీ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయ నిరుద్యోగి ఉన్న కెసిఆర్‌కు తెలంగాణ భావజాల ఉద్యమాన్ని అందించిన ప్రొఫెసర్ జయశంకర్‌ను, తన సొంత ఇంటినే బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికి కేటాయించిన కొండా లక్ష్మణ్ బాపూజీని, కెసిఆర్‌కు రాజకీయంగా అండదండగా నిలిచిన టైగర్ నరేంద్ర, దేశిని చిన్న మల్లయ్య, ఈటల రాజేందర్ వరకు అవమానకర రీతిలో వ్యవహరించిన పార్టీ బిఆర్‌ఎస్ అని ధ్వజమెత్తారు. తమ వృత్తిని నమ్ముకొని నిజాయితీగా జీవిస్తున్న బిసి బిడ్డలైన చిన్న శ్రీశైలం యాదవ్, ఆయన కుమారుడు నవీన్ యాదవ్‌లను కెసిఆర్ రౌడీషీట్‌లుగా అనడం రాష్ట్రంలోని రెండున్నర కోట్ల మంది బిసిలను అవమానించడమేనన్నారు. బిసిలను రాజకీయంగా ఎదగనీయకుండా, అసెంబ్లీలో అడుగుపెట్టకుండా కెసిఆర్ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. బిసిలంతా ఏకమై ఓటు అనే ఆయుధంతో బిఆర్‌ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేశ్‌చారి, సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, నేతలు ప్రొఫెసర్ భాగయ్య, కెపి.మురళీకృష్ణ, మణి మంజరి, ధీటి మల్లయ్య, కె.జగన్నాథం, నరసింహ, సమత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముఖ్య అధికారికి 'ఆప్' వినతి



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీపై కఠినచర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డా.దిడ్డి సుధాకర్ కోరారు. శనివారం హైదరాబాద్ బిఆర్‌కె భవన్‌లో ఆప్ ప్రతినిధి బృందంతో కలిసి ఆయన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వినతిపత్రం అందజేశారు. సుధాకర్ మాట్లాడుతూ ఓటర్లను మభ్యపెట్టడానికి ప్రధాన రాజకీయ పార్టీలు బహిరంగంగా డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు ఎన్నికలకు విఘాతం కలిగిస్తాయన్నారు. వెంటనే ఎన్నికల ముఖ్యఅధికారి గట్టి నిఘా పెట్టి, ఉప ఎన్నికల సాఫీగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర నేతలు బుర్ర రాము గౌడ్, విజయ్ ముల్లంగి, ఎం.ఎ.మజీద్, జావీద్ షరీఫ్, దర్శనం రమేశ్ తదితరులు ఉన్నారు.

## 'బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారమివ్వాలి'



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదంపట్ల వేమూరి కావేరి ట్రావెల్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డా.దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. మృతిచెందిన ప్రయాణికుల బాధిత కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. శనివారం హైదరాబాద్ లోయర్‌ట్యాంక్‌బండ్ వద్ద ఆప్ ఆధ్వర్యంలో బస్సు ప్రమాద మృతులకు కొవ్వొత్తులు వెలిగించి, నివాళులర్పించారు. సుధాకర్ మాట్లాడుతూ టూరిస్టు పర్మిట్ రిజిస్ట్రేషన్ చేసిన బస్సులను రెగ్యులర్‌గా నడిపేందుకు రాష్ట్ర రవాణా శాఖ అనుమతి ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. ఆప్ నేతలు బుర్ర రాముగౌడ్, విజయ్ మల్లంగి, హేమ జిల్లోజు, జీవీద్ షరీఫ్,దర్శనం రమేశ్, రమ్యగౌడ్, రాకేశ్‌సింగ్ పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే పనులు పూర్తి



**ప్రజాపక్షం/గండిపేట:** నార్సింగి మునిసిపాలిటీ పరిధి మంచిరేవులలో రూ.9.55 కోట్ల వ్యయంతో సిసి రోడ్లను మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని, దీని కోసం అధికారులతో పాటు నాయకులు ఎంతో సహకరించారని ఆయన అన్నారు. కొన్ని పనులు మిగిలి ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసుకుందామని ఆయన తెలిపారు.కమిషనర్‌కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పేదల కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని ఆయన కొనియాడారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారం తో నార్సింగి మున్సిపల్ ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి అగ్రికల్చర్ మార్కెట్ ఛైర్మన్ కోట వేణు గౌడ్, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణ మోహన్ రెడ్డి,డిఈఈ,నరేష్ కుమార్, ఏఈ.శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ యాదవ్,మాజీ చైర్ పర్సన్ ఎం. నాగపూర్ణ శ్రీనివాస్, మాజీ వైస్ ఛైర్మన్ జి. వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్స్‌జి.శివారెడ్డి,ఉషారాణి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిజర్వేషన్ అమలుకు పోరాటం



**ప్రజాపక్షం/షాబాద్:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేంత వరకు పోరాటం చేస్తామని షాబాద్ మండల బిసి నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం షాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరహర దీక్షలు కొనసాగిస్తున్న నాయకులకు షాబాద్ మండల గౌడ సంఘంసభ్యులు సంఘీబావంతెలిపారు.అనంతరం ఎడ్ల బండితో సర్వాయి పాపన్న వేషధారణతో నిరసన వ్యక్తం చేశారు.

## హై-రైజ్ రెసిడెన్షియల్ బిల్డింగ్స్‌లో..

# ఫైర్ డిజి ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** అగ్నిప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా ఫైర్ భద్రతా చర్యలు తీసుకోవాలని తెలంగాణ అగ్నిమాపక శాఖ డిజి విక్రమ్‌సింగ్ మాన్ బిల్డర్లను ఆదేశించారు. ఇటీవలే కొత్తగా అగ్నిమాపక డిజిగా బాధ్యతలు చేపట్టిన విక్రమ్‌సింగ్ మాన్ శనివారం హైదరాబాద్‌లోని తెల్లాపూర్‌లో హైరైజ్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో రిజినల్ ఫైర్ ఆఫీసర్ హరినాథ్‌రెడ్డి, సంగారెడ్డి డిఎఫ్ఒ నాగేశ్వర్‌రావుతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఫైర్ సేఫ్టీ వ్యవస్థలను, ఫైర్ పంప్స్, స్ప్రింక్లర్ సిస్టమ్స్,స్మోక్‌డిటెక్టర్లు,మాన్యువల్ కాల్ పాయింట్లు,ఎమర్జెన్సీ ఎగ్జిట్లను పరిశీలించారు. ప్రస్తుత వ్యవస్థలు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, నివాసితుల భద్రతను మరింత మెరుగుపరిచేందుకు ఆయన ఈ క్రింది సూచనలు చేశారు.

–ఫైర్ పంప్ రూమ్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, లైవ్ ఫుటేజ్ ను ఫైర్ కమాండ్ సెంటర్కు లింక్ చేయాలి.

–బిల్డింగ్ లో ముఖ్యమైన ప్రదేశాల్లో ఆటోమేటెడ్ ఎక్స్ టర్నల్ డెఫిబ్రిలేటర్స్ (ఎఇడిఎస్) ఏర్పాటు చేసి, సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి.

–బిల్డింగ్ మేనేజ్ మెంట్ సిస్టమ్ (బిఎంఎస్) మరియు ఫైర్ కమాండ్ రూమ్ ను కలిపి, మానిటరింగ్ మరియు ఎమర్జెన్సీ రెస్పాన్స్ వేగంగా చేయాలి.

–ప్రతి మాన్యువల్ కాల్ పాయింట్ పక్కన స్పష్టమైన సైనేజీ ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఉపయోగించాల్సిన అవసరాన్ని తెలియజేయాలి.

–కేబుల్ డక్ట్స్, సర్వీస్ షాఫ్ట్స్ వంటి అన్ని హారిజాంటల్ మరియు వెర్టికల్ ఓపెనింగ్స్ ను సర్టిఫైడ్ ఫైర్ స్టాప్ లేదా సిలెంట్ మెటీరియల్స్‌తో మూసివేయాలి.

–రెగ్యులర్ ఎవాక్యుయేషన్ డ్రిల్స్ నిర్వహించి, నివాసితులకు ఫస్ట్ ఎయిడ్ ఫైర్ సైటింగ్ ఎక్విప్మెంట్ వినియోగంపై శిక్షణ ఇవ్వాలి.

–ఎమర్జెన్సీఎగ్జిట్లు ఎప్పుడూ అడ్డంకులు లేకుండా, వెలుతురు అన్నివిధాలుగాఉండేలా చూసుకోవాలి.

## లేజిస్లేచర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా హైకోర్ట్ న్యాయవాది తులసి రాజ్ గోకుల్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ లేజిస్లేచర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా హైకోర్ట్ న్యాయవాది తులసి రాజ్ గోకుల్ నియమితులయ్యారు.లేజిస్లేచర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా తులసిరాజ్ గోకుల్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన శాసనసభస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైకోర్టు న్యాయవాదిగా తులసి రాజ్ గోకుల్ అనుభవం, ఆయన సలహాలు లేజిస్లేటివ్ పాలనా వ్యవహారాలలో ఉపయోగపడుతాయని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, లేజిస్లేటివ్ సెక్రెటరీ డాక్టర్, వి. నరసింహా చార్యులు తెలిపారు. తులసి రాజ్ గోకుల్‌ను వారు అభినంధించారు.వికారాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన తులసి రాజ్ గోకుల్ నిజాం కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ ను, పడాల రామిరెడ్డి లా కాలేజీలో లా కోర్స్‌ను పూర్తి చేశారు.ఆయన గత 30 సంవత్సరాలుగా న్యాయవాదిగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ హైకోర్టులలో ప్రాక్టీస్ చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధమైన, శాసన వ్యవహారాలలో తులసి రాజ్ గోకుల్‌కు నిష్టాతునిగా పేరు ఉన్నది.

## గోరక్షకులపై కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** గోరక్షకులపై కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ హిందూ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శనివారం షాద్‌నగర్ ముఖ్యకూడలిలో దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతోపాటు తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నేతలు మాట్లాడుతూ సమాజంలో అశాంతి నెలకొల్పాలని, అలజడులు సృష్టించాలని చూస్తున్న ఎంఐఎంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో తుపాకుల కాల్పుల సంఘటనలు వరుసగా జరుగుతున్నాయని, ఇది ఏమాత్రం తెలంగాణ సమాజానికి మంచిది కాదని, దుండగుడు ఇబ్రహీంను తక్షణమే అదుపులోకి తీసుకొని ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నేతలు చెట్ల వెంకటేష్, గూడెం రమేష్, ప్యాట వంశీ, శ్రీనివాస్ చారి, పసులోటి శ్రావణ్, సల్ల మహేష్, కుడుముల బాలరాజ్, అశోక్, శ్రీనాథ్, సందీప్, రామకృష్ణ, మనోహర్, వరప్రసాద్, రాజు చారిలు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు శ్యామలాదేవికి సన్మానం



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి:** గచ్చిబౌలి డివిజన్ పరిధీలోని ఖాజాగూడలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసి పదవి విరమణ పొందిన శ్యామల దేవిని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు శ్యామలదేవి 36 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితంలో విధ్యార్థుల అభివృద్ధి కొరకు ఆమె చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్ళు విచ్చేసి శ్యామల దేవికి ఘనంగా విడ్కోలు పలికారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా పిఆర్‌టియూ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, పిఆర్‌టియూ మండల అధ్యక్షులు హనుమంతు, ప్రదానకార్యదర్శి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివరాజు, నరహరి, రాంభూపాల్‌రెడ్డి, మాణిక్యం, శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ సేవలు అపూర్వం

### ఎస్‌బిఐ ఎజియం విజయలక్ష్మి



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** హోప్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరువ లేనివని ఎస్‌బిఐ (ఎజియం )అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయలక్ష్మి తెలిపారు. శనివారం హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి విజయలక్ష్మి విచ్చేసి హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్ కుమార్‌తో కలసి ప్రజలకు అన్నదాన వితరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండా విజయ్ కుమార్ సమాజంలో తన వంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్నదానంతో పాటు అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపున్నానని తెలిపారు. ప్రతి శనివారం హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హోప్ ఫౌండేషన్ కార్యలయం వద్ద చేపడుతున్న అన్నదాన కార్యక్రమం 155 వారాలుగా నిరంతరం కొనసాగుతూ వస్తున్నామని, ఈ రోజున కురిసిన వర్షానికి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నదాన కార్యక్రమంలో ప్రజలు అధిక పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న స్కూల్ బస్సు.. యువకుడు మృతి



**ప్రజాపక్షం/తుర్కయంజాల్ :** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల సమీపంలో శనివారం సాయంత్రంఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.సంఘటన సంబంధించి స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆదిబటప్లోలీస్ స్టేషన్ పరిధిలోని రావిర్యాల గ్రామం వాండరస్లమీపంలోని ఔటర్ సర్వీస్ రోడ్డు పై హన్మకొండ జిల్లా,ధర్మసాగర్ మండలం,నర్సింగ్ రావుగ్రామం,ప్రకాష్ నగర్ కు చెందిన బండారి వినోద్ (22)ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా వినోద్ బైక్‌పై తుక్కుగూడ వైపు వెళ్తుండగా అదే సమయంలో ఓ ప్రైవేటు స్కూల్ కు చెందిన బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొన్నాడు. ఈ ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న ఫోటోగ్రాఫర్ బండారి వినోద్(22)అనే యువకుడికి తలకు,ఇతర భాగాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.దీంతో సమాచారం అందుకున్న ఆదిభట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. యువకుడి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# రోగుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

### వైద్యురాలి నిర్లక్ష్యం..కమిషనర్ అదేశాలతో మొదలైన విచారణ

### -మా అక్కకు న్యాయం చేయాలంటూ జర్నలిస్ట్ ధర్నా



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు సెల్‌ఫోన్‌పై చూపిస్తున్న శ్రద్ధ రోగులపై చూపించడం లేదని బందువులు చేసిన ఫిర్యాదుపై ఇరువురిని విచారించారు. శనివారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ అదేశాలతో రంగారెడ్డి జిల్లా (డిసిహెచ్‌ఎస్) డాక్టర్ అనురాగినిరెడ్డి ఆధ్వర్యంలో విచారణ కమిటి సభ్యులు చేరుకొని డాక్టర్ సుప్రజతోపాటు బాధితురాలు లావణ్య తమ్ముడు జర్నలిస్టు సత్యనారాయణను వేర్వేరుగా విచారించారు. ఈనెల 17వ తేది సాయంత్రం షాద్‌నగర్ పట్టణలోని పరిగి రోడ్డులో ఆర్‌టిసి బస్సు దిగుతున్న సమయంలో కె.లావణ్య అనే మహిళ అకస్మత్తుగా కిందపడి తలకు బలమైన గాయం కావడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్తే అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్ సుప్రజా లావణ్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా సెల్‌ఫోన్‌లో నిమగ్నమై రోగుల బందువులపైనే తిరగబడిందని వచ్చి ఫిర్యాతోనే విచారణ చేస్తున్నామని డాక్టర్ అనురాగినిరెడ్డి తెలిపారు. తలకు బలమైన గాయమైందని, రెండు సార్లు వాంతులు అవుతున్నాయని, నోటి నుండి బ్లెడ్ వస్తుందని చేబిటి ఇన్‌జక్షన్ ఇచ్చి తగ్గుతుంది..ఇంటికి తీసుకువెళ్ళండి అని చెప్పి సెల్‌ఫోన్‌లో నిమగ్నమైందని బాధితురాలి తమ్ముడు జర్నలిస్టు సత్యనారాయణ ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని డాక్టర్ అనురాగినిరెడ్డి హెచ్చరించారు. డాక్టర్ సుప్రజాతోపాటు జర్నలిస్టు సత్యనారాయణను వేర్వేరుగా విచారణ చేసి స్టేట్‌మెంట్ రికార్డు చేశామని, తదుపరి నివేధిక తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్‌కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. తుది నిర్ణయం కమీషనర్ తీసుకుంటారని పేర్కొన్నారు.



### నిర్లక్ష్యం వహించిన వైద్యులను సస్పెండ్ చేయాలి

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు శనివారం జర్నలిస్టు సత్యనారాయణ ధర్నా చేశారు. ప్రాణాపా స్థితిలో ఉన్న మా అక్క లావణ్యను ఆసుపత్రికి తీసుకువస్తే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వైద్యురాలు నిర్లక్ష్యంపై అనుమానం వచ్చి ప్రైవేట్ స్కానింగ్ సెంటర్‌కు తీసుకువెళ్ళి వైద్య పరీక్షలు చేయిస్తే తలలో రక్తం గడ్డ కట్టిందని, తీవ్ర గాయమైందని వివరించారని తెలిపారు. ప్రజల ప్రాణాలు అంటే ప్రభుత్వ వైద్యులకు లెక్కలేకుండా పోయిందని, సెల్‌ఫోన్‌పై చూపిస్తున్న శ్రద్ధ రోగులపై చూపించడం లేదని మండిపడ్డారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యురాలిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మా అక్కకు జరిగిన అన్యాయం మరోకరికి జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని పేర్కొన్నారు.

## ఓఆర్ఆర్ వద్ద ట్రావెల్స్ బస్సు బోల్తా..



**హైదరాబాద్ :** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటనను మరువకముందే హైదరాబాద్‌లో పెద్దఅంబర్‌పేట ఓఆర్ఆర్‌పై మరో ప్రైవేట్ బస్సు బోల్తా (పడింది. ఈ ఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. ఎపి 39 యుపి 1963 నంబరు గల 'న్యూగో' అనే ఎలక్ట్రికల్ ట్రావెల్ బస్సు మియాపూర్ నుంచి గుంటూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులున్నారు. గాయపడ్డ క్షతగాత్రులను డిఆర్‌డిఒ, హయాత్‌నగర్‌లో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఆంజనేయుని ఆశీస్సులు ఉండాలి

**ప్రజాపక్షం/కొత్తూరు:** ఆంజనేయస్వామి అశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు కొత్తూరు మాజీ ఎంపిపి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శనివారం కొత్తూరు మండలం మల్లాపూర్ తండాలో మాజీ ఉప సర్పంచ్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో గణపతి హోమం, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన (శిఖర ప్రతిష్ట) కలశ పూజ కార్యక్రమానికి మాజీ ఎంపిపి మధుసూదన్‌రెడ్డి దంపతులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పిన్నింటి హరిత మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. మాజీ ఎంపిపి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయాన్ని రూ.8లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు.ఆంజనేయ అశీస్సులతో పాడి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచులు రవినాయక్, కాట్న రాజు, సింగిల్ విండో డైరెక్టర్ చిర్ర రాజు, పాండునాయక్, దశరథ్ నాయక్, మాన్యనాయక్,తుల్చానాయక్,శంకర్‌నాయక్,రవినాయక్, సోమ్లానాయక్, లక్ష్మణ్‌నాయక్, రాజు నాయక్, పీర్యానాయక్, నరేష్ నాయక్, తులసిరాం నాయక్, మహేందర్ నాయక్, జగన్‌నాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో 249 దుకాణాలకు దరఖాస్తులు 16381

### అక్టోబర్ 27 లాటరీ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేసిన ఎక్సైజ్ అధికారులు

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** జిల్లాలోని మద్యం దుకాణాలకు లైసెన్స్‌లను కేటాయించేందుకు సోమవారం శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ లో లాటరీ ప్రక్రియను నిర్వహించనున్నారు.దీని కోసం సంబంధించి ఎక్సైజ్,పోలీసు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ పి.దశరథ శనివారం లాటరీ ద్వారా నిర్వహించే ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం పర్యవేక్షించారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. జిల్లాలోని మొత్తం 249 మద్యం దుకాణాలకు 16,381 దరఖాస్తులు అందాయి.జిల్లాలోని శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ పరిధిలో 111 దుకాణాలకు 8,536,సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ పరిధిలోని 138 దుకాణాలకు గాను 7,845 దరఖాస్తులు అందాయని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ పి.దశరథ. వివరించారు.సోమవారం సోమవారం శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ నారాయణ రెడ్డి లాటరీ పద్ధతిలో లైసెన్స్ దారులను ఎంపిక చేయనున్నారు.మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ శంషాబాద్ సూపరిండెంట్ కృష్ణప్రియ, సరూర్‌నగర్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ ఉజ్వలా రెడ్డి,ఇతర ఎక్సైజ్,పోలీసు అధికారులు అవసరమైన ఏర్పాటలో నిమగ్నమయ్యారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## ఘనంగా సదర్ ఉత్సవాలు



**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** ఘనంగా సదర్ ఉత్సవాలు చౌదరిగూడ గ్రామంలో కొత్తబాల్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ ఈటెల రాజేందర్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,గోంగళ్ళ బాలేష్‌లు పాల్గోన్నారు.యాదవ సంఘం నాయకులు వివిధ దున్నరాజులను అందంగా ముస్తాబు చేసి విన్యాసాలు నిర్వహించి అలయ్ బాలయ్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు దున్నపోతుల విన్యాసాలను తిలకించారు.

## అభ్యర్థులు ఇసి పాటించాలి
### ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్‌లాల్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీ చేసే అభ్యర్థులు కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, నిబంధనలను తప్పక పాటించాలని వ్యయ పరిశీలకుడు సంజీవ్ కుమార్ లాల్ అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శనివారం ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారితో కలిసి వ్యయ పరిశీలకులు సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలో పోటీ చేసే ప్రతి అభ్యర్థి అసెంబ్లీ ఎన్నికల ఖర్చు గరిష్ఠ పరిమితి రూ.40లక్షలు అని తెలిపారు. ఎన్నికల్లో అభ్యర్థులు ప్రచారానికి చేసే ప్రతి పైసాను ఎన్నికల సంఘంకు తెలుపాలన్నారు. ఖర్చులకు సంబంధించి అభ్యర్థులు పక్కగా డాక్యుమెంటేషన్ చేసుకోవాలన్నారు. ఖర్చుల వివరాలు నిర్దిష్ట గడువులోపు ఎన్నికల సంఘానికి సమర్పించాలని సూచించారు. వ్యయ పరిశీలకులే అందరు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల ఖాతాలను పర్యవేక్షిస్తారన్నారు. ఈసిఐ నిబంధనలకు విరుద్ధంగా ఖర్చులు చేస్తే బాధ్యులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చిన హైడ్రా



**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :**పోచారం మున్సిపాలిటీ ప్రతాప్‌సింగారంలో హైడ్రా అధికారులు మున్సిపల్ అధికారులు సంయుక్తంగా జెసిబిలతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.ప్రతాప్‌సింగారం సర్వేనంబర్లు 315, 316,317 భవానీనగర్(బుచ్చిరెడ్డి వెంచర్) లే అవుట్‌లోని 614 ఎకరాల్లో ఉన్న 88 ప్లాట్లను మధుసూదన్ రెడ్డి అక్రమించి చుట్టూ ప్రహరీ నిర్మించాడు. గతంలో ప్లాట్ల బాధితులు పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగి ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. ఇటీవల బాధితులు తిరిగిహైడ్రా అధికాలను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో ఉదయం హైడ్రా పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మించిన ప్రహరీని కూల్చివేశారు.

## జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మేడ్చల్ జిల్లా ఉమ్మడి శామీర్‌పేట మండలానికి చెందిన నలుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి టెన్నిస్, వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరి శివ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ హైద్రాబాద్‌లోని హయత్‌నగర్ హైకోర్టు కమ్యూనిటీ గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జాతీయ టెన్నిస్, వాలీబాల్ పోటీలకు జగ్గంగూడకు చెందిన ప్రశాంత్, కొల్తూర్‌కు చెందిన రాము, మహిళల విభాగంలో అక్షిత, శ్రావణిలు ఎంపికయ్యారని చెప్పారు. నవంబర్ 14–16 వరకు జరుగబోయే జాతీయ స్థాయి టెన్నిస్, వాలీబాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

## రెడిమిక్స్ వాహనాలకు జరిమానాలు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లిలో ప్రధాన రోడ్డుపై రెడిమిక్స్ వాహనాలు ఇష్టానుసారంగా వెళ్లడంతో సిమెంట్, కంకర రోడ్డుపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయని మూడుచింతలపల్లి మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ మోహన్‌సింగ్ అన్నారు. శనివారం ఎంసిపల్లి ప్రధాన చౌరస్తాలో సుమారు 20 వాహనాలు సిమెంట్ కంకర మిక్సింగ్ లోడ్‌తో వెళ్తున్న వాహనాలు రోడ్డుపై పడటంతో గమనించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ మోహన్‌సింగ్, సూపర్‌వైజర్ ప్రవీణ్, గ్రామస్థులు వాహనాలు ఆపి రూ.20వేలు జరిమానాలు విధించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో చర్యలు చేపట్టామని అన్నారు. ఈ రోడ్డుపై కంకర పడటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడానికి రెడిమిక్స్ వాహనాలకు జరిమానాలు విధించామని చెప్పారు.

## ఫ్లాగ్ డే సందర్భంగా సైకిల్ ర్యాలీ



**ప్రజాపక్షం/చర్లపల్లి:** పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ చర్లపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది,శాంతి నికేతన్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఇసీనగర్ నుండి పెద్ద చర్లపల్లి వరకు సైకిల్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐ సుధాకర్,ఎస్ఐలు,ఏఎస్ఐ,సిబ్బంది,శాంతి నికేతన్ స్కూల్ 60 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కీసర పిఎస్ పరిధిలో...**

పోలీస్ అమరవీరుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కీసర అరుంధతి పాఠశాల విద్యార్థులతో కలసి కీసర పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించి కీసర ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరులకు క్యాండిల్స్‌తో పోలీసులు,విద్యార్థులు నివాళులర్పించారు.ఇందులో ఎస్ఐలు నాగరాజ్,లక్ష్మ ణ్,స్థానికులు కర్రె గణేష్,మోహన్‌లాల్ చౌదరి, అరుంధతి,పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లకు ఇ-వేలం

### కుర్మల్ గుడ, బహదూర్ పల్లి, తొర్రూర్‌లలో మొత్తం 167 ప్లాట్ల విక్రయం
### ఈ నెల 28, 30వ తేదీ వరకు వేలం నిర్వహణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి వివాదాలు లేని నివాసయోగ్యమైన ఓపెన్ ప్లాట్లను ఇవేలం ద్వారా నిర్వహించడానికి తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసింది. తమ అభిరుచులకు అనుగుణంగా ఇంటిని నిర్మించేందుకు అనువుగా ఉన్న స్థలాలను (ప్లాట్లను) కొనుగోలు చేయడానికి ఇది మరో చక్కటి అవకాశం అని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని కుర్మల్ గుడ, తొర్రూర్, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని బహదూర్ పల్లి ప్రాంతాల్లోని మొత్తం 167 ప్లాట్లకు ఈనెల 28 నుంచి 30 వ తేదీ వరకు 3 రోజుల పాటు ఈవేలం ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తొర్రూర్ లో 200500 చదరపు గజాల విస్తీర్ణంలోని 120 ప్లాట్లకు, కుర్మల్ గుడలో 200నుంచి 300 చ. గజాల విస్తీర్ణం లోని 29 ప్లాట్లు, అలాగే బహదూర్ పల్లిలో 200 నుంచి 1000 చ. గజాల విస్తీర్ణంలోని 18 ప్లాట్లను ఈవేలం ద్వారా విక్రయిస్తున్నామన్నా రు.

ఈ ప్రాంతాల్లోని ప్లాట్లకు గతంలో బహిరంగ వేలం నిర్వహించగా, ప్రస్తుతం ఈవేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించామన్నారు. ఈ వేలం ద్వారా స్థలాలను కొనుగోలు చేయాలనుకునే వారు ముందుగా ఆన్ లైన్ లో ఎంఎస్‌టిసి పోర్టల్ లో రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు. ఈ వేలం పాటల్లో పాల్గొంటున్న బిడ్డర్ల వివరాలు, బిడ్డింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎవరికీ తెలియవని, అందువల్ల కొనుగోలు దారులు స్వేచ్ఛగా వేలం ప్రక్రియలో పాల్గొని నచ్చిన ధరకు స్థలాలను కొనుగోలు చేయవచ్చాని ఆయన వెల్లడించారు. ఈ ప్లాట్లన్నీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించబడిన, అభివృద్ధి చెందిన లే అవుట్లలో ఉన్నాయన్నారు. తొర్రూర్ లో సుమారు 100 ఓపెన్ ప్లాట్ల విక్రయానికి గతంలో నిర్వహించిన వేలం ప్రక్రియలో చదరపు గజం భూమి ధర గరిష్టంగా రూ 67.500 వేల వరకు పలికి ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయినప్పటికీ ప్రస్తుత నోటిఫికేషన్ లో చదరపు గజానికి కనీస ధర రూ.25 వేలు గాను నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కుర్మల్ గుడలో సైతం గతంలో చ.గజానికి సుమారు రూ.29 వేల ధర పలికినప్పటికీ ప్రస్తుత కనీస ధర రూ.20 వేలుగా నిర్ధారించగా, బహదూర్ పలిల్లో సైతం గతంలో ఆఫ్ సెట్ ధర కంటే చాలా అధికంగా రూ.47 వేల వరకు చ.గజం ధర పలికినా గతంలోని కనీస ధరలకే (కార్నర్ ప్లాట్లు రూ.30 వేలు, ఇతర ప్లాట్లకు రూ.27 వేలు) ప్రస్తుతం కూడా విక్రయిస్తున్నట్లు ప్రకటించారు.

**ఈ-వేలం షెడ్యూల్ :**

కుర్మల్ గుడ, బహదూర్ పల్లిలోని ని ప్లాట్లకు ఎంఎస్‌టిసి పోర్టర్ లో రిజిస్ట్రేషన్ కు చివరి తేదీ ఈ నెల 27 కాగా 28 వ తేదీ ఉదయం కుర్మల్ గుడ లోని 29 ప్లాట్లకు, మధ్యాహ్నం బహదూర్ పల్లి లోని 18ప్లాట్లకు ఈవేలం నిర్వహించనున్నారు. అలాగే తొర్రూర్ లోని 120 ప్లాట్ల కొనుగోలు దారులు 28 వ తేదీ నాటికి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వీటికి సంబంధించి 29, 30 తేదీల్లో ఒక్కో సెషన్ లో 30 ప్లాట్లు చొప్పున మొత్తం నాలుగు సెషన్స్ లలో వేలం నిర్వహించనున్నారు. పూర్తి వివరాలు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ వెబ్ సైట్ www.swagruha.telnagana.gov.in లో చూడవచ్చని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం వెల్లడించారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై నిరంతర తనిఖీలు : సిపిఐ




**ప్రజాపక్షం/ఉప్పల్ :** కర్నూలులో జరిగిన ఘోర బస్సు ప్రమాదం నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపట్టిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) నాయకులు ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుం డా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. శనివారం ఉప్పల్ ఆర్‌టిఏ కార్యాలయంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్ రెడ్డికి సిపిఐ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్యప్రసాద్, మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలు నిబంధనలు ఉల్లంఘిస్తూ బస్సులను నడపడం ఆందోళన కలిగించే విషయం అని పేర్కొన్నారు. నకిలీ రిజిస్ట్రేషన్లు, సరైన లైసెన్స్ లేకుండా డ్రైవర్లను నియమించుకోవడం,ఇతర రాష్ట్రాల పర్మిట్లతో బస్సులు నడిపించడం వంటి గణనీయమైన ఉల్లంఘనలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలని, ప్రైవేట్ యాజమాన్యాలను పిలిపించి తగు సూచనలు చేయాలని కోరారు. రాబోయే రోజులలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ కార్యకలాపాలపై నిఘా కొనసాగించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ ఉప్పల్ మండల సహాయ కార్యదర్శి బషీర్ అలీ, కౌన్సిల్ సభ్యులు రాములు,మల్లేష్ మేడిపల్లి సభ్యులు బాపు రాజు, మహేష్, జి.ఐలయ్య,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**దుండిగల్‌లో:** కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం చాలా బాధాకరమని దానికి గల కారణం ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరే. కాబట్టి వెంటనే అలాంటి ట్రావెల్స్ మన పరిధిలో ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవలని సిపిఐ ఆధ్వర్యంలో సుచిత్ర లో గల ఆర్‌టిఏ కార్యాలయంలో అధికారి రఘునందన్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, కర్నూల్ సంఘటన చాలా బాధాకరమని, ఆ ప్రమాద సంఘటనతోనైనా అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ చేసే మోసాలను గ్రహించి మరోసారి ఇలాంటి ప్రమాదం జరగకుండా ఇక్కడి ట్రావెల్స్ యాజమాన్యాలను పిలిపించి తగు సూచనలు చెయ్యాలని, ఎవ్వరూ కూడా నకిలీ రిజిస్ట్రేషన్ లేకుండా నకిలీ లైసెన్స్ గల డ్రైవర్లను పెట్టకుండా, ఇతర రాష్ట్రాల పర్మిషన్ తో ఇక్కడ నడపకుండా చెయ్యాలని కోరారు. రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ పై నిఘా ఉంచి అవకతవకలు లేకుండా చూస్తామని దానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, మండలం కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్, నాయకులు కిష్టయ్య, గోపిలు పాల్గొన్నారు.

## ఖైదీల వ్యవసాయ క్షేత్రంలో వనమహోత్సవం




**ప్రజాపక్షం/చర్లపల్లి:** భావితరాల భవిష్యత్తు కోసం మొక్కలు నాటుదామని తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా అన్నారు.శనివారం చర్లపల్లి ఖైదీల వ్యవసాయ క్షేత్రం(పిఏసి)లో తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమాన్ని జైళ్ల శాఖ ఐజి సౌమ్యమిశ్రా,ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ,జిల్లా అటవీ అధికారి వేణుమాధవరావు,ఉద్యాన శాఖ జాయింట్ సెక్రెటరీ బాబు,కాప్రా డిసి జగన్,జిల్లా మత్సశాఖ అధికారి సుకీర్త,ఫారెస్టు ఆఫీసర్ విష్ణువర్ధన్‌రావుతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మొక్కలు నాటిన అనంతరం జైలు రెండు చెరువులలో చేప పిల్లలను వదిలారు.ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పచ్చదన అభివృద్ధిని భవిష్యత్తు తరాలకు అందిందామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐజి మురళీబాబు,హైదరాబాద్, వరంగల్ రేంజ్ డిఐజిలు శ్రీనివాస్, సంపత్, జైలు పర్యవేక్షణాధికారులు శివకుమార్ గౌడ్,కాళిదాస్,సికా ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జైన విగ్రహాలు పరిరక్షిస్తాం
### కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం/నవాబుపేట్:** వికారాబాద్ జిల్లా, నవాబ్‌పేట మండలం,ఎల్లకొండ గ్రామంలోని శివ పార్వతుల దేవాలయంలో ఉన్న పురాతన జైన విగ్రహాల ను పరిరక్షిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం ఆయన ఎల్లకొండశివాలయాన్ని సందర్శించి శివ పార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శివాలయంలో ఉన్న వందల ఏళ్ల నాటి జైన విగ్రహాలను పరిశీలించిన అనంతరం ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ, ఎంతో ప్రాముఖ్యత ఉన్న జైన విగ్రహాలు పూజకు నోచుకోకుం డా ఉండిపోవడం బాధాకరమని అన్నారు. గ్రామంలో జైన మతస్థులు లేకపోవడం, ఆ విగ్రహాలకు పూజ విధానాలు జైన్ల పద్ధతిలో ఉంటాయన్నారు. అందువల్ల ఆ విగ్రహాల ప్రాముఖ్యతను అందరికి తెలిసేలా జైన మతస్థులు ఉన్న చోటికి లేదా హైద్రాబాద్ కు తరలిస్తే బాగుంటుందని, జైన మతస్థులు ఉండే చోట ఆ విగ్రహాలు ఉంటె వారి పద్ధతి ప్రకారం ప్రక్షాళన చేసి పూజలు నిర్వహిస్తారని, అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇందుకు గ్రామ పెద్దలు స్పందిస్తూ అతి పురాతన దేవాలయము అయినందున విగ్రహాలను తరలించరాదని కలెక్టర్ ను కోరా రు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ, గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు జైన్ విగ్రహాల నిర్వహణకు కృషి చేయాలని కల్లెక్టర్ ను కోరారు. అనంతరము గ్రామ పరిసరాల్లో ఉన్న పురాతన దేవాలయాన్ని, మరియు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉన్న జైన్ మతస్థుల విగ్రహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమమలో ఏంపిడిఓ అనురాధ,తహసిల్దార్ బుచ్చయ్య, ఆలయ చైర్మెన్ పటోళ్ళ భరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, మండల నాయకులు,గ్రామ ప్రజలు,తదితరలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి
### ఎంఇఒ వెంకట్

**ప్రజాపక్షం/దోమ:** పరిగి నియోజకరవ్గంలోని దోమ మండల కేంద్రంలో కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంపీడిఓతో కలిసి గ్యామా ఎంఈఓ వెంకట్ సందర్శించారు. విద్యార్థుల హాజరు మధ్యహ్న భోజన నాణ్యత వసతి గృహ పరిశుభ్రత్త పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల ప్రాగణంలో పరిశుభ్రాత పాటించాలన్నారు. బోదన అందించాలని తెలిపారు. విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అంధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు .ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌గా ఆర్‌డిఒ వాసుచంద్ర



**ప్రజాపక్షం/వికారాబాద్ :** డిప్యూటీ కలెక్టర్ గా వికారాబాద్ అర్‌డిఓ వాసుచంద్ర పదోన్నతి పొందిన సందర్భంగా వికారాబాద్ పిఎస్‌హెచ్‌ఎంఎ అధ్యక్షులు తుప్పలి అనంద్ కుమార్ , ఎమ్మెర్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంటకరాములు ,వికారాబాద్ .ఇల్లా మాల మహనాడు నాయకలు కొత్తపల్లి శ్రీనివాస్ కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంలు తెలిపారు.



## రైస్ మిల్లర్లు ఈ నెల 30వరకు బ్యాంకు గ్యారంటీలను అందజేయాలి
### అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**ప్రజాపక్షం /వికారాబాద్ :** రైస్ మిల్లర్లు అక్టోబర్ 30లోపు బ్యాంకు గ్యారంటీలను అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో బ్యాంకు ,అగ్రిమెంట్లు ,ఖరీఫ్ కు సంబంధించిన ఏఎంఆర్ తదితర అంశాలపై రైస్ మిల్లర్లు ,పౌరసరఫరాల అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయాన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు అందరూ 100శాతం బ్యాంక్ గ్యారంటీలతో పాటు అగ్రిమెంట్లను అందజేయాలని 202425 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ ను నవంబర్ 12లోపు పూర్తి చేయాలని అయాన తెలిపారు. జిల్లాలో లక్ష15వేల మెట్రిక్ టన్నులు ధాన్యము సిద్దంగా ఉండాలని అందుకు అనుణంగా ఏర్పాటు సమకూర్చకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సమకూర్చుకోవాలపి అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం జిలిల్లా మేనేజర్ మోహర్ ,కృష్ణ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు బాలేశ్వర్ గుప్త , శ్రీధరరెడ్డి , రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్ తదితరులు పాల్గోన్నారు.



## దశల వారీగా అభివృద్ధి : ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కాప్రా :** నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను పూర్తి స్థాయిలోదశల వారీగా అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం మల్లాపూర్ డివిజన్ పరిధిలో జలమండలి నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కల్సి శంకుస్థాపన చేసారు.ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో రూ. 8 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజి పనులు, మరో రూ.4.10 లక్షల వ్యయంతో తాగు నీటి పైపు లైను పనులు, న్యూభవాని నగర్ కాలనీలో రూ.20.50 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాన చేసారు.జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీ వాసులు దయాకర్‌రెడ్డి, భానుచందర్‌రెడ్డి,శేఖర్, ధర్మారెడ్డి,మొయిన్ పాషా,శ్రీనివాస్‌రావు, రాఘువాచారి, ఇస్మాయిల్, ప్రదీప్, లక్ష్మి నారాయణ, వాసుగౌడ్,శ్రీనివాసగౌడ్, ఉస్మాన్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ, ఉపాధి కల్పించే సంస్థలు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** మైనార్టి అభ్యర్థులకు వివిధ రంగాల్లో శిక్షణతో పాటు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ అనుబంధిత మరియు ప్రసిద్ధ శిక్షణ సంస్థల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి జి.కాంతమ్మ పేర్కొన్నారు. తెలంగాణా మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చాన్సిలర్ ఆదేశాల మేరకు శిక్షణ ఉపాధి అవకాలు కల్పించే పథకంలో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డిసి) అభ్యర్థులకు ప్రతిపాదిత అంశాల్లో శిక్షణ ఇవ్వటంతో పాటు ఉపాధి అవకాశాలు సైతం కల్పించాల్సి ఉంటుందన్నారు. సంస్థ రిజిస్ట్రేషన్ ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్, చిరునామా, సంప్రదించాల్సిన ఫోన్ నంబర్, ఎన్ఎస్‌డిసి అనుబంధ సర్టిఫికెట్, గత మూడేళ్ల ఆదాయ పన్ను రిటర్నులు, ఆడిట్ నివేదికలు, గత మూడేళ్లలో నైపుణ్య శిక్షణ వివరాలు, శిక్షణకు సంబంధించి ఫొటోలు, గత ఏడాది ఉపాధి కల్పించిన వివరాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లతో తమ ధరఖాస్తులను నవంబర్ 6 లోగా తమ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## జిలుకర విష్ణు కూతురి వివాహానికి ఆర్థిక సహాయం
### రూ. 50 వేలు అందజేసిన శామీర్‌పేట సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట వ్యవసాయ సహకార సంఘంలోని డైరక్టర్ జిలుకర విష్ణు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మూడుచింతలపల్లి మున్సిపల్ నారాయణపూర్‌కు చెందిన డైరక్టర్ జిలుకర విష్ణు తన కూతురి నిశ్చితార్ధం రోజున చాతినొప్పి రావడంతో కుటుంబీకులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. గుండెనొప్పి తీవ్రతరం కావడంతో విష్ణు మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న జిలుకర విష్ణు కుటుంబానికి ఓదార్పుగా, ఆయన కూతురు వివాహానికి శామీర్‌పేట సొసైటి చైర్మన్, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి ముందుకు వచ్చి స్వయంగా రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అనేది కేవలం రాజకీయ బందం కాదని సహచరులు ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా ఒక్కటై ఆదుకోవాలని అన్నారు. ఒకరి బాధ అందరి బాధ అని అందరం కలిసికట్టుగా ఉండి ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ ఐలయ్య, మాజి చైర్మన్ పెంటారెడ్డి, మాజి సర్పంచ్‌లు రాంచెందర్, సింగం అంజనేయులు, హరిమోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, ప్రదాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, డైరక్టర్లు, సీనియర్ నాయకులు బుద్ధి అంజనేయులు, లక్ష్మ య్య, తదితరులు పాల్గొన్నారు.




## 'గుమ్మడి నర్సయ్య'గా కన్నడ హీరో



ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్రను తెరపైకి తీసుకు వస్తున్నారు. పేద ప్రజల గురించి ఆలోచించే రాజకీయ నాయకుడిగా గుమ్మడి నర్సయ్యకు ఉన్న మంచి పేరు అందరికీ తెలిసిందే. ఇక గుమ్మడి నర్సయ్య పాత్రలో కన్నడ చక్రవర్తి శివ రాజ్ కుమార్ నటించబోతున్నారు. ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ మీద ఎన్. సురేష్ రెడ్డి నిర్మాతగా పరమేశ్వర్ హివ్రాలే దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కబోతోంది. ఈ మేరకు చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. గుమ్మడి నర్సయ్య పాత్రకు శివ రాజ్ కుమార్ ప్రాణం పోసినట్టుగా కనిపిస్తోంది. ఆ లుక్, వేషధారణ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. సైకిల్, వెనకాల ఉన్న అసెంబ్లీ, ఎర్ర కండువా ఇలా అన్నీ కూడా ఎంతో అథెంటిక్‌గా ఉన్నాయి. ఇక ఈ పోస్టర్తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసినట్టు అయింది. ఇక మోషన్ పోస్టర్లో ఎమ్మెల్యేలు అంతా కూడా కారులో వస్తుంటే.. గుమ్మడి నర్సయ్య మాత్రం సైకిల్లో రావడం.. ఆ మ్యూజిక్, ఆర్ఆర్.. విజువల్స్ అన్నీ కూడా అద్భుతంగా అనిపిస్తోంది. నిర్మాత ఎన్. సురేష్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మించబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరామెన్గా సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడిగా సురేష్ బొబ్బిలి, ఎడిటర్గా సత్య గిడుటూరి పని చేస్తున్నారు.

## అఖండ-2 తాజా పోస్టర్ విడుదల




నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి చిత్రాన్ని సమర్పిస్తున్నారు.యాక్షన్ సీక్వెన్స్ ద్వారా లెజెండ్ అఖండ పాత్రను పరిచయం చేసిన ఫస్ట్ టీజర్కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు బాలకృష్ణ మరో పాత్రను పరిచయం చేస్తూ అఖండ 2: బ్లాస్టింగ్ రోర్ టైటిల్‌తో మరో గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియోలో బాలకృష్ణ పూర్తి స్థాయి మాస్ అవతార్లో కనిపిస్తున్నారు. బాలయ్య గర్జన సింహంలా వినిపించగా, ఆయన డైలాగ్ డెలివరీ, యాక్షన్ బ్లాక్స్ అదిరిపోయాయి. చివర్లో ఆయన కాలు మోపగానే గుర్రాలు భయంతో దూకడం పక్కా మాస్ ఎలివేషన్‌ను చూపిస్తున్నాయి. 'సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో. ఏ సౌండ్‌కి నవ్వుతానో, ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలియదు. ఊహకి కూడా అందదు' అని బాలకృష్ణ చెప్పిన డైలాగు గూజ్ బంప్స్ తెప్పించింది. రామ్‌లక్ష్మణ్ మాస్టర్ల యాక్షన్ కొరియోగ్రఫీ అద్భుతంగా ఉండగా, ఎస్. థమన్ అందించిన బిజిఎమ్ పవర్ఫుల్గా ఉంది.ఈ కొత్త టీజర్తో అఖండ 2: తాండవం కోసం అంచనాలు మరింత పెరిగాయి.ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## 'వాట్ హ్యాపెండ్' ప్రమోషనల్ సాంగ్ విడుదల

గీతా సుబ్రమణ్యం ఫేమ్ మనోజ్ కృష్ణ తన్నీరు హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ బూ ఎ కప్ ఆఫ్ టీబూ. యువతకు నచ్చే కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం ద్వారా ఎఫ్పీ రోజర్స్, నిఖిత రావు దర్శకులుగా పరిచయమవుతున్నారు. ఆర్టిస్ట్ క్రియేషన్స్ పతాకంపై మనోజ్ కృష్ణ, నవీన్ కృష్ణ నిర్మించారు. జయ శ్రీ హీరోయిన్గా నటిస్తోన్న ఈ మూవీలో నటుడు రాకేష్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ మూవీ నుండి వాట్ హాపెండ్ అనే ప్రమోషనల్ సాంగ్ ని రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో మనోజ్ మాట్లాడుతూ ఈ పాటతో మా సినిమాని ప్రమోట్ చేసి థియేటర్స్ వరకూ తీసుకెళ్లాలి అన్నదే మా టీమ్ ఉద్దేశ్యం..పెద్ద సినిమాల వల్ల చిన్న సినిమాలు ఎలా ఎఫెక్ట్ అవుతున్నాయి అన్నది ఈ పాటలో ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశాం. ఈ సినిమా ఒక యంగ్స్టర్ జర్నీ.. ఒక కాలేజ్ యువత జర్నీ ఎలా స్టార్ట్ అవుతుంది..అది ఎలా డీవియేట్ అవుతుంది దాని వల్ల వచ్చే పరిణామాలు ఏంటి అన్నది ఈ సినిమాలో చూపించాం. నేటి యువత తప్పక చూడాల్సిన సినిమా అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ కార్తిక్ రోడ్రివిజ్ మాట్లాడుతూ మాది చిన్న సినిమా అయినా మ్యూజిక్, మేకింగ్‌కి మనోజ్ చాలా ఖర్చు పెట్టారు. పాటలు, బ్యాక్గ్రౌండ్ స్కోర్ చాలా బాగా వచ్చింది. దర్శకులు మంచి ఔట్పుట్ తీసుకువచ్చారు. ఆదిత్య ఒక మంచి క్యారెక్టర్లో కనిపిస్తారు. టీమ్ అందరు చాలా కష్టపడి బెస్ట్ ఔట్ పుట్ తీసుకువచ్చారు. మీ అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ కమల్ నాబ్, నటుడు రాకేష్ పాల్గొన్నారు.

## 'జటాధర'లో జో లాలి జో పాట రిలీజ్



సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. ఈ ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటీవల రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ నేషనల్ వైడ్ గా వైరల్ అయ్యింది. 'సోల్ ఆఫ్ జటాధార, ధన పిశాచి సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా జో లాలి జో సాంగ్ రిలీజ్ చేశారు. రాజీవ్ రాజ్ ఈ పాటని అద్భుతమైన కంపోజ్ చేశారు. శ్రీమాన్ కీర్తి లిరిక్స్, పావని వాసా, రాజీవ్ రాజ్ వోకల్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో దివ్య ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్తో పాటు ప్రముఖ నటులు కనిపించనున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింఘాల్, నిఖిల్ నందా నిర్మించారు. అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరించారు.దివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్గా, భావిని గోస్వామి సూపర్వైజింగ్ ప్రొడ్యూసర్గా ఉన్నారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది.




రిషబ్ శెట్టి 'కాంతార ఛాప్టర్ 1' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. మైథాలజీ, జానపదం, యాక్షన్ మేళవింపుతో రూపొందిన ఈ చిత్రం నాల్గవ వారం కూడా థియేటర్లలో హౌస్ఫుల్ షోలతో కొనసాగుతోంది. హోంబలే ఫిలిమ్స్ నిర్మించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.818 కోట్లకు పైగా వసూలు చేసింది. ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లోనే రూ.110 కోట్లకు పైగా సాధించడం విశేషం. దీంతో ఈ సంవత్సరం అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. అలాగే, కెజిఎఫ్ 2 తర్వాత తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన డబ్బింగ్ సినిమాగా రికార్డు సృష్టించింది. కాంతార ఛాప్టర్ 1 అమెరికాలో కూడా దూసుకుపోతోంది. 5 మిలియన్ మార్క్ చేరువలో ఉంది. ఈ చిత్రం అక్టోబర్ 31న ఇంగ్లీష్ డబ్ వెర్షన్ విడుదల కానుంది. షార్ప్ రన్టైమ్తో రాబోతున్న ఈ వెర్షన్ అంతర్జాతీయ ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకోనుంది.

## మోగ్లీలో 'సయ్యారే' పాట విడుదల




బబుల్గమ్ సినిమాతో హీరోగా పరిచయమైన రోషన్ కనకాల తన సెకండ్ మూవీ 'మోగ్లీ 2025' తో వస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన మోగ్లీ 2025 అడవి నేపథ్యంలో యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. తాజాగా సయ్యారే అనే పాటను విడుదల చేశారు. ఈ పాటను ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి ఆవిష్కరించారు. కాల భైరవ అందమైన ఆర్కెస్ట్రేషన్‌తో అద్భుతమైన ట్యూన్‌ను కంపోజ్ చేశారు. ఆస్కార్ విన్నర్ చంద్ర బోస్ హార్ట్ టచ్చింగ్ లిరిక్స్ అందించారు.ఈ పాట చెవిటి, మూగ అమ్మాయి, సౌండ్ నిరోధించే డివైజ్ ని ధరించి తన వినికిడి సామర్థ్యాన్ని త్యాగం చేయడానికి నిర్ణయించుకున్న అబ్బాయి చుట్టూ తిరుగుతుంది. ఎమోషనల్ అతను ఆమెకు ఒక లేఖ రాస్తాడు, ఆమెను ప్రేమిస్తానని ప్రామిస్ చేస్తాడు. ఐశ్వర్య దారురితో కలసి కాల భైరవ స్వయంగా ఈ పాటకు సోల్ ఫుల్ వోకల్స్ అందించాడు. రోషన్ కనకాల మెచ్యూర్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నాడు. సాక్షి మడోల్కర్తో అతని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఎట్రాక్టివ్‌గా వుంది.ఈ సినిమాలో బండి సరోజ్ కుమార్ విలన్ పాత్రలో నటించగా, హర్ష చెముడు కీలక పాత్ర పోషిస్తున్నారు. మోగ్లీ 2025 డిసెంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో ఆస్కార్ విజేత ఎం.ఎం కీరవాణి మాట్లాడుతూ.. కలర్ ఫోటో తర్వాత వచ్చిన అతి పెద్ద నిశ్శబ్దాన్ని శబ్దంగా మార్చబోతున్న సందీప్‌కి శుభాకాంక్షలు. విశ్వప్రసాద్ నాకు చిరకాల మిత్రులు. కాలభైరవ మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని నాకు ఎప్పుడూ ఉంటుంది. కానీ ఈ వేడుకకి సుమ తో ఉన్న ఆత్మీయ అనుబంధంతో రోషన్‌ని ఆశీర్వదించడానికి వచ్చాను. సయ్యారే పాట చాలా బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్, హీరో రోషన్ కనకాల, డైరెక్టర్ సందీప్ రాజ్, సంగీత దర్శకుడు కాలభైరవ, నటుడు వైవా హర్ష, హీరోయిన్ సాక్షి, నిర్మాత కృతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్‌లో భారీగా బంగారు నిక్షేపాలు

**జైపూర్:** దేశంలో అత్యధిక ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్, ఇప్పుడు బంగారు నిల్వల విషయంలో మరోసారి వార్తల్లో నిలిచింది. గిరిజన ప్రాంతమైన బన్స్‌వారా జిల్లాలో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. దీంతో ఆ జిల్లా దేశానికి కొత్త స్వర్ణ రాజధానిగా మారే అవకాశం ఉంది. జిల్లాలోని ఘటోల్ తెహసీల్ పరిధిలోని కంకారియా గ్రామంలో ఈ నిల్వలను గుర్తించారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న భుకియా, జగ్‌పురా గనుల తర్వాత ఇది మూడో అతిపెద్ద బంగారు గనిగా నిలవనుంది. భూగర్భ శాస్త్రవేత్తలు జరిపిన సర్వేల ప్రకారం, కంకారియా ప్రాంతంలో దాదాపు మూడు కిలోమీటర్ల మేర బంగారు ఖనిజం విస్తరించి ఉన్నట్లు బలమైన ఆధారాలు లభించాయి. మొత్తం 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో 113.52 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ ఖనిజాన్ని శుద్ధి చేసిన తర్వాత సుమారు 222.39 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. కంకారియాగారా ప్రాంతంలో బంగారంతో పాటు రాగి, నికెల్, కోబాల్ట్ వంటి ఇతర విలువైన ఖనిజాలు కూడా లభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.









## ఇంటర్మీడియట్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

సంవత్సరం, ల్యాబ్స్, ప్రాక్టికల్స్ పరీక్షలు, అన్నిసబ్జెక్టులలో 20 శాతం ఇంటర్నల్ మార్కులు ఉంటాయన్నారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీ, బోటనీ, జువాలజీ, సిలబస్ మారబోతుందని, ఎన్‌సిఈఆర్‌టి నిబంధనలకు అనుగుణంగా కొత్త సిలబస్ రూపకల్పన చేస్తున్నామని, ఇందులో జూనియర్, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు భాగస్వాములను చేశామని కృష్ణ ఆదిత్య తెలిపారు. 45 రోజుల్లో సిలబస్ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఇంటర్ బోర్డ్ నిర్దేశించిన ప్రకారం డిసెంబర్ 15 నాటికి సిలబస్‌ను తెలుగు అకాడమీకి అందజేస్తామని, నూతన సిలబస్‌తో పాటు క్యూ ఆర్ కోడ్ ముద్రణ ఉంటుందని, డిజిటల్ కంటెంట్ లోకి ప్రతి చాప్టర్‌ను మారుస్తున్నామని, వచ్చే ఏడాది కోసం ఏప్రిల్ నెలాఖరులోపు కొత్త పుస్తకాలను మార్కెట్ లోకి తీసుకొస్తామని ఆయన వివరించారు. ల్యాబ్ ప్రాక్టికల్స్ ఇంగ్లీష్‌తో పాటు ఇతర భాషల్లో కూడా ఉంటాయని, 2026 నుంచి ఎసిఇగ్రూప్ ప్రారంభమవుతుందని, అకౌంటెన్సీ గ్రూప్ రూపకల్పన, తదితర అంశాలపై ప్రత్యేక కమిటీలను నియమిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9 లక్షల 50 వేల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారన్నారు. ఇంటర్ సిలబస్‌లో ఆరు మార్పులు తీసుకొచ్చామని, ప్రతి సబ్జెక్టును 80:20 నిష్పత్తిలో విభజిస్తున్నామన్నారు.ల్యాబ్ ప్రాక్టికల్స్ ఇంగ్లీష్ తో పాటు ఇతర భాషల్లో కూడా ఉంటాయి. ల్యాబ్ ప్రాక్టికల్స్ ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు కూడా ఉంటాయి. కామర్స్ విద్యార్థుల కోసం స్పెషల్ కోర్సు రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు పెంచేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను ప్రభుత్వ కాలేజీల్లోనే నిర్వహించేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని అన్నారు.

## హైకోర్టు తీర్పు రిజర్వ్డ్

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగింపును నిలిపివేస్తూ మధ్యంతర స్టే ఆదేశాలను జారీ చేసేందుకు నిరాకరించారు. లిక్కర్ దుకాణాల అప్లికేషన్లను డ్రా తీయవచ్చని, లైసెన్స్ కేటాయింపు మాత్రం తీర్పు మేరకే ఉంటుందన్నారు.లిక్కర్ షాపుల కోసం అప్లికేషన్ల సమర్పణ గడువును ఈ నెల 18 నుంచి 23వ తేదీకి పొడిగింపు ప్రొసీడింగ్‌ను హైదరాబాద్ సోమాజీగూడకు చెందన డి.వెంకటేశ్వరరావు ఇతరులు హైకోర్టులో సవాలు చేశారు. గడువు పెంచుతూ ఎక్సైజ్ శాఖ జారీ చేసిన మెమోను కొట్టివేయాలని సీనియర్ అడ్వకేట్ దేశాయ్ అవినాష్ వాదించారు. రూల్స్ ప్రకారం గడువు పెంపు చెల్లదన్నారు. ఇదే తరహా తీర్పు ఎపి హైకోర్టు ఇచ్చిందన్నారు. ఎపిలో బార్ కోసం నిర్ణయించిన తేదీని పొడించడాన్ని ఎపి హైకోర్టు రద్దు చేసిందన్నారు. ప్రొసీడింగ్స్ అమలును నిలిపివేస్తూ స్టే ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని 2025–27 సంవత్సరాలకు సంబంధించి 2,620 మద్యం దుకాణాల నిర్వహణ కోసం ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్‌ను గత ఆగస్టు 20న జారీ చేసిందన్నారు. తొలుత దరఖాస్తుల గడువు ఈ నెల 18 వరకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిని ఈ నెల 23 వరకు గడువు పెంచడం చెల్లదన్నారు. అంతేకాకుండా ఈ నెల 23న జరగాలిసిన షాపుల ఎంపిక డ్రాను 27వ తేదీకి వాయిదా వేసిందని వివరించారు. ఈ నెల 18వ తేదీ తర్వాత పోటీ పెరిగడంతో మద్యం దుకాణాలు పొందే అవకాశాలు తగ్గాయన్నారు. గడువు గురువారంతో ముగిసిందని, మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దాదాపు 90 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. గతంలో దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలుగా ఉండేదని, ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షలకు పెంచిందన్నారు. దరఖాస్తుల గడువు పెంపు నిర్ణయం రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ చట్టంలోని నిబంధన 12(5)లకు విరుద్ధమన్నారు. ఆదాయం పెంపు కోసం ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా దరఖాస్తు చేసే గడువు పెంపు చేయరాదన్నారు. గడువు పెంపు చట్టవిరుద్ధమని ప్రకటించాలని కోరారు. దుకాణాల కోసం గడువు పొడిగిస్తూ 18న తెలంగాణ ప్రభుత్వ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జారీ చేసిన మెమోను కొట్టివేయాలని కూడా కోరారు. రాష్ట్రం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ వాదిస్తూ, స్టే ఇవ్వొద్దని కోరారు. లిక్కర్ షాపుల కోసం ఆహ్వానించిన దరఖాస్తుల గడువును పెంచే అధికారం ఎక్సైజ్ శాఖకు ఉందన్నారు. నోటిఫికేషన్ రూల్స్ ప్రకారం ప్రభుత్వ నిర్ణయం చట్టబద్ధమేనని చెప్పారు. ఈ నెల 18న బంద్ జరగడం, టెక్నికల్ సమస్యలు రావడం వల్ల అదే తేదీతో ముగియాల్సిన గడువును 23 వరకు పొడిగించాల్సి వచ్చిందన్నారు. సర్కార్ విధాన నిర్ణయంలో జోక్యం వద్దని, స్టే ఇవ్వొద్దని కోరారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మెమోను సవాల్ చేశారని చెప్పారు దీనికి సంబంధించి జిల్లాల్లో ప్రచురించిన గెజిట్ను సవాల్ చేయలేదన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మద్యం దుకాణాల కోసం గెజిట్ నోటిఫికేషన్ జారీ అయ్యిందని, గడువు పెంపును మాత్రమే సవాలు చేశారని, గెజిట్ను కాదని, కాబట్టి స్టే ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 18 వరకు మద్యం దుకాణాల కోసం మొత్తం 89,343 దరఖాస్తులు వచ్చాయని, గడువు పెంపు తర్వాత వచ్చినవి 5,793 మాత్రమేనని వివరించారు. గడువు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుందన్నారు.దుకాణాల కేటాయింపు ప్రక్రియపై స్టే జారీ చేయవద్దని కోరారు. ఒకవేళ ఏమైనా మధ్యంతర ఉత్తర్వులను జారీ చేస్తే గడువు పెంచాక స్వీకరించిన 5,793 దరఖాస్తుదారులకే పరిమితం చేయాలన్నారు. కొంతమంది ఈనెల 18న రాష్ట్ర స్థాయిలో రాజకీయ బంద్కు పిలుపు ఇవ్వడం వల్ల గడువు పెంచాల్సివచ్చిందని అన్నారు. ఇది ప్రభుత్వ విధాన నిర్ణయమని, కోర్టుల జోక్యానికి ఆస్కారం తక్కువని చెప్పారు. తెలిపారు. వాదనల తర్వాత గడువు పెంపుపై స్టే ఇవ్వడానికి న్యాయమూర్తి నిరాకరించారు. లిక్కర్ షాపుల కేటాయింపు ప్రక్రియను నిలిపివేసేందుకు కూడా నిరాకరించారు. ఇరుపక్షాల వాదనల అనంతరం న్యాయమూర్తి తీర్పును వాయిదా వేశారు.












Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com